

22-6-6
25 న.పై
ANDHRA SACHITR



నగల గలగల

ఫొటో: ఎస్. ఆర్. కె. కృష్ణమూర్తి, న్యూఢిల్లీ.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 41

22-6-60
బుధవారం

శార్వరి జ్యేష్ఠ బహుళ చతుర్దశి

★

విడిప్రతి వెల 25 న. పై.

సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ఉత్తరాలు

ఆంధ్రపత్రిక ఫిలిం బాలెట్‌లో, ప్రేక్షకులు నన్ను ఉత్తమ దర్శకుడుగా ఎన్నుకొన్నందుకు చాలా ఆనందించాను. విశిష్టమైన ఈ సత్కారం, ముమ్ముందు నేను మరింత ఉత్సాహంతో కృషి చేయడానికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నాను. మా అభినందనలను వినమ్రుడనయి అందుకొంటూ, చలనచిత్ర పరిశ్రమ సత్సంప్రదాయాలను సర్వదా మన్నిస్తూ మంచిప్రమాణాలు అందుకోవడానికి కృషిచేస్తానని విన్నవిస్తున్నాను.

బి. ఎస్. రావు.

* * *

నవరంగం

"అన్ని రంగాల్లోనూ విహరించే ఆంధ్రపత్రిక ఈ మధ్య 'చదరంగ'పు దరికి రావడంలేదెందుచేతో?"

చక్రవర్తి వి. యస్. వేణుగోపాల్ (అనంతపురం).

ఈ వారం వచ్చింది.

గళ్ళనుడికట్టు

1-6-60వ తేదీ పత్రికలోని 4వ నుడికట్టులోని 18 నిలువుకు ఇచ్చిన అర్థము 'ఎటుతిప్పినా వస్త్రము' అనగా, మేము దానికి 'వలువ' అని వ్రాసుకున్నాం. కూర్చోగా మీరు 12 నిలువుకు, 18 నిలువుకూ కూడ 'కాలువ' అని మీ జవాబులో వ్రాయగా, మా 'వలువ'కి 'విలువ' లేదు వినా అని మేము చాలకలవరపడినాము. అదికూడ అచ్చు పొరపాటేనా?

ముదునూరు సోమలతాదేవి
హైదరాబాదు.

అవును. అచ్చు పొరపాటే.

జవాబు : వలువ

* * *

'విదేశ యాత్రికు'ల తీరు

న్యూఢిల్లీ లేఖలో శ్రీకృష్ణగారు 'అధికారులూ, [illegible]తలు' అనే విషయం చాలా చక్కగా వ్రాశారు. నిజం చెప్పద్దూ! కొందరి మంత్రుల (ప్రధాని అయినాసరే) విదేశపర్యటనలు చూస్తుంటే ఒళ్ళు మండిపోతుంది. అదేలేఖలో 'నేనూ, నాదేశం' అనే శీర్షిక క్రింద వారు వ్రాసిన విషయాలుకూడా చాలా దయనీయంగావున్నాయి. "విదేశీ ద్రవ్యమారకం పొదుపుకేస్తున్నారు శ్రీప్రభుత్వంవారు. ఇలాచేసిందంతా ఉపమంత్రి సతీష్‌చంద్రఢిల్లీ మేయరుగా అమెరికా వెళ్ళిరావడానికి ఖర్చుఅవుతోంది."

"...భారత పౌరుడుగా నేను అనుకోను" అన్న వారి వాక్యాలు చాలా చక్కగా ఉన్నాయి.

'పత్రికాభిమాని', ఏలూరు.

* * *

దస్తూరి

"నా అక్షరాలు బొమ్మలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు, కన్నీటి జడులలో తడిసే దయా పారావతాలు"— 'మాదస్తూరి తిలకం' అన్న వ్యాసంలో పై మాటల్ని ఉదహరిస్తూ ఒక ఆధునిక కవి వీటిని వ్రాశారన్నారు. ఎవరండీ ఆకవి? ఎంతగొప్పగా బాగున్నాయండీ ఆమాటలు!—

బి. వెంకటరమణ
(ఏలూరు).

శ్రీ బాలగంగాధరతిలక్ చెప్పినవాక్యాలు.

* * *

కథలు

ప్రతివారం ఎంతో ఆశతో పత్రిక కొరకు

ఎదురు చూడటం కనీసం ఒక్క కథకూడా బాగుండకపోవడం జరుగుతూంది. దీనివలన కథలకోరకు పత్రిక చదివే అభిమానులు నిరాశపడవలసివస్తుంది. అయితే జీవనగంగ, హరివంశం, రాజధానిలేఖ బాగా ఉంటున్నవి. కథలస్థాయిని పెంచుతారని ఆశిస్తున్నాను.

సి. హెచ్. పాండురంగారావు,
(నరసారావుపేట)

* * *

'ఇద్దరు రెండుజడల అమ్మాయిలు' కథ బాగుంది. కాని రచయిత ఆకథలో పూర్తిగా ఆంధ్రలోని ఒక కళాశాలలో ఇపుడు చదువుకొంటున్న విద్యార్థినుల పేర్లు (ఇంటి పేర్లతో సహా) పెట్టడం సభ్యతగల పని అనిపించదు. బహుశా నా కళాశాలవిద్యార్థి అయి ఉండవచ్చు. తమకున్న కథన శక్తిని సద్వినియోగం చేయమని కోరుతున్నాను.

ఎస్. ఆర్. పి. రాజు,
(రామచంద్రపురం)

* * *

"చంద్రుడిలోనయినా నల్లనిమచ్చ ఉంది గాని 'నల్లపిల్లి' కథలో తెల్లనిమచ్చ ఎక్కడా లేదు". ఈవారం "కథ గాని కథ" లోని కథలన్నీ చెత్తగా ఉన్నాయి.

ఎ. రాధాకృష్ణ, (పిఠాపురము)

* * *

ప్రతిమ

ప్రతిమ భావనాటకం అని వినడమేకాని ఏనాడూ చదివి ఉండలేదు. కానీ ఈనాడు ఆంధ్రసచిత్రవారపత్రికద్వారా తెలుసుకొని చాలా సంతోషించాను. ఈ నాటకాన్ని పాఠకులకు అందించినందులకు రచయితకు, మీకు నా ధన్యవాదాలు.

శెట్టిపల్లి నరసింహం (గుంతచిపాడు)

* * *

రాబిన్‌హుడ్ కథలు ప్రజలకు చిరపరిచితమైనవే. కథలు చదివాను, సినిమాలు చూశాను. మన పత్రికలోని కథ, అందులోని మాటలు, వాడబడిన భాష ఎంత హుందాగా, సరదాగా ఉన్నదంటే, గురితప్పని రాబిన్ బాణాన్ని నిజంగా చూస్తున్నట్లే ఉన్నది కదూ!

ప్రకాశ ప్రభాకరరావు.
(హైదరాబాద్)

* * *

22-5-60 వారపత్రికలో మధురాంతకము రాజారామ్‌గారి మాతృప్రణయము మరపురాదు. రామక్రిష్, సుమిత్ర మాపూరికి వచ్చినపుడు మాకు కలిగిన ఆనందము చెప్పలవిగాదు. కథ చదువుకొలది [illegible] నకు విచిత్రానుభూతి కొందించు వారికి నా కృతజ్ఞతాభివందనములు.

పర్వతాల బత్తిచంచయ్య,
(కాళహస్తి)

* * *

నచ్చని చిత్రం

8-6-60 వారపు ఆంధ్ర సచిత్ర వారపత్రిక 58వ పేజీలో కస్తూరి విశ్వనాథ్ మద్రాసు గీసిన చిత్రం నాకు ఏమీ బాగులేదు. దాని యొక్క అర్థం నాకు బోధపడుటలేదు. ఆ చిత్రములో పైనుంచి నాలుగవ గడిలో ఉన్న బొమ్మలో అతనిమీద వర్షము లేదు. మరల ఆఖరినుంచి పైవరుసగడిలో వర్షము పడి, ఆఖరి గడిలో పారిపోవుచున్నట్లు చిత్రమున్నది. మధ్య 8 గడులలోను వర్షము ఎందుకు పడదు. చిత్రకారుని ఉద్దేశ్యం ఏమిటి.

యర్రంశెట్టి కలికావతారం,
వయస్సు (14 సం॥) అమలాపురం.

* * *

అద్దంకి

"తెలుగు వెలుగులు" లో ఒక వెలుగుగా అద్దంకి శ్రీరామమూర్తిగారిని గురించి వ్రాసినందుకు అభినందనలు. ముఖ్యంగా చివరన వారినిగురించి వ్రాసిన వాక్యాలు, "ఏ నాటక అకాడమీ వారిని గుర్తించి సత్కరించకపోయినా, ఆకాశవాణి వారిని ప్రయోక్తగా ఉపయోగించుకొనకపోయినా, నాటకరంగంలో వారి స్థానం అద్వితీయమైనది" అనే మాటలు అక్షర లక్షలు విలువచేసేవి!

చీమలమర్రి వెంకటసుబ్బారావు.
(పెదారికట్ల, పొదిలి తా.)

* * *

నాకు నచ్చిన సన్నివేశం

ఎప్పుడో ఒకప్పుడుతప్ప ఆంధ్రసచిత్రవార పత్రికలో ప్రచురించు "తెలుగు వెలుగులు" శీర్షిక అద్భుతంగా, ఆహ్లాదకరంగా ఉంటోంది. దీనిద్వారా ఉన్నత వ్యక్తులపరిచయం కలుగుతోంది మాకు. క్రితంవారం (1-6-60) శ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారిని గురించి వ్రాసిన శీర్షిక బాగుంది. ఆయన చేసిన డ్రామాలలో పాదుకాపట్టాభిషేకం, మన [illegible] చిత్రం కనీసం 5 సార్లయినా చూచి ఉంటాను. నాకు నచ్చిన సన్నివేశం "అభిమన్యుడు రణరంగంలో చూపించిన పరాక్రమం గురించి "కరండకుడు" చెప్పుచున్నప్పుడు, శ్రీ శ్రీరామమూర్తి ఎంతో ఉత్సాహంగా ఆనందంతో "కరండకా... తరువాత...తరువాత..." అనే మాటలు "...నేటికి నాలుగ ఒక్క నాగిలంబు" అను పద్యాన్ని వింటున్నప్పుడు నిజంగా ధర్మరాజే మాట్లాడుతున్నట్లనిపిస్తుంది. పాదుకాపట్టాభిషేకంలో దశరధుని పాత్ర, హరిశ్చంద్ర డ్రామాలో శ్మశానవాటికలో హరిశ్చంద్రుడుగా శ్రీ అద్దంకి తప్ప మరెవ్వరూ అంత బరువుగల పాత్రలను పోషించి మెప్పించలేరు. మెప్పించరు..... మెప్పించలేరుకూడా... రంగస్థలం [illegible] వర్తమానంలా ప్రకాశిస్తున్న శ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారిమీద ప్రభుత్వపు అకాడమి దృష్టి యింతవరకు పడనందుకు చాల శోచనీయం. అంతకంటే శోచనీయం దగ్గఱ నున్న ఆకర్షించలేని ఆకాశవాణి. నిజంగా శీర్షికలో వ్రాసిన విధంగా ఏవిధంగా శ్రీ అద్దంకిని ఉపయోగించుకొనకపోయినా రంగస్థలంలో వారి స్థానానికి లోపం ఏనాటికీ వాటిల్లదు.

కందూరి సుబ్బారావు
భిలాయ్ (యం.పి.)

* * *

నిత్యనూతనంగా అలంకృతమై అలరించి ఆనందపరచే ఆంధ్రపత్రికకోరకు శుక్రవారం ఎపుడొస్తుందా అని ఎదురుచూసేవాళ్ళలో నేనొకడిని. కొన్ని విషయాలలో మాత్రం పత్రిక [illegible]. 'ఉత్తరాలు' శీర్షిక మాత్రం ఉత్సాహకరంగా ఉన్నట్టుగా అనుపిస్తున్నది. ఒక ఉన్నతమైన స్థాయిని అందుకున్న మీ పత్రికకు పక్షపాతం పనికిరాదు! తెలుగు వెలుగులలో వెలుగులోకి వచ్చినవారు కేవలం పదవులలో వెలుగుతున్నవారే కనిపిస్తున్నారు. కాని తెలుగుజాతికి వెలుగుబాట చూపిన [illegible] మూర్తులు కనుపించడంలేదు. 1-6-60 పత్రికలో గిరీశంగారి మాటలు, ఆ అపూర్వమైన పాత్ర సృష్టికి చేసిన రూపకల్పన 'బాగుంది'! అనిపించినది. ఇంకో ముక్కతి ఆశిస్తూ,

చేపులపల్లి ప్రభాకర, (వరంగల్)

* * *

ఫిలింబాలట్

ఫిలింబాలట్ ఫలితాలు చాలా సంతృప్తికరంగా ఉన్నాయి. ఆంధ్రుల అభిమాన నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి ప్రథమస్థానము రావటము, ఉత్తమ నటిగా ఆంధ్రుల అభిమానతార సావిత్రి ఎన్నికకావటం మాకానందం కలిగించాయి.


కె. వి. కేశవరావు, (గద్వాల)

నిర్ణేత లెవరు?

ఫలితాలు నిర్ణయించిన వారికి పేర్లు ఉంచే ఇష్టములేదా! రేలంగి వెంకట్రామయ్య గారి "హాస్యనట చక్రవర్తి" బిరుదు వందుకేగా? ఈ "బాలట్" ఫలితాలలో హాస్యము ఒక భాగము కాదా!

సూరం సుబ్బారావు,
(హైద్రాబాదు)

హాస్యం. విడిగా పోటీ పెట్టవలసినంత దుస్థితిలో లేదు. రేలంగి ఉపపాత్రధారులలో ద్వితీయుడుగా వచ్చారు. అది శుభ విజయమే. నిర్ణేతలు అజ్ఞాతులే. ★



న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

కాంగ్రెసులో 'వీరపూజ'కు స్వస్తి

"కాంగ్రెసువాదులు క్రమేణా 'వీరపూజ'కు స్వస్తి చెబుతున్నారు. ఇది పూనా కాంగ్రెసు మహాసభ నేర్పిన పాఠం."

"వినోబాజీ ఉద్యమాన్ని బలపరచడం—దేశం భవితవ్యాన్ని వినోబాజీ ప్రఖ్యాతికోసం బలి ఇవ్వడంవంటిదే."

పూనాలో జరిగిన కాంగ్రెసు మహాసభలో పాల్గొని ప్రధాని శ్రీ నెహ్రూ ఢిల్లీకి మరలివచ్చారు. కాంగ్రెసు వాదులకు బ్రిటిష్ లేబర్ పార్టీ చరిత్ర, అభివృద్ధి విదితమే. అయినా క్రమమైన పద్ధతిని కాంగ్రెసు సంస్థను పునర్నిర్మించడానికి వారు పూనుకొనలేకపోవడం కొంతవరకు ఆందోళనకరంగానే ఉన్నదని మొదట చెప్పకతప్పదు. 1947 నుంచి ఈ సంస్థ తాడూ బొంగరం లేకుండా గాలివాటునే అటు పోతూ ఉన్నది. కళంకాలు ఎన్ని అయినా కప్పిపుచ్చగలిగిన గుడారంలా ఉన్నది ఈ సంస్థ నేడు!

విద్యావంతులమాట అటుఉంచి ప్రజాబాహుళ్యంలో కూడా ఆదుకొనేవారులేక గాలిలో ఊగిసలాడుతూ ఉన్నది కాంగ్రెసు సంస్థ. పెద్దసర్కస్‌లా తయారుఅయినది. సర్కస్ వలెనే అప్పుడప్పుడు ఒక్కొక్క నగరానికి విజయం చేస్తూ ఉంటుంది. కాటలు పాతి గుడారం నిర్మించుకొని ప్రజలను ఆకర్షించడానికి తమాషాలు చేస్తూ ఉంటుంది. ఈ విధంగా తాత్కాలికంగానే అయినా ధ్వజం ప్రతిష్ఠించి ప్రజలను ఆకర్షించడంలో ఈ సంస్థకు ఉన్న నైపుణ్యం అసదృశమైనది. ఇక వారికి సమావేశం అనేది ఈ సర్కస్ ప్రదర్శనాలలో కల్లా తలమానికమైనది. అలాంటి సందర్భాలలో అభూతమైన కల్పనా ప్రతిభతో పెను భూతాలు సృష్టించి వాటిమీద బ్రహ్మాండమైన దాడి జరిపి కొట్టి కోలాహలం చేసి ప్రజలను దిగ్భ్రాంతులను చేయడం కద్దు. ఏమైనా ఈ సర్కస్ ప్రదర్శనాలు కూడా ఇప్పుడు రక్తి కట్టడం లేదు.

పూనా మహాసభ ప్రధానికి ఒక గుణపాఠం నేర్పి ఉండాలి. కాంగ్రెసు వాదులు క్రమేణా 'వీరపూజ'కు స్వస్తి చెప్పతున్నారని, కేవలం ప్రధాని అనుకూలంగా ఉన్నంత మాత్రాన ఏ ప్రతిపాదనను కాని బలపరచడానికి ఉద్యుక్తులు కారని ఆ మహాసభ రుజువు చేసినది. స్వతంత్రంగా తమ అభిప్రాయాలు ప్రకటించుకొనడానికి, బాహాటంగా ప్రధానమంత్రి అభిప్రాయాలు ప్రతిఘటించడానికి తగిన ధైర్యసాహసాలు కాంగ్రెసువారు సంతరించుకొన్నారు.

ప్రధాని వైఖరిలో మార్పు

కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొనే సమస్యగురించి చర్చించేటప్పుడు గత చరిత్ర సింహావలోకనం చేసుకొనడం అవసరం. పరాయిపాలనలో ఉన్న కాలంలో కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గాన్ని నియమించాలని, దానిని నియమించే అధికారం అధ్యక్షునికే ఉండాలని వాదించినవారు శ్రీ నెహ్రూయే. ఆయన వాదం సహేతుకమైనది. దానిని గాంధీజీ కూడా బలపరిచారు. కార్యవర్గం మంత్రివర్గం వంటిదని, కార్యవర్గ సభ్యులలో ప్రతిఒక్కరు కూడా అధ్యక్షుని నమ్మకం చూరగొన్న వారు అయిఉండాలని, అంతేకాక వారి భక్తివిశ్వాసాల మీద ఆధారపడి ఉండాలని శ్రీ నెహ్రూ అప్పట్లో వాదించారు.

కాంగ్రెసు చరిత్రలో 'కార్యవర్గాన్ని ఎన్నుకొనడం పరిపాటిగా ఉన్న రోజులు కూడా ఉన్నవి.

వేరొక సందర్భంలోనూ ఆ తరువాత శ్రీ నెహ్రూ వైఖరి మార్పు చెందినది. కాంగ్రెసు విధానంతో ఏకీభవించనివారు సంస్థనుంచి వైదొలగాలని శ్రీ నెహ్రూ ఇటీవల చెబుతున్నారు. కాని లోగడ శ్రీ పురుషోత్తం దాస్‌టాండన్ విధానంతో తాను ఏకీభవించనప్పుడు శ్రీ నెహ్రూ కార్యవర్గం సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి చివరికి శ్రీ టాండన్‌కు అధ్యక్ష పదవినుంచి ఉద్వాసన చెప్పారు.

అన్నిటికీ మూలకారణం ఒకటేఅనిపిస్తుంది. శ్రీ నెహ్రూ ఈ 42 సంవత్సరాల కాలమూ తన గొప్పతనం చూచుకొని మురిసిపోతూ వచ్చారు. పూనా మహాసభతో ఆయన తలకు బొప్పికట్టినది.

* * *

ఆచార్య వినోబా భావే ఉద్యమం మూలంగా తీవ్రమైన పరిణామాలు సంభవించే ప్రమాదం ఏర్పడినది. ఇవి లోగడ గాంధీజీ మూలంగా ఏర్పడిన పరిణామాల కన్న తీవ్రమైనవి కావచ్చు. విద్యార్థులను రాజకీయాలలోనికి లాగవద్దని నాడు గాంధీజీకి మొరపెట్టుకొన్నారు. గాంధీజీ వినలేదు. నేడు అధికారం భుజాయిస్తున్న గాంధీజీ అనుచరులు దాని ఫలితాలు అనుభవిస్తున్నారు. శాసనోల్లంఘనానికి ప్రజలను ప్రేరేచవద్దని నాడు గాంధీజీకి చేసిన విజ్ఞప్తులూ అలాగే నిరర్థకమైనవి. నేడు కాంగ్రెసు పాలకులకే ఆ ఉద్యమ ఫలితం కట్టికుడుపుతున్నది. గాంధీజీ ఆచరణలో పెట్టిన నిరసన దీక్ష ఈనాడు అన్నిటికీ - సకారణమే అయినా అకారణమే అయినా - వ్రతం అయినది.

వినోబాజీ అంతటితో సరిపెట్టడు: చట్టాలపట్ల, చట్టాలను అమలుపరచవలసిన పోలీసుశాఖపట్ల ప్రజలకు గౌరవం నశింపజేసి

వినోబా శరణం విపత్కారణం

కాంతిభద్రతల రక్షణకు ఆధారమే లేకుండా చేయడానికి పూనుకొన్నారు. బందిపోటు దొంగల బృందాన్ని వెంటబెట్టుకొని తిరుగుతున్నారాయన నేడు. మనుష్యుల మనసులు మార్చడంలో ఆయనకున్న నేర్పును నిదర్శనం చూపారు. ఈ సందర్భంలో ఉత్పన్నమయ్యే ప్రశ్నలు కొన్ని ఇవి: ఆ బందిపోట్లలో ఎవరిని అయినా వినోబాజీ తొలుత కలుసుకొన్నారా అన్నది మొదటిది. లేదు. కాని వినోబాజీ తరఫున కొందరు వారిని కలుసుకొని లొంగిపొమ్మని చెబుతున్నారు. వినోబాజీకి ఎంతకన్న పెద్ద అండ దొరికినది ... ఒకానొక గజదొంగకు లోగడ విధింపబడిన ఉరి దండనను యావజ్జీవ కారాగారవాస శిక్షగా మార్చినారు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్. పైగా ఆ గజదొంగ తండ్రిని చూసిన అతని కుటుంబంవారికి ఇచ్చివేశారు.

దేశం ధనితవ్యాన్ని వినోబాజీ ప్రఖ్యాతి కొరకు బలి ఇవ్వడంవంటిది ఇది. కాంతిభద్రతలమాట వేరు. ఆ గజదొంగ మరణశిక్ష మార్పు చేసేటప్పుడు అతడు అతిక్రూరంగా వధించిన అమాయకుల సంగతి రాష్ట్రపతి దృష్టికి వచ్చినదా అని ప్రశ్నించవలసివస్తుంది. గజదొంగల అరాజక కృత్యాలు, రాక్షసత్వం గురించి నిష్పాక్షికమైన సంఘం ఏదైనా దర్యాప్తుచేసి ఆ మారణగాథను గ్రంథస్థం చేస్తే బాగాఉంటుంది.

పోలీసు సిబ్బంది ధైర్యాన్ని సడలించే గజదొంగలకు ఆవాసమైన ప్రాంతాలలో అమాయక ప్రజలలో భీతికలుగ చేయడాని మారగా వినోబాజీ ఉద్భ వర్తించి ఈ సాధారి మనసులు మార్చ తాము అక్రమంగా ఆక్రమించిన కార ధూర్తకంఠంచి సాలగేటట్లుచేసే దే మంతో ఆయనకు ధన్యవాదాలు సమర్పిస్తుంది అధికారుల సమావేశాలకు మించిన ఘన దానికి సిద్ధించి ఉంటేది. లేక వినోబా గోపాలకృష్ణ అహింసాత్మకమైన సహాయ నిరాకరణోద్యమం ద్వారా గోవా ప్రజలకు స్వాతంత్ర్యం ... సంపాదించగలిగితే గొప్పగా ఉంటుంది ★

'రాధమ్మ పెళ్ళికూతురాయెనే'

ఈలలూ శబ్దాలనూ చేసుకుంటూ పోతున్న బొంబాయి మెయిలు కోలాహలంలో నరసింహయ్యగారి స్వరం వినపడలేదు. నరసింహయ్యగారు మళ్ళీ పిలిచారు. "సుబ్బారావుగారూ!" "గుత్తి స్టేషన్ వచ్చేసిందేమిటి?" అంటూ లేచి కూచున్నారు సుబ్బారావ్.

"ఇంకో నాలుగు నిముషాలుంటుంది."

సుబ్బారావ్ లోపలికి వెళ్ళి ముఖం కడుక్కుని వచ్చేసరికి ఆయన ఎదుట ముందు, రెండు పెట్టెలతో నిర్మించబడిన టేబిల్ మీద ఒక పళ్ళెంలో నాలుగు చపాతీలూ, రెండు అరటి పండ్లూ, ఒక బాదుషా— వున్నాయి.

"ఏమిటండీ ఇవన్నీ?"

"మీరు తప్పకుండా పుచ్చుకోవలసిందే!"

అంది నరసింహయ్యగారి అమ్మాయి.

"ఎటూ గుత్తిలో దిగి పుచ్చుకుంటాంగా?"

"స్టేషనుసరుకు తినడ మెందుకూ — హాయిగా ఇవి వుండగా?"

"అది కాదండీ"

"అబ్బెబ్బె! మీరేమీ అడ్డు చెప్పకూడదు." అన్నాడు నరసింహయ్య.

"మొహమాటపడుతున్నారేమో నాన్నా?"

"ఏమండీ సుబ్బారావుగారూ! ఏడడుగులు కలిసి నడిస్తే వారు మిత్రులౌతారని ఆర్యోక్తి. మనం ఇన్ని వందలమైళ్ళు ప్రయాణం చేశాము కదా... ఇంకా మీకు క్రొత్తేనా..."

"అబ్బే... అందుకు కాదండీ... నేను బాగా అరవయ్యోపడిలో పడ్డవాడిని... పళ్ళతో నమలడం ఒక బాధ. ఆ తర్వాత జీర్ణం కావడం ఇంకో బాధ... ఎంత తేలికయినా ఏ ఇడ్లీయో ఉప్మాయో మాత్రమే కానీ..."

"ఏమండోయ్... మా చపాతీలు వెన్న ముద్దలావుండి పువ్వులా జీర్ణమయిపోతాయి.. ఒక చిన్న ముక్క తిని చూడండి..."

"మా అమ్మాయి చేతిపాకం నలభీముల తల దన్నినదండోయ్—!" అన్న నరసింహయ్య మాటకు పెద్దలిద్దరూ హాయిగా నవ్వుకుంటూ ఉపాహారానికి ఉపక్రమించారు...

సుబ్బారావుగారు నాలుగో చపాతీలో వుండగా చిరునవ్వుతో అడిగింది అమ్మాయి.

"నాన్నా! మనకు కాఫీ గుంతకల్లులోనే కదూ?"

"ఏమిటీ!! గుత్తి రావడమూ పోవడమూ కూడా అయిందా!!" అన్నారు నరసింహయ్య రెండంగుళాల చపాతీమధ్య బాదుషా ముక్కను సర్దుతూ.

"అమ్మాయ్... ఇలాంటి చపాతీలే గనుక వుంటే రెండు పూటలా అన్నం మానేద్దునే...!" అని సుబ్బారావుగారంటుంటే సిగ్గుతో తలవంచుకున్న కూతురివైపు గర్వంగా చూశారు నరసింహయ్య.

"నిజంగా నేనోయ్... అందం, చదువు, అలా వుంచి—అంత చక్కగా వంట చేయగలిగిన భార్యవుంటే ఎంత అదృష్టవంతుడివో, తెలుసా?"

"ఏమో నాన్నా! ఈ బోడి సైన్సు బి.ఎస్‌సీ లంటే నాకు సింహస్వప్నం!"

"నీ మొహం లేవోయ్! నామాట విను... ఎటూ బెంగుళూరు వెళ్తున్నావు కాబట్టి తప్పకుండా నరసింహయ్యగారింటికి ఒక్కసారి వెళ్ళిరా..."

మనసు వెలుతురులో, మల్లెపూవులతో— ఆగని ఆకాశమయింది. ఆనందం ఇంద్ర ధనుస్సయింది.

"వివాహ బంధాలట, స్వర్గంలో నిర్ణయింపబడతాయట!" జారిన జుత్తును సర్దుకుంటూ, వాలిన కళ్ళను పైకెత్తి తన భర్తను చూసింది నవ వధూమణి, నవ్వింది.

"రత్నాలు రాల్చడానికి కారణం?"

"అబ్బే, స్వర్గంలో అవని చేస్తారో లేదో కాని మన వివాహబంధం మాత్రం బొంబాయి మెయిల్లో నిశ్చయింపబడింది!"

"నిజమే సుమీ! రకరకాలయిన ఆహారాలను అనుభవించి అరగించగలిగిన మా నాన్నను—ఒక్క ఉపాహారంతో వశం చేసుకున్నావే... నీకు కొంపతీసి మంత్రాలేమయినా వచ్చేమిటి...?"

"ఓ! ఒక మంత్రమేమిటి తంత్రాలుకూడా వచ్చు... తమకు ఉపదేశించమని సెలవా?"

"ధన్యోస్మి!"

మళ్ళీ నవ్విందామె.

"మాటి మాటికి నువ్వు నవ్వేస్తుంటే నక్షత్రాలు కోప్పడతాయి కాబోలు!"

"అయితే మరి, అబ్బాయిగారూ... మీ నాన్నగారు మాకు తటస్థపడ్డ రెండు నెలలకు గాని తమరు రాలేదేం?"

"ప్రణయసందేశంకింద ఒక్క చపాతీ ముక్కయినా పంపితేగా..."

"కాబోయే వియ్యంకులిద్దరూ—స్టేషన్లు కూడా మరిచిపోయి చపాతీల పోటీలో పడితే ఇక ప్రణయమెక్కడా, సందేశమెక్కడా?"—

దంపతులిద్దరిమధ్య మనమెందుకని మన్మథుడు మరోచోటికి మూటకట్టాడు.

"చూశారా బావగారూ... అంతకు ముందు నేనుకూడా పిండివంటలంటే కొత్త జంకేవాడిని.. మా అమ్మాయికి వాళ్ళ కాలేజి లెక్చరర్ చెప్పింది... ఆ సాయంకాలమే అమ్మాయి ఇంట్లో 'డాల్డా' వనస్పతితో వండింది."

"ఏమిటీ... 'డాల్డా'తో ఏదైనా వండవచ్చు నన్నమాట?"

"అయ్యో రామా! ఒక వడియాలేమిటి అప్పడాలేమిటి... మనం తినేవి సమస్తమూ— ఫలహారాల మొదలు కూరలదాక, స్వీట్ల మొదలు పోట్లదాక అన్నీ డాల్డా వనస్పతితో రుచికరంగా వుండేటట్లు చేసుకోవచ్చండీ."

డాల్డాకు రుచీ, వాసనా లేదుగనుక, అది ఆహారాలయొక్క సహజ రుచులను బయల్పరుస్తుంది.

"అయితే ఈ వనస్పతివుంది చూశారూ ఇదీ..."

"బావగారూ! అలా ఉత్తినే వనస్పతి అనకండీ...

'డాల్డా' వనస్పతి అనండీ."

"ఏం?"

"వనస్పతులు ఎన్నో వున్నాయి. వాటిలో ఖర్జూరపుచెట్టువున్న పసుపుపచ్చటి డబ్బాలోని 'డాల్డా' వనస్పతి—ఒకటి. అది మన దేశంలో చాలాకాలంనుండీ వుంది."


"అయితే మీ అమ్మాయి ధర్మమా అని మాఇంట్లోకూడా 'డాల్డా' వనస్పతి..."

"మూడు ముళ్ళూ పడ్డతర్వాత ఇంకా ఇంకా 'మా' అమ్మాయేమిటి?"...

వియ్యంకుల ఛలోక్తులూ, వధూవరుల సరసోక్తులూ—గాలిలో చేతులు కలిపాయ

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్.

DL. 25 TL



తెలుగు వెలుగులు 39

శ్రీ వరహాగిరి వెంకటగిరి పూర్తినామధేయం. దాని సంక్షిప్తరూపం వి. వి. గిరి. తెలుగునాట తెలిసిన వ్యక్తిలో ఉన్నది వట్టి గిరి. గిరిగారికి సంక్రమించినన్ని పదవులు మరే ఆంధ్రుడికీ సంక్రమించలేదు. లంక నుంచి లంఘించి కొంతకాలమైనా కేంద్ర ప్రభుత్వంలో పూర్తి మంత్రి (cabinet rank) గా వెలిగిన తెలుగు కూడా (ఇంత వరకు) ఆయనే.

గిరిగారికి గిరిగారే సాటి. ఆయనదంతా ఒక విచిత్రం. ఆంధ్ర రాజకీయాలతో గిరిగారికి ఎప్పుడూ ఏలాంటి సంబంధమూ లేదు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసులో పెద్ద పాత్రే కాదు, చిన్న పాత్రకూడా ఆయన ఏప్పుడూ ధరించలేదు. ధరించలేక కాదేమో! వెనుకటి మాట ఏమో గాని ఈ మధ్య కాలంలో ఆయన రాష్ట్ర కాంగ్రెసులో గాని అఖిల భారత కాంగ్రెసులో గాని సామాన్య సభ్యుడుగా కూడా లేరు. అంతే కాదు. రాష్ట్రంలో జరిగిన ఏ పెద్ద వ్యవహారంతోనూ ఆయనకు ఏసంబంధమూ లేదు. కాని ఆంధ్ర ప్రతినిధిగా అన్ని ప్రయోజనాలను పొందారు. అదే ఆయననుగురించిన విచిత్రము.

ఆదిలో గిరిగారు కార్మిక నాయకులుగా ప్రసిద్ధికి వచ్చారు. అయితే అది [illegible] నాటి మాట. మొదట రాష్ట్రంలోగాని తరువాత కేంద్రంలోగాని మంత్రి అయ్యే నాటికి పూర్వ ప్రతిష్ఠ తప్ప దేశంలో ఏ కార్మిక సంస్థతోనూ ఏ కార్మిక ఉద్యమంతోనూ ఆయనకు సంబంధం లేదు.


బ్యాంకు అవార్డు విషయంలో ప్రభుత్వ వైఖరి నచ్చక మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. అందువల్ల ఆ రంగంలో ఆయన ఎత్తు పెరిగినదా అంటే అది అంగుళమాత్రం కూడా పెరగలేదు. మంత్రివర్గంలో ఉన్న ఒక్క ఆంధ్రుడూ ఊడడం జరిగింది. అందుకు ఆంధ్రులు కూడా అడలలేదు. తిరిగి ఎన్నికలు జరిగేవరకు లోక్ సభలో నానుతూ కూర్చున్నారే గాని ఇటు రాష్ట్ర రాజకీయాలతో గాని అటు దేశ రాజకీయాలతోగాని ఎట్టి ప్రసక్తి పెట్టుకోనలేదు. ఎన్నికలలో విజయం వసే అది చెల్లలేదు. ఆమీదట ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమింపబడ్డారు.

ఉత్తరప్రదేశ్ దేశంలో అన్ని రాష్ట్రాల కంటె పెద్దది. తొమ్మిది విశ్వ విద్యాలయాలు ఉన్నాయి. వాటన్నిటికీ గవర్నరు ఛాన్సలరు. ఇప్పుడు గిరిగారు చిన్నదైన కేరళరాష్ట్రానికి గవర్నరుగా ఉంటున్నారు. ఉత్తరప్రదేశ్ పరిపాలనా బాధ్యత భారమైతే ఆ భారాన్ని తగ్గించుకోటానికి బహుశః కేరళ రాష్ట్రానికి వెళ్ళుతున్నారేమో!

గవర్నరుపదవి అలంకారమాత్రమైనదంటారు కొందరు. గవర్నరు గుడిలో దేవుడి వంటివారని, ముఖ్యమంత్రి పూజారివంటివాడని అన్ని పదవుల అనుభవముకల వృద్ధనాయకులు శ్రీ రాజగోపాలాచార్యులుగారు ఒకప్పుడు వర్ణించారు. అయితే పూజారి గుడికి తాళం వేసి తాళంచెవి పట్టుకుపోతాడని వారు చెప్పలేదు. రాజకీయాల రుచిని ఎరిగి మరగినవారు ఎవరూ గవర్నరు పదవి కావాలనరు. గవర్నరుపదవి రాజకీయాలలో వానప్రస్థాశ్రమం లాంటిది. కాకపోతే పింఛను ఉద్యోగంలాంటిది. అయితే గిరిగారు ఏ ఉద్యోగంలో అయినా ఏ పదవిలో అయినా దానికి స్వతహాగా లేని మెరుగులను చూడగలరు; చూపెట్టగలరు. ఆయన సంభాషణలో గిరీశ ప్రతిరూపమైన ప్రతాపము ప్రతిభ కనుపడుతాయి. కాని బుద్ధినిసారించే సూక్తి ఒకటీ వినపడదు. "గిరి గిరి భిత్, కరిభిత్ గిరి భిత్"లా మ్రోగుతుంది.

ఏదో ఒక సిద్ధాంతంలోగాని, ఒక తత్త్వంలోగాని అప్రతిహతమైన గాఢవిశ్వాస మున్నట్లూ గోచరించదు. పెద్ద పాండిత్యమూ లేదు. ఆయన కర్మలేని కార్మికనాయకుడు. ఆయన కథ అడ్డం తిరగకుండా గుట్టుగా చెట్టుగా కలిసివచ్చిన కథ. కథగాని కథ.

★



సాయంత్రం అయిదు గంటలు అయింది.

అప్పుడే కాలేజీలు విడిచిపెట్టారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ రోడ్డంతా కాలేజీనించి యిళ్లకు తిరిగిపోయే విద్యార్థి విద్యార్థినులతోను, పగలంతా పనిచేసి అలసి పోయి నీరసంగా యింటికి వస్తున్న గుమాస్తాలతోనూ, నీటుగా ముస్తాబయి యిస్త్రీ మడతే నలగకుండా సైకిళ్లమీద పోతూ ఆడపిల్లలకు షో కొట్టే పోకిళ్లాళ్లతోనూ, నగరానికి బడి చెప్పుమంటూ పబ్లిక్ గార్డెన్సుకి పోతున్న జంటలతోనూ, వివిధ రకాల వాహనాలమీద తిరుగుతున్న ప్రజలతోను కిటకిటలాడి పోతున్నది.

అప్పుడే కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ ముగించిన రత్నకుమారి చకచకా లాడ్జీకి వెళ్లి పోతున్నది. ఇంతలో వెనకనించి 'హల్లో మై డియర్ రత్నకుమారీ, యివాళ్ల యింత లేటయిందేం?' అని ప్రశ్నించాడు రంగారావు. రంగారావు కూడా రత్నకుమారి కాలేజీలోనే చదువుతున్నాడు. 'రత్నకుమారి చాలా అందంగా వుంటుంది. ఎంత అందంగా వుంటుందంటే బుడుగువాళ్లమ్మ రాధకన్నా, రెండుజడల సీతకన్నా, అశ్వత్థామ గారి సురేఖకన్నా కూడా బాగుంటుంది. అందుకని ఆ కాలేజీలో కుర్రపిల్లలంతా ఆ అమ్మాయిని 'కాలేజీ బ్యూటీ' అన్నారు. కాబట్టి కాలేజీలో వుండే కుర్రపిల్లల కళ్లన్నీ ఆ అమ్మాయిమీదే వుంటాయని వేరే చెప్పక్కర లేదు. మరి అంత అందమయిన అమ్మాయి అంతా బుద్ధిమంతురాలుగా! అలాగే రత్నకుమారి కూడా ఎంతో మంచిదన్న మాట. ఇక ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నవారిలో రంగారావుది ప్రథమ స్థానం. ఆమె విసిగించుకున్నా ఎంతమాత్రం బాధపడక రోజూ ఆమెను ప్రేమభిక్ష పెట్టమని ప్రాధేయపడుతూ ఆమెను వాళ్ల లాడ్జిదాకా బాడీ గార్డులా వెంట నిత్యపారాయణంగా తిరిగి రావడం రంగారావు దినచర్యకి హైలైట్.

'ఏయ్ మిస్టర్, డియర్ గియర్ అంటూ ఏమిటా మాటలు నడిరోడ్డు మీద, అంత మాత్రం సిగ్గులేదూ' అంది రత్నకుమారి కోపంగా.

"సిగ్గులేదో" అనగా అచ్చతెలుగులో ఎంత మాత్రమూ లేదు అని అర్థం. అయినా నూటికి నూరుపాళ్లు మగవాడ్నయిన నాకు సిగ్గెందుకు చెప్పు" అన్నాడు రంగారావు.

'మిస్టర్ అతిగా వాగక ఇక్కడ్నించి దయచెయ్యండి. ఇన్నాళ్లూ ఎందుకులే అని ఊరుకున్నాను. ఇకమీద మీరీవిధంగా ప్రవర్తించారంటే ప్రిన్సిపాల్‌కి రిపోర్టు ఇవ్వాల్సొస్తుంది జాగ్రత్త' అంది.

'తప్పేముందా యిప్పుడు కో రత్నకుమారీ. నేను ఏం తప్పు చేశాను గనక భయపడడానికి, అందమయిన అమ్మాయిని చూసి పురుష లక్షణంకొద్దీ ప్రేమించాను, ఆమెని కూడా ప్రేమించమని ప్రాధేయపడ్డాను. అంతే కదా.

ఇందులో తప్పేమిటో నువ్వే చెప్పు' అన్నాడు రంగారావు.

'ప్రేమించాడ, అయినా నా లేఖలో అడుగుపెట్టిన ప్రేమికుడికి యింకో జబ్బు పోయింది.'

'అయ్యంగార్లను ప్రతిఘటించకుండాగారు. ఎంత మాట్లాడుతున్నావు రత్నకుమారీ. ఇంతవరకు అనగా కాళిదాసుగారి కాలంనుండి నేటి రంగారావు, కవిసాహిత్యం వరకు ఏ నాయికా పవిత్రప్రేమను పట్టుకొని జబ్బన లేదు. అందులోనూ నిష్కళంకమైన నా ప్రేమను జబ్బంటావా! ఈ మాట అన్నది నీవుగాబట్టి వూరుకున్నాను. ఇంకొకరయితే ఏం చేసేవాడినో నాకే తెలీదు' అన్నాడు రంగారావు రత్నకుమారి మాటలు ఖండిస్తూ.

'సంతోషించాంగాని మీ పవిత్రస్వర జ్ఞానానికి, యిక్కడినించి మర్యాదగా దయచెయ్యండి లేకపోతే...' అంది రత్నకుమారి కోపంగా.

'ఆఁ లేకపోతే'

'లేకపోతేనా, ప్రేమగీము అంటూ నా వెంబడిపడితే నడిరోడ్డుమీద చెంప పగల కొట్టాల్సొస్తుంది' అని సీరియస్‌గా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయింది రత్నకుమారి.

మరీ ఘాటుగా మాట్లాడేటప్పటికి నీరుగారిపోయాడు రంగారావు. ఆమెను వెంటాడేందుకు ధైర్యం చాలలేదు. అందుకని నీరసంగా తన రూం దోవ పట్టాడు.

* * *

తను గదికి పోగానే విసురుగా పుస్తకాలు టేబుల్ మీదకి గిరాటేసి, మౌనంగా కుర్చీలో కూర్చుంది రత్నకుమారి. రోజూ ఎంతో సరదాగా కబుర్లు చెబుతూ హుషారుగా వుండే రత్నకుమారి ఆ రోజు అంత నిరుత్సాహంగాను కోపంగాను వుండేసరికి కారణం ఏమిటో అని తికమకపడుతున్నారు ఆమె రూంమేట్సు గిరిజ, వనజలు.

'ఏమే యివాళ ప్రాక్టికల్సు ఏమయినా తప్పా. చేసావేంటే అంత చిరాగ్గావున్నావు' అంది గిరిజ సంగతి తెల్సుకోవాలని.

'లేదు' అని ముక్తసరిగా సమాధానమిచ్చింది రత్న.

'మరి నువ్విట్లా వుండటానికి కారణం ఏమిటి' అని తిరిగి ప్రశ్నించింది గిరిజ. రత్న ఏమీ సమాధానం చెప్పకుండా మౌనంగా కూర్చుంది. ఇంతలో ప్రక్కగదిలోవున్న అంబుజం, సరోజ, పద్మావతివాళ్లు వచ్చారు.

'ఏమిటి అంతా నిశ్శబ్దంగా కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తున్నారు' అంది నవ్వుతూ సరోజ.

'ఏమీ లేదు. ఇవాళ ఏమి జరిగిందోకాని మా రత్న ఏమీ మాట్లాడకుండా మౌనంగా కూర్చొంది. కారణమడిగితే చెప్పడంలేదు' అంది వనజ.



'ఓస్ ఇంతేనా. ఇంత చిన్న విషయానికి అంత ఆలోచనెందుకు? రత్న చెప్పకపోతేమాత్రం ఏం? ఎన్నో డిటెక్టివ్ నవలలు చదివిన మనం కనుక్కోలేమా. చూడండి నే కనిపెడ్తాను కారణం' అంది అంబుజం. అంబుజం మాటలకి అంతా పక్కున నవ్వారు.

'ఉష్. నవ్వకండి. డిటెక్టివ్ చేసేటప్పుడు నవ్వకూడదు...ఆఁ రత్నకుమారి ఎందుకు చికాకుగా వుంటుంది కొంచెం ఆలోచించండి. ఆఁ తెలిసిపోయింది. ఇవాళ మన అమ్మాయిగారు ప్రాక్టికల్సు తప్పు చేసి వుంటారు. అందుకని సదరు డిమాన్‌స్ట్రేటరు రిపీట్ చెయ్యమనుంటాడు. అందుకే యీవిడగారి చిరాకు' అంది అంబుజం ఏదో పెద్ద సమస్య పరిష్కరించినట్టు మొహం పెట్టి.

'కాదుట' అంది గిరిజ.

'కాదూ. అయితే మరేమిటయ్యుంటుం చెప్మా. ఆఁ. ఏమయినా డబ్బు పోయుంటుందేమో. ఉహూఁ అయ్యుండదు. మరేమిటబ్బా' అంటూ అటుయిటూ పచార్లుచెయ్యసాగింది అంబుజం. ఇంతమంది ఇన్ని మాటలు మాట్లాడుతున్నా రత్నమాత్రం మౌనంగానే వుంది.


'అప్పుడే మరచిపోయాను. రోజూ రత్న వెంబడి యింటిదాకా వచ్చే రంగారావు యివాళ కన్పించట్లేదు' అంది గిరిజ.

'ఆఁ మంచి క్లూ అందిచ్చావు. రత్న విసుగు అందుకే అయ్యుంటుంది. పైకి అంటుంది కాని రత్నకి అతనిమీద ప్రేమ లేదనా. అందుకే రోజూ యింటిదాకా వచ్చే ప్రియుడు రాలేదని విసుగ్గా వుంది అమ్మాయిగారికి. అవునా' అంటూ రత్న భుజాలు పట్టుకొని వూపింది అంబుజం.

'ఛీ ప్రియుడట. ఇవాళ అతనికి బాగా బుద్ధిచెప్పి పంపానులే' అంది కోపంగా రత్నకుమారి అంబుజం చేయి తీసేస్తూ.

'ఏం చేసావేంటి' అంది ఆత్రుతగా సరోజ.

'ఈసారి నా వెంబడిపడితే నడిరోడ్డుమీద దేహశుద్ధిచేసి పంపిస్తానన్నాను. అదెబ్బతో ఇక్కడినించి వెళ్లిపోయాడు పాపం రోమియోగారు' అంది రత్న.



పరమ మహర్షుడు పాస్టర్ నాక్

"ఉన్న నిజాన్ని ఉన్నట్లుమాట్లాడే మహర్షుడు ప్రతి తరంలోనూ ఒక్కొక్కడు అవసరం."

పైమాటకు సాక్షీభూతమైనదే గత వారం మరణించిన బోరిస్ పాస్టర్ నాక్ జీవితం. ఉన్న మాట అన్నందుకు కన్న వారికి దూరమైనా, ప్రపంచంలో నిజం ఆరాధించబడిన చోటల్లా పాస్టర్ నాక్ పూజలందుకున్నాడు.

అతను మోధాక్కి వంచనలేకుండా చేసిన ప్రయత్నం 'డాక్టర్ ఝివాగో' అనే ప్రసిద్ధనవలరూపంలో అంతర్జాతీయ ఖ్యాతి సార్జించింది. ఇరవై భాషలలోకి అనువదించబడిన ఈగ్రంథం విపరీతంగా ప్రపంచ ప్రజకొన్నారు.

కమ్యూనిజం నిజంకాదనడమే ఈ గ్రంథమని రాజకీయవేత్తలు కొందరు కొట్టివేశారు. "అదినిజంకాదు-వ్యక్తిగా జీవించడానికి మానవుడుచేసే నిరంతర ప్రయత్నమే దీనికథావస్తువు" అని పాస్టర్ నాక్ పదేపదే చెప్పినా విన్నవాళ్లు లేరు. రష్యాలో ఇది ముద్రణాకృతే పొందలేదు.

'డాక్టర్ ఝివాగో' రచనకు1958లో నోబెల్ బహుమానం పాస్టర్ నాక్ పుచ్చుకున్నందుకు రష్యన్ పత్రికలు అతన్ని "ఛాందసుడు", "ద్రోహి", "పంది" అని వర్ణించినాయి. ఈ దీవనలు పొందిన పాస్టర్ నాక్ మానవత్వం ఆ బహుమానం నిరాకరించింది.

జీవితంలో ఎన్నడూ హృదయమూ, గుండెబలమూ కరువుకాని ఈ మహారచయిత ఇక సంవత్సరానికి తాను పోతానని గా తనపరిస్థితిని ఇలా వర్ణించాడు'–

"బలికరిగే త్రోవలేని
చిలుకను నే పంజరాన
నేడో రేపో మాపో
ఎపుడో నాకిక విముక్తి".

గుండెపోటు, ఊపిరితిత్తులలో పుట్ట కురుపు రెండూ కలిసి ఈ మహాకవి మహాప్రస్థానానికి దారిచూపించాయి.

చనిపోయేనాటికి పాస్టర్ నాక్ మాస్కోకు పదిహేనుమైళ్ళ దూరంలో పెరెడెల్కినో అనే పల్లెటిదిక్కున రష్యను కార్మికుల జీవితగాథను సంబంధించిన నాటకం వ్రాస్తున్నారు.

పాస్టర్ నాక్ నిజం మనిషి–నిజంగా మనిషి—నిజం, ఆయన శాశ్వతుడు.

సరికొత్త సరాగం

'ఎంతపనిచేసావు. నాటి క్లాస్ మేట్ అనే జ్ఞానంకూడా లేకుండా అంత మాట ఎట్లా అన్నావు రత్నా? పాపం అతనెంత బాధపడతాడో ఆలోచించావా?' అంది వనజ. అవునన్నట్లు అంతా తలలూపారు.

'పాపంట పాపం. అతనేనా అంత బాధపడేది. నేనూ మనిషినే, రోజూ నా వెంబడిబడిగొడవచేస్తుంటే నేనుమాత్రంబాధపడనా? అయినా నేను ప్రేమించను పొమ్మంటో అంటున్నా నావెంబడిపడ్డం తప్పు కాదా?' అంది రత్న.

'ఒకవిధంగా తప్పేననుకో. అయినా అతనుమాత్ర మేమన్నాడు. నీ అందాన్ని చూసి ప్రేమించానన్నాడు. నిన్నూ ప్రేమించమన్నాడు. పాపం ప్రేమించమని రోజూ నీ వెంబడి బడి వస్తుంటే నాకెంతో జాలివేసేది అటువంటివాడ్ని నువ్వు ఆ విధంగాఅంటం నాకేం నచ్చలేదు. అయినా అంత ప్రాధేయపడుతూ ప్రేమించమని అడిగే మగవాడ్ని తోసెయ్యడం నాకు ఎంతమాత్రం నచ్చలేదు' అంది సరోజ.

'ఏమో నాకు అతనిమీద ప్రేమలేదు. అంత ప్రయత్నించిన [illegible] 'నిన్ను ప్రేమించను' అని అతనితో లక్షసార్లు చెప్పాను. అయినా నా వెంబడి బడితే నన్నేం చెయ్యమంటారు? అంది అంతా అతన్నే సమర్థిస్తున్నారనే వుక్రోషంతో రత్న.

'ఏమైనమ్మా ఇద్దరిద్దరే మొండాళ్లు' అంది సరోజ.

'అదికాదే రత్నా. నువ్వంత ఛీదరించుకుంటానికి అతనేమి అంత తెలివి తక్కువవాడుగాని అందవిహీనుడుగాని కాడే' అంది గిరిజ.

'కాకపోవచ్చు. కాని నాకుమాత్రం అతనిమీద ప్రేమలేదు' అంది రత్న.

'మరయితే ఎవరిమీద వుందంటావు' అంది అంబుజం.

'ఎవరో ఆకాశరామన్నమీద. ఎవరో యీమధ్య 'రవీంద్ర' అనే పేరుతో కథలు రాస్తున్నారుచూడు అతన్ని ప్రేమించేసిందిట మన అమ్మాయిగారు. అంది గిరిజ. ఈ మాటకి అంతా ఘొల్లున నవ్వారు. రత్న సిగ్గుతో తలవంచుకొంది.

'నిజమేనా?' అని ప్రశ్నించింది అంబుజం. రత్న మాట్లాడకుండా తలవంచుకుంది.

'ఛలేదానివి రత్నా. రోజూ మన కళ్ళ ముందర తిరుగుతూ ప్రేమించమని ప్రాధేయపడేవాడిమీద ప్రేమలేదు కాని, ఎవరో వూరుపేరులేనివాడ్ని ప్రేమించావా? నీకసలు ప్రేమించడం తెలుసా అని నా అనుమానం. అసలు మనిషిని చూడకుండా ఎట్లా ప్రేమించావు? ఒకవేళ ప్రేమించినా వూరూ పేరూ తెలీకుండా ఎలా పెళ్లి చేసుకొందామనుకున్నావు? అదీగాక అతనికి పెళ్లి కాలేదని నమ్మకమేమిటి. ఒకవేళ కాకపోయినా నిన్ను ప్రేమిస్తాడని గ్యారంటీ ఏమిటి?' అని చకాచకా ప్రశ్నలవర్షం కురిపించింది అంబుజం. అంతా వాటికి సమాధానా లేమిటి అన్నట్లు చూస్తున్నారు.

'అబ్బబ్బ. ఏమిటే నీ విధవ ప్రశ్నల వర్షం అంది చిరాగ్గా రత్న.

'నేనడిగినవాటికి ముందర సమాధానం చెప్పు. తరువాత విధవో్ మంచివో ఆలోచిద్దాము అంది అంబుజం.

'ఏమో వాటన్నిటికి సమాధానాలు నాకు తెలియవు. ఆయన కథలు చాలా చదివాను. ఆ కథల్లో ఆయన మనోహరమైన రచనాశైలీ, ఎంతో గొప్పదైన ఆయన భావనాశక్తి నన్ను ఆయన దాసురాలుగా చేశాయి. ఎందుకో నాకు ఆయనమీద ఎంతో మమకార మేర్పడ్డది. అది పెరిగి నాకు తెలియకుండానే నా హృదయం ఆయనకు అంకితమైపోయింది. మొన్నీ మధ్య ఆయన్ను గురించిన వివరాలు, అడ్రసు తెలియపర్చమని ఒక పత్రికకు వ్రాశాను [illegible]

గ్రీష్మగీతి

విరహోగ్ర గ్రీష్మమ్ము - వ్యథా
విస్ఫులింగ నిపాతమ్ము
అడియాసల వడగాడ్పుల
పెనవేసుకట్టినది గళమ్ము
ఔను చెలీ యిది గ్రీష్మం
నీవు లేని విప్రహాలో
నేటి రోహిణి జననం___.

* * *

వేసవి యిది క్రొత్త మలుపు
వాచవి గోరుమన్న నాటి
మధుపర్కం కట్టిన మధు
మధుసంపర్కమ్ము___గాథ!
ఆనాటి నా స్వాంతం
కదలించే మధురగాథ!

* * *

కన్నుల కావేరులతో
గళాన సావేరులతో
కాదిగో! నా ఆలాపన
కాదు సుమా ప్రేలాపన.

* * *

గతం అనే గతం అనా
గతం కదా భవితవ్యం___
ఎడద అనే కడలిలోన
మిగిలినదీ ఆటుపోటు___
ఎడబాటే ఎడదపోటు.
వర్తమాన వర్థమాన
ఆర్తి నాకు మధుగీతం
సంయోగవసంతానికి
స్వాగత మీ సంగీతం!

'వేటూరి'

అడ్రసు వారికి సరిగ్గా తెలియదనీ, కాని ఆయన యింకా చిన్నవాడేననీ, వివాహం కూడా కాలేదని రాశారు. దాంతో నాకు యింకా ఆయనమీద ప్రేమ ఎక్కువయిపోయింది. పెళ్ళంటూ చేసుకోదలుచుకుంటే ఆయన్నే చేసుకోవాలనీ లేకపోతే పెళ్ళే మానెయ్యాలనీ నిశ్చయించుకొన్నాను' అంది రత్నకుమారి.

'ఏమీ తెలియకుండా ప్రేమించి, పనికిరాని నిర్ణయాలెందుకు చెప్పు? ఒకవేళ కథలు బాగా రాసిన మనిషి బాగుండాలని ఎక్కడుంది. అదీగాక అసలు ఆయన్ని ఎట్లా కలుసుకుంటావో, ఎట్లా పెళ్లి చేసుకొంటావో నా కర్థం కావడంలేదు. అంతే గాక యీ వెధవ కథలు చదివి ప్రేమించే వాళ్లని గూర్చి నేనెక్కడా చూడలేదు, వినలేదు!' అంది పద్మ.

'చాలించు పద్మా నీమాటలు. నీకు ఆ కథలోని మాధుర్యం అర్థంకాకపోయినంత మాత్రాన అవి వెధవకథలేనా. ఏది నువ్వు రాయి చూద్దాం ఒక కథ' అంది రత్న.

'అలూలేదు చూలూలేదు అన్నట్లు అప్పుడే ఆయన్ని వెనకేసుకొస్తోంది చూడు రాణీగారు' అంది వనజ. రత్న ఏమీ మాట్లాడలేదు.

'రత్నా నీమేలు కోరి చెప్తున్నా నామాట విను. తెలియనివాణ్ణి ప్రేమించి ఏం లాభం చెప్పు? అయినా రంగారావుకూడా ఏమీ తీసివేయదగ్గ మనిషి కాదు. మనకి బాగా పరిచయస్థుడు. నిన్ను హృదయపూర్వకంగా ప్రేమించాడు. ప్రేమించినవాణ్ణి అన్యాయం చెయ్యడం న్యాయమేనా చెప్పు. కనుక యిహానయినా రంగారావు మీద ప్రేమ మళ్లించి 'రవీంద్ర'ని మర్చిపో' అంది అంబుజం.

అది కలలోగూడా జరిగేపని కాదు. నా హృదయపూర్వకంగా ప్రేమించిన 'రవీంద్ర'ని మర్చిపోవడం నేను బ్రతికుండగా జరగదు. ఇకా ఎవరో బాధపడతారని నా జీవితం నాశనం చేసుకోదల్చుకోలేదు. ఈ విషయంలో మీకు చేతనయితే సహాయం చెయ్యండి. లేదా నోరుమూసుకు కూర్చోండి' అంది రత్న. ఇంక రత్నతో వాదించి లాభం లేదని అంతా వెళ్లిపోయారు. రత్న మొహం కడుక్కొచ్చి కాఫీ తాగుతూ అప్పుడే వచ్చిన పత్రికలో 'రవీంద్ర' రాసిన కథలో మునిగిపోయింది.

* * *

'నామాట విను మిత్రమా. ఎంత ఆడదైతే మాత్రం యీ స్వతంత్ర భారతదేశంలో 'ప్రేమభిక్ష' అడిగే ప్రేమికుడ్ని చెంపపగలకొట్టానంటుందా. అందులో నడిరోడ్డుమీద. ఇటువంటి మాటలు సహిస్తూ ఊరుకోవడం మన మగజాతికే తీవ్రమయిన అవమానం. నామాట విను. రత్నకుమారి కాకపోతే అంతకంటె అందమయిన అమ్మాయిని చూసి నీకు పెళ్లి చేసే బాధ్యత మాది. నామాట విని దాన్ని మర్చిపో. దాంతో దానికి తిక్క కూడా కుదుర్తుంది' అన్నాడు మోహన్ రంగారావుని, ఆనాడు సాయంత్రం రంగారావుకీ రత్నకుమారికీ జరిగిన సంభాషణమీద వాళ్ల రూంలో వచ్చిన చర్చలో.

'మర్చిపోవడమా, రత్నకుమారినా. అది ఎంతమాత్రం జరగదు. చూసిన ప్రతివారిని ఆకర్షించే ఆ అయిస్కాంతంలాంటి కళ్ళూ, ఆమె చిలిపి నవ్వుమొహమూ నేను ఎంత మరచిపోదామనుకున్నా మర్చిపోలేకుండా వున్నాను. ఆహా రత్నకుమారి నిర్మలమైన అందం ఏ ప్రబంధనాయకికీ లేదు. అటువంటి అందమయిన రత్నకుమారిని మర్చిపోవడమా' అన్నాడు రంగారావు.

'అవు అవు. ఏడ్చినట్టున్నది నీ వర్ణన. ఎందుకూ మగపుటక. తంతే నన్నా సిగ్గులేకపోయ్యాక' అన్నాడు కోపంగా. రంగారావు దిక్కుమొహం వేశాడు.

'అది కాదురా మనవాడిపని సానుకూల మయ్యేందుకు ఏమయినా వుపాయం చెయ్యాలి గాని, వూరికే అట్లా అరిస్తే ఏం లాభం చెప్పు' అన్నాడు ప్రసాద్.


'అవున్రా ఆవిడగారు నేను ప్రేమించను మొర్రో అంటుంటే మనమేం చేస్తాం చెప్పు. అయినప్పటికీ అధైర్యపడకుండా ఆశతో రోజూ వెంబడిబడి పోతూ నేవుండె. కాని యివాళతో ఆశకూడాపోయింది. ఇంకేంచేస్తాం చెప్పు. అందుకని ఆ అమ్మాయిమీదనుంచి దృష్టి తప్పించడం వుత్తమం' అన్నాడు మోహన్.

'అమ్మో అది జరిగే పని కాదు. ఆ అమ్మాయిని ప్రేమించినంతగా నే నెవర్నీ ప్రేమించలేదు. ఆ అమ్మాయితో పెళ్ళి జరక్కపోతే పెళ్ళయినా మానతాను లేదా చస్తాను. ఈ నిర్ణయం మార్చటానికి ఆ ఏడుకొండలవాడికి కూడా చేతకాదు' అన్నాడు నిశ్చయంగా రంగారావు.

'ఏడ్చావు లేవోయి. ప్రేమట ప్రేమ. ఇప్పుడు జరుగుతున్నవన్నీ ప్రేమవివాహాలేగావును. అయినా యీ ప్రేమవ్యవహారాలేవో కథల్లో ఏడుస్తున్నావనుకున్నాంగాని, జీవితంలోకూడా యిటువంటి పని చేస్తావనుకోలేదు. అయినా నిర్ణయాలు, నిశ్చయాలు కథల్లో తప్ప యింకెక్కడా జరగవునాయనా. కనుక పిచ్చి పిచ్చి వేషాలు మాని రత్నకుమారిని మర్చిపో' అన్నాడు తీవ్రంగా మోహన్. మోహన్, రంగారావు చిన్నప్పటినుంచీ ప్రాణస్నేహితులు. అందుకనే మోహన్ రంగారావుతో సొంతమనిషిలా మాట్లాడుతాడు

రంగారావు యిహ వాడితో వాదించి లాభంలేదని మౌనంగా పుస్తకంపట్టుకు కూర్చున్నాడు. అతనిదృష్టంతా ఆనాటి సంఘటనమీదనే వుంది. 'ఎందుకు నేనంటే అంత ఘృణించుకొంటుంది రత్న. నానేమీ అంత అందవిహీనుడు కానేకే. కొంపతీసి రత్న యింకెవర్నన్నా ప్రేమించడంలేదు కదా! ఛ

(60-వ పేజీ చూడండి)



రాజధాని కబుర్లు

ప్రవీణ్

హిందీ బుర్రలకు ఎక్కిన 'బుర్రకథ'

ఉత్తరాది, దక్షిణాది భాషలవారిని పిలిచి, మీకు బుర్ర లేదంటే, అది మన తెలివి తక్కువతనమే ఔతుంది. మీకే లేదని వాదన వచ్చు. కాని 'మీ భాషల్లో బుర్రకథ అనేది లేదు' అని మనం అనవచ్చు. అంటే వారు బహుశః 'తందాన తాన' అంటారు.

లేదా—మాకూ ఉందిలే ఇంకో రూపంలో అనవచ్చు. అసలు మాకే ఉంది; మీరు మా దగ్గర నుంచే క్రీస్తు పూర్వం తీసుకువెళ్ళారనవచ్చు. ఏదైనా మన భాషలో లేదు అనడం భారతీయ భాషల వాళ్ళందరికీ నామోషీ.

పోనీ—లేనిది మరో భాష నుంచి కాని తెచ్చుకుందామనుకుంటే, భాష సంకరమైపోతుందని బెంగపెట్టుకునేవారు చాలమంది ఉంటారు. ఇతర భాషలనుంచి సాధ్యమైనంత అధికంగా తెచ్చుకొని తమ భాషను సుసంపన్నం చేసుకుందామని హిందీభాషావాదులు అనుకొన్నారు. ఈ యత్నమే రాజభాష కావడానికి హిందీభాషకు యోగ్యత ఆపాదిస్తుంది.

'అజ్ఞేయ' అనే హిందీ రచయిత కొంత కాలం క్రితం ఆంధ్రదేశంలో పర్యటించారు. ఆయన నాజరు బృందంవారి బుర్రకథలు వినడం తటస్థించింది. ఆ కథా విధానపు వైవిధ్యం ఆయన్ను మురిపించింది. ఈ విధానాన్ని హిందీభాషలోకి సంతరించుకోవాలనే ఆశ ఆయనలో కలిగింది.

ఆ గౌరవం అంతకంటే [illegible] కృషి చేస్తున్న ఆంధ్రుని కొకనికి దక్కింది. శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి 'నాగార్జున సాగర్'ను గురించి హిందీలో రాసిన బుర్రకథకు ఇటీవల కేంద్రం రు 600 లు బహుమానం ఇచ్చింది. తెలుగు ఛందస్సును చెవులకు బాధ కలిగించని పరిస్థితిలో హిందీభాషలోనికి కొనితెచ్చినందుకు శ్రీ వేమూరి అభినందనీయులు.

అభివృద్ధి కార్యక్రమాలనుగురించి, వ్యక్తుల ప్రస్తావన లేకుండా జానపదశైలిలో గేయ రచనకు పోటీ నడిపింది కేంద్రం. తెలుగులో ఒకసారి బుర్రకథ చెబుతూంటే, భాష అర్థం కాకపోయినా, ముగ్ధులైపోయారట హిందీభాషావాదులు ఒకసారి. హిందీభాషను అర్థం చేసుకోగలనని గుండెమీద చెయ్యి వేసుకు చెప్పలేకపోయినా నేను, 'నాగార్జున సాగర్' విని ముగ్ధుణ్ణయ్యాను.

హిందీ, ఇంగ్లీషు భాషల్లోకి తెలుగు రచనలను, రచనా విధానాలను తీసుకుని వెళ్ళాలనే ఆకాంక్ష ఇటీవల కొందరు రచయితల్లో కనపడుతూంది. వారు చేస్తూన్న ప్రయత్నాలకు రాష్ట్ర అకాడమీలు సహాయం చేస్తే బాగుంటుందేమో కదూ!

సన్మాన సమావేశాల సంగతి!

సర్వసాధారణంగా సరసమైన ధరలకు సన్మానాలు!

సరసమైన ధరలకు సన్మానాలు ఏర్పాటు చేసే సంస్థలు, వ్యవస్థలు, వ్యక్తులు రాజమహేంద్రవరంలోను, ఆంధ్రదేశంలోని ఇతర ప్రధాన నగరాల్లోను ఉన్నాయని, ఉన్నారని మిత్రుడు ఒకడు తెలిపాడు ఇది అతిశయోక్తి కాదని తెలుస్తోంది.

వారు సన్మానం కావాలని దరఖాస్తు పెట్టుకోవాలో, పెట్టుకోనక్కర్లేదో, పెట్టుకోకూడదో తెలియదు. ఉత్తమ కవుల, కళాకారుల విషయంలో దరఖాస్తు అవసరం లేదని మాత్రం వార్త చేరింది. ఒక రచయితో, ఒక కళాకారుడో ఒక స్థాయికి చేరుకోగానే, పై వ్యవస్థలకు చెందిన ప్రతినిధి ఒకడు వస్తాడట. 'అయ్యా, మీకు సన్మానం చెయ్యదలిచాం. నూటపదహార్లు/వెయ్యినూట పదహార్లు మరియు/లేక సన్మానపత్రం సమర్పించదలిచాం. మీకు ఎట్టి పరిస్థితుల్లోను నష్టం రాదు; రానివ్వం. మీ పేరిట చందాలు వసూలు చేయిస్తాం. అకౌంట్ల సంగతి మీరు కాని ఎవరు కాని అడక్కూడదు' అంటాట్ట.

నూటపదహార్లు ఇవ్వటానికి వెయ్యినూట పదహార్లు సేకరించి, మిగిలినవి స్వాహా చేసినా, ఆ నూట పదహార్లైనా దక్కుతున్నందుకు సంతసించి, రచయిత/కళాకారుడు అంగీకరిస్తాడట. పైగా – ప్రచురణ కర్తలు చాల మంది చేసే పని అదే కనుక అందులో అవినీతి అతనికి కనబడదట!

మరో రకం సన్మానం రచయితే ధనవంతుడైతే ఏర్పాటుచేసుకుంటాట్ట. ఖర్చులు భర్తీచేసి రహస్యంగా, [illegible] ఆవిష్కరింప చేసుకుంటాడట!

మూడవరకం సన్మానం ఉత్తరాదిన బాగా ప్రచారంలో ఉంది. రచయిత అండ్ కంపెనీ వారి ఆధ్వర్యం క్రింద ఒక అభినందన గ్రంథం వెలువరిస్తారు. ఈ కంపెనీకి మూలధనం బాగా ఉంటే, గ్రంథం నిజంగానే వెలువడుతుంది. మూలధనం బాగా ఉండకపోతే, తెల్ల కాగితాల పుస్తకం ఒకటి బైండు చేయించి, చుట్టూ అట్టేసి, అందంగా రిబ్బను చుట్టి, రాష్ట్రపతి/ఉపరాష్ట్రపతి/ప్రధానమంత్రి/కేంద్రమంత్రి/ముఖ్యమంత్రి/ఉపముఖ్యమంత్రి/మంత్రి/ఎటువంటా ఎవరు దొరికితే వాళ్ళ చేత ఆవిష్కరణ చేయిస్తారట. గ్రంథం ప్రతులు రావడం ఆలస్యం ఐందని ప్రకటిస్తారట. రచయితకు పద్మవిభూషణ/ పద్మభూషణ/ పద్మశ్రీ/ రాజ్యసభ సభ్యత్వం/ సాహిత్య అకాడమీ గ్రాంటు లభిస్తుందట.

స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే బ్రిటిషువారి బిరుదులిచ్చే పద్ధతికి స్వస్తి చెప్పుకున్నాం. కాని ఏదో లోటు కనిపించేసరికి, మనమే బిరుదు లిచ్చుకోడం ప్రారంభించుకున్నాం. 'స్నాబరీ' అన్న ఇంగ్లీషు పదానికి సరైన తెలుగుపదం ఏదో నాకు తెలియదు. కాని సన్మానం అనేక 'స్నాబరీ'.

రచయిత, కళాకారుడు అత్యంత ప్రతిభావంతుడైననాడు అతన్ని సన్మానించుకోడం మనల్ని మనం సన్మానించుకోడమే ఔతుంది. 'సన్మానానికి సన్మానితుడికి అర్హత ఉందా లేదా?' అన్న ప్రశ్న ఉదయిస్తూనే ఉంటుంది. 'సన్మానం చెయ్యడానికి చేసేవారికి అర్హత ఉందా?' అన్న ప్రశ్న ఉదయించడం లేదు.

సన్మానం చేయించుకోవాలనే తహతహ నేటి రచయితల్లో ఎంతవరకు కనబడుతూం

'కవితా కింకిణి'

(ఆంధ్ర సచిత్ర వారపత్రిక కవితా స్పర్థ)

యువ రచయితలను ప్రోత్సహించే కోరికతో 'కవితా కింకిణి' పేరిట కవితా స్పర్థ ఏర్పాటు చేశామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాము. రచనలలో ఉత్తమమైన దానిని వారం విడిచి వారం ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించగలము. రచయితకు రు. 10 లు. బహుమతి ఇస్తాము.

రచన ఫలానా పద్ధతి అనుసరించి ఉండాలనే నిర్బంధం కాని, ఫలానా విషయానికి సంబంధించి ఉండాలనే నిర్బంధం కాని లేదు. అయితే 20 పంక్తులకు మాత్రం మించరాదు.

ఉత్తమ రచనల ఎన్నికలో సంపాదకులదే తుదినిర్ణయం. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

పోటీలో పాల్గొనేవారు కవరుమీద 'కవితా కింకిణి'కి అని స్పష్టంగా వ్రాయవలసి ఉంటుంది. లేకపోతే వాటిని పరిశీలించడం జరుగదు.

ఈ శీర్షిక క్రింద తొలి ఉత్తమరచనను ఆంధ్ర సచిత్రవారపత్రిక జూలై 6 వ తేది సంచికలో ప్రచురించగలము.

రచయితలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మాయీ ప్రయత్నం విజయవంతంగా కొనసాగడానికి తోడ్పడగలరని ఆశిస్తున్నాము.

సంపాదకుడు.

వంటే, 'మారుగుంట పల్లె'లో నాలుగో క్లాసు పాసైన మర్యాదస్తులు నలుగురు చేరి, మారుమూల మర్రిచెట్టు క్రింద మీటింగు పెట్టి, 'మహాకవి' అని బిరుదిస్తే స్వీకరించడానికి అభ్యంతరం కనబడ్డంలేదు. ప్రచురించబోయే గ్రంథం వ్రాతప్రతిమీద రాసుకోడానికి అభ్యంతరం కనబడంలేదు. లెటర్ హెడ్స్ మీద 'మధుర కవి', 'మహాకవి' అని రాసుకుని, ఊరికే ఉత్తరాలు రాసుకోడానికి అభ్యంతరం కనబడ్డంలేదు.

ఇటీవల జరిగిన అఖిల భారత తెలుగు రచయితల మహాసభల విషయంలో ప్రస్తావించకుండా విడిచిన విషయం ఒకటుంది. సన్మానితులందరూ ప్రతిభావంతులు, సందేహం లేదు. సన్మానితులుకమ్మని, రమ్మని ఆహ్వానాలందినా రాని వారిలో ఎనలేని కవిరాజులున్నారు. ఆ సన్మానితుల జాబితాలో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి పేరుండవలసింది. నిర్వాహకులు తమలోపం లేకుండా శ్రీ కృష్ణశాస్త్రి పేరు జాబితాలో వేసుకున్నారు. వారికి కూడా సన్మానం చేస్తామని చెప్పారు. వేడుకున్నారు. కాని శ్రీ దేవులపల్లి అంగీకరించలేదు. సన్మానం తమకు వలదన్నారు.

నాలుగు రోజులుగా జరిగిన ఈ సమావేశాలలో ముగింపు సమావేశంలో శ్రీ కృష్ణశాస్త్రి ఒక మంచైన ఉపన్యాసం ఇచ్చారు. ఆయన అభిప్రాయాలతో అందరు రచయితలూ అంగీకరిస్తారని ఆయన కూడా భావించి ఉండరు. ఆయన చెప్పిన తీరు అందరికీ ఆహ్లాదకరంగా ఉందని నేనూ చెప్పను. కాని ఆ ఉపన్యాసానికి కారణం ఆయనకు సన్మానం చేయకపోడమేనని అదీ ఇదీ అంటూ వారూ వీరూ ప్రచారం చేయడంలో న్యాయంలేదు. వ్యక్తుల పనులకు, మాటలకూ వెనుక ఏదో ఉందని అవ్యక్తంగా ఆరోపించుకున్నా మనం ముందుకు సాగలేం.

గుమ్మడి దనానికి శోభ

స్వర్ణ సింహాసనాన్ని అధిష్ఠించడంకంటె, ప్రజాహృదయ సింహాసనాన్ని అధిష్ఠించడమే మేలని భావిస్తాను నేను—అన్నారు శ్రీ దాశరథి గతవారం. సందర్భం: శ్రీ గుమ్మడికి, డాక్టరు గంగాధరరావుకు సన్మానం.

మనదేశంలో నేడు జరుగుతున్న సన్మానాలసంగతి సందర్భాలువేరు. గతవారం రాజధాని నగరంలో 'కళానికేతన్' సంస్థ ఏర్పాటుచేసిన సన్మానం సంగతివేరు. సన్మానాలనేవి జరగడాన్ని సాధారణంగా వ్యతిరేకించేవారుకూడా, ఈ సమావేశం వెనుకనున్న యత్నాన్ని హర్షించగలరు.

శ్రీ దాశరథి అన్నట్టు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రజాహృదయ సింహాసనం అధిష్ఠించినవాడే. కళాకారుడుగా అతడు ప్రజలమన్ననలు పొందారనడానికి తార్కాణం ప్రత్యేకంగా ఈయవలసిన అవసరం లేదు. తార్కాణం అవసరమైతే, ఇటీవల 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' నిర్వహించిన సినీమాబాలట్ ఫలితాలే తార్కాణం.

ఈ సన్మాన సభ న్యాయమూర్తి శ్రీ మైదవోలు శేషాచలపతి అధ్యక్షతన జరిగింది. సన్మానోత్సవ సందర్భానోత్సుకులైన ప్రేక్షకులతో సరోజినీదేవి హాలు నిండిపోయింది. కుమారి యం. విజయలక్ష్మి ప్రార్థన పలికింది. సద్బ్రాహ్మణు లెవ్వరో వేదమంత్ర పఠనం చేశారు. శబ్ద ప్రసార యంత్రాలు నాగస్వర వాయిద్యం తెర మరుగునించి వినిపించాయి. శ్రీ బాబుల్ గడ్డి, కళానికేతన్ అధ్యక్షపీఠం నుంచి, అతిథులను సదస్యులను ఆహ్వానించారు. శ్రీ సి. ధర్మారావు శ్రీ గుమ్మడికి, శ్రీ శంకరమంచి సత్యనారాయణ డా. కొర్రపాటి గంగాధరరావుకు సన్మానపత్రాలు సమర్పించారు.

సన్మానం అంతా ఒకతీరు. సన్మానపత్ర రచనా వైభవం మరొక్కటి. చెవులకు హాయి గొల్పిందా భాష.

శ్రీయుతులు తాపీ ధర్మారావు, శ్రీనివాస చక్రవర్తి, దాశరథి సన్మానితులకు అభినందనలు తెలిపారు. శ్రీ గుమ్మడి, డా. గంగాధరరావు ఉచితంగా సమాధానమిచ్చారు.

ఉచితంగా సమాధానం ఇచ్చారు: ఈ వాక్యం మరొక్క మారు చదవండి. ఇరువురు సన్మానితులు ఔచిత్య పోషణకు పేరుపడ్డవారు. ఇది సన్మానం కాదు, ఆశీస్సు అన్నారు శ్రీ గుమ్మడి. సన్మానంవల్ల తమ కృషిని మరింత నిశితంగా పరిశీలించడానికి ప్రేక్షక లోకానికి మరింత బలమైన హక్కు వచ్చిందన్నారు. ప్రేక్షకుల హృదయాలను చూరగొనడానికి నటుడి ప్రతిభ ఒక్కటే కారణం కాదన్నారు. దర్శకుడు, రచయిత, ఛాయాగ్రాహకుడు, శబ్దగ్రాహకుడు కూడా కారకులే అన్నారు. తమకు ఉదాత్తమైన పాత్రలను ధరించడంలో పై ప్రేమ గలదని తెలిపారు. తమను తొలుత నాటకరంగానికి, పిదప చలనచిత్రరంగానికి ఆహ్వానించి, ఆ రంగాలలో ప్రోత్సహించిన శ్రీయుతులు శాస్త్రి శ్రీరాములు, (కీ. శే) మాధవపెద్ది వెంకట్రామయ్య, ఎస్టీ రామారావు, సౌందరరాజన్, పుల్లయ్య, త్రిపురనేని గోపీచంద్ గార్లకు అంజలిఘటించారు.

రచయిత వాక్యాలు తానుగా పలకడు. పాత్రులచేత పలికిస్తాడు. నాటకకర్త కలం పరుసుల్ని నటుడు అందుకుంటాడు. డా. గంగాధరరావు క్లుప్తంగా రెండు వాక్యాల్లో కృతజ్ఞతలు తెలిపి ఔచిత్య పోషణ చేశారు.

సమావేశానంతరం డా. గంగాధరరావు రచించిన 'తస్మాత్ జాగ్రత' నాటకం ప్రదర్శింపబడింది. ★

మనిషి మరొక మెట్టు ఎక్కితేకాని

జ్యోతిషం శాస్త్రమని తెలుసుకోలేము

మరుగైఉన్న దేవతాశక్తి కరతలామలకమైతే భవిష్యత్తుకొట్టిన పిండికాదా ?

ఇటీవల ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురింపబడిన వ్యాసములను చూచి నేను సంభ్రమాశ్చర్యభరితుడనైతిని. అనేకులు జ్యోతిషము విజ్ఞానశాస్త్రమువలె, ఒక శాస్త్రము కాదని త్రోసిపుచ్చినారు. ఇది ఎంతయు సమంజసము కాదు. ఈ ఆరోపణ మిడిమిడి జ్ఞానముతో చేసినటువంటిది. బహుశః పెద్ద మనుష్యులకు ఉన్నత విజ్ఞానశాస్త్రజ్ఞానము అంటే ఏమిటో కూడ తెలియక పోవచ్చును. జ్యోతిషముకూడ ఒక శాస్త్రమే అనుటకు నేను ఈ విధముగా వాదించుచున్నాను.

ఈ ప్రపంచములో మానవపరిమితిలో ఉన్న కొలతలు మూడు (త్రీ డైమన్షన్స్): పొడుగు (లెంగ్త్), వెడల్పు (బ్రెడ్త్), ఎత్తు (హైట్). ఈ మూడు కొలతలు తెలిసిన ఒక వస్తువును నిర్ణయించగలము. ఉదా॥ గ్రీనిచ్ నుండి 80° రేఖాంశము (లాంగిట్యూడ్)), భూమధ్యరేఖనుండి 14° అక్షాంశము (లాటిట్యూడ్), సముద్రమట్టము నుండి 60 అడుగుల ఎత్తు (ఎబౌవ్ సీ లెవెల్) అంటే నాయుడుపేట ఊరు. దీనిని కాదనుట భ్రమాత్మకము కాదు. అదేవిధముగా, ఒక సంఘటనను నిర్ణయించుటకు పైన చెప్పిన మూడు కొలతలేగాక, కాలము (టైమ్) అను కొలతకూడ అవసరము. ఉ॥ హైదరాబాదు అబీదురోడ్డు జంక్షనులో ఫిబ్రవరి 14 వ తారీఖు సాయంత్రము 4 గంటల, 30 నిమిషములకు జరిగిన సంఘటన, 7 నెం॥ ఆర్. టి. సి. బస్సు సికింద్రాబాదుపై పోవుట. దీనిని కాదనివరనగలరు?

మనము ఒక వస్తువును చూడదలచినదానికి అవసరముగు శక్తి (పవర్) మనలో ఉన్నది. ఎందుకనగా మూడు కొలతలుగల వస్తువును (త్రీ డైమెన్షనల్ ఆబ్జెక్ట్స్) దేనినైనను చూడగలుదుము. కాని ఇందుకు గావలయునవి నేత్రములు. అందువల్లనే అంధుడు ఏమియును చూడజాలడు. దూరములోగల వస్తువులను విశదముగా చూడలేము, కాని గ్రద్ద మనకన్న బాగుగ చూడగల్గును. అదేవిధముగా పిల్లి, గబ్బిలము మొదలగు ప్రాణులకు నేత్రశక్తి వేర్వేరు విధములుగా ఉన్నది.

ప్రసిద్ధ విజ్ఞానశాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ సిద్ధాంత ప్రకారము, భూమికి కొలతలు మూడు. కాని విశ్వము (యూనివర్స్‌నకు) కొలతలు నాల్గు. ఈ విశ్వమునే దేవుడనిరి (విశ్వస్వరూపుడు). అందువలన దేవుడు మనకన్న అధికుడైనాడు. మనము దేవునిచే సృష్టించబడినవారమగుటచే మనలో కూడ దేవతా స్వరూపము (ఎలిమెంట్ ఆఫ్ గాడ్) ఉన్నది. దేవుడు మనకు నేత్రములిచ్చినట్లే తన శక్తినికూడ కొంత ఇచ్చినాడు. కాని కళ్లు మూసుకొని నాకేమియు కనబడుటలేదు అంటే తప్పెవరిది. తనదే! ఏదైన చూడదలచిన కళ్లు తెరువవలయును. అదేవిధముగా దేవతా నేత్రమును (గాడ్స్ విజన్) నిద్రనుండి మేల్కొల్పిన భూత భవిష్యత్తులను చూడగలము.

ఫలానా ఊరు అని చెప్పుటకు కొన్ని కేంద్రములు (ఆరిజన్స్) అవసరముకదా. (భూమధ్యరేఖ, గ్రీన్‌విచ్, సముద్రము). అదేవిధముగా ఒక ప్రదేశములో ఒక సంఘటనను తెలుపునది కాలము. ఈ కాలమునే మన పెద్దలు అప్పటి గ్రహకూటం అనిరి. అందుచేత ఒక ప్రదేశము గ్రహకూటం తెలిసిన ఒక సంఘటన (ఈవెంట్)ను, నిర్ణయించగలము.

ఫలానా నాయుడుపేటనుంచి 4 అక్షాంశములు ఉత్తరము, 8 రేఖాంశములు తూర్పు 40 అడుగుల ఎత్తులో గల ఊరు అంటే ఫలానా రెడ్డి గూడెం అని వెంటనే తెలుస్తుంది. ఇప్పుడు నాయుడుపేట క్రొత్తకేంద్రము (న్యూఆరిజిన్), అదేవిధముగా జనన కాల గ్రహకూటమినుండి (కాలమునకు క్రొత్తకేంద్రము) కొంతకాలమును కొలిచిన మనకు క్రొత్తసంఘటన తెలియును. కాలమును కొలుచుటకు కొలత బద్ధ అవసరముకదా! దీనికి మన పెద్దలు గ్రహసంచారములను ఉపయోగించిరి. సూర్యుడు మేషమునుండి, వృషభమునకు వచ్చుటకు కొంత కాలము అవసరముకదా! అందువలన సూర్యుడు వృషభమునకు వచ్చినప్పుడు ఫలానా సంఘటన జరుగును, అనిరి. ఉదా: నాయుడుపేటనుండి ఉత్తరముగా చూచిన నాలుమైళ్ళలో చెరువుంది. 6 మైళ్ళలో కొండ ఉంది. అదే విధముగ దేవతాశక్తితో చూచిన జరుగు సంఘటన అగుపడును. ఈ దేవతాశక్తిని మేల్కొలిపి, గ్రహ సంచారములనే కొలత బద్దలను ఉపయోగించి జ్యోతిషము, ఒక శాస్త్రముగా వెలకొల్పిరి.

ఈ దేవతా నేత్రమును మేల్కొలుపు విధమునే నిష్ఠ(డిసిప్లిన్) అన్నారు. ఇందుకు వలయు శక్తులు మనలోనే ఉన్నవి. నిష్ఠ, సన్యాసము, తపస్సు అవలంబించిన దేవతాశక్తులను బడయవచ్చును. ఉదా: రామకృష్ణ పరమహంస, మొదలగువారు. ఎప్పుడైతే ఈ శక్తులను సాధించగలమో అప్పుడు దేవ మానవ తారతమ్యము నశించును. దీనినే శంకరాచార్యులు అద్వైత సిద్ధాంతములో "అహం బ్రహ్మ"- నేనే దేవుడిని అన్నారు.

మనలో ఒక సామెత ఉన్నది. కామెర్లవాడికి అంతా పచ్చగా కనబడుతుంది అని. అదేవిధముగ లోపము మనలో ఉన్నప్పుడు శాస్త్రమును, మన పెద్దలను అనిలాభమేమిటి. ఫలానా, ఫలానా ఊళ్ళను చూపుతూ దేశపటమును తయారుచేసినట్లే మన పెద్దలు జ్యోతిషగ్రంథములను తయారుచేసినారు. కాని ఈ గ్రంథములను చూచుటకు దేవతానేత్రము అవసరము. దృష్టిలోపముతో గ్రంథములను పరికించి శాస్త్రమును నిందించుట పనికిరాదు.

ప్రస్తుతకాలపు జ్యోతిష్కులలో నిష్ఠ, తపస్సు మొదలగునవి ఏ కోశానా లేవు. బహుశః కొద్ది మందిలో ఉంటవి. అందువలన వారు చెప్పినవి నిజమగును. అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ భార్యకు, లింకన్ మరణ సమాచారము ముందుగ తెలియలేదా! ఇదే దోవలో ఇంకా ముందుకు పోతే దేవతాసందేశము (టెలిపతీ) మొదలగు విషయములగురించి తెలుసుకొనవచ్చును.

వైద్యుడు రోగిని ఉత్సాహపరుచుటకు కబుర్లు చెప్పినట్లే, మన పెద్దలు గ్రహశాంతులు అని చెప్పినారు. వీటి నిజా నిజములు తెలుసుకొనుటకు ఇంకను కృషి (రీసెర్చి) చేయవలసి యున్నది.

ఇంతకు చెప్పవచ్చేదేమిటంటే, చెట్టుక్రింది చిలక జ్యోతిషము విని శాస్త్రదూషణము పనికిరాదు. జ్యోతిష్కుడు దైవాంశసంభూతుడై ఉండాలి. అనగ సదాచార పరాయణుడు కావలెను. సరియైన జననకాల గ్రహకూటం తెలియవలెను. అప్పుడే జ్యోతిషముయొక్క గొప్పతనము తెలియును. ఇది నిజమనుటకు నా స్వానుభవమే ఉదాహరణము.

జి. డి. ప్రసాద్, కోయంబత్తూరు.

వైద్యంతో పోల్చడం ఘోరం

జ్యోతిషం శాస్త్రం అవునా-కాదా? అని చంద్రగారు వ్రాసినదానిమీద పి. గణపతి శాస్త్రిగారి విమర్శకు నక్షత్రకుడుగారు చక్కగా సమాధానం వ్రాశారు.

మన దేశములో వేళ్ళతో పాతుకుపోయిన ఈ "మూఢ" నమ్మకమును ధైర్యంతో ఎదిరించి వ్రాసిన చంద్రగారికి నా జోహార్లు.

జ్యోతిషానికి వైద్యానికి, అనేక విషయాలలో చాలా దగ్గర పోలికలున్నాయని శ్రీ శాస్త్రిగారనుట ఘోరం. ఎందువల్లనంటే వైద్యశాస్త్రాన్ని నమ్మకుని (మత్తు యింజక్షనులు) కత్తితో శరీరమును కోయించుకుంటున్నాము. మనకు గట్టి నమ్మకం బాధపెట్టదని, ప్రమాదించదనీ.

జ్యోతిషంలోని రాబోయే అదృష్టమునో, మారక యోగమునో నమ్మకుని ఇప్పుడున్న కొద్దిఆస్తినిఏవీలునామాగానో వేరువిధంగానో ఏర్పాటు చేసుకోగలమా? శ్రీ శాస్త్రిగారు మాత్రం ధైర్యంగా జ్యోతిషాన్ని నమ్మకుని ఏ పనైనా చేయగలరా ముందుగా?

కాదంబరి వెంకటరత్నం, ముక్తేశ్వరం.

* * *

వైద్యంతో పోలిక సబబే

"జ్యోతిషం నిజమా కాదా" అనే వ్యాసంలో శ్రీ "నక్షత్రకుడు" కొన్ని సందర్భాలలో "పి. గణపతిశాస్త్రిగారిని" వ్యక్తిగతంగా విమర్శించి వ్రాయటం సమంజసంగా లేదని అనుకొంటాను.

"నక్షత్రకుడు" "పొటాసియం సైనైడ్" సేవించటంవల్ల కలిగే ఫలితాన్ని జ్యోతిష శాస్త్రంయొక్క ఫలితంతో పరిపోల్చటం అసందర్భంగా ఉందని అనుకొంటాను.

శ్రీ పి. గణపతిగారు జ్యోతిషశాస్త్రాన్ని వైద్యశాస్త్రంతో పరిపోల్చి వ్రాయటం కొంతమట్టుకు సబబుగానే కన్పడుతుంది. ఎందుకంటే, ఒక్కొక్కప్పుడు మేటివైద్యశిఖామణులుకూడ కొన్ని రోగాలను పూర్తిగా చికిత్స చేయటంలో విఫలురుకావడం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం.

కొన్ని శతాబ్దాలక్రితం మన హిందూ రాజులు, తమ బంధువర్గంలో ఎవరికైనా జబ్బు వచ్చిందంటే, వైద్యశాస్త్రజ్ఞులతో పాటు జ్యోతిష శాస్త్రజ్ఞులనుకూడా పరామర్శించేవారని మనం వినలేదా! దీనిమూలంగా మానవ యత్నం విఫలం కాకుండా ఉండటానికి దైవయత్నంమీదకూడా ఆధారపడేవారని తెలుస్తుంది.

ఇటువంటి సందర్భాలలోనే ఒక ఆంగ్ల వేదాంతి, ఫలితం శూన్యం అయితే శాస్త్రజ్ఞునేకాని శాస్త్రాన్ని నిందించవద్దని అన్నాడు. అందుచేత శాస్త్రం ఎంతమాత్రం అసత్యం కాదు.

అనాదిగా ఆదరింపబడుతున్న ఈజ్యోతిష శాస్త్రం, మన దేశం తురుష్కుల పరిపాలనలో పడినప్పుడు, బాగా క్షీణదశలోకి వచ్చి, దరిమిలా ఆంగ్లేయుల యంత్రయుగంలో కూడా శాస్త్రజ్ఞులకు తగిన ప్రోత్సాహం లేకపోవటంమూలంగా వికసించలేక పోయిందని చెప్పవచ్చు.

వైద్యనాధన్, ఎ. ఆర్., బరంపురం.

* * *

'కన్ను లొట్టపోయింది'

జ్యోతిశ్శాస్త్రం ఎంతవరకు సత్యమో నిరూపిస్తూ ప్రచురిత మవుతున్న వ్యాసములు చాలా బాగున్నవి. "ఈ శాస్త్రం ఎంత నిబ్బరం కలవాడినైనా దుర్బలుణ్ణి చేస్తుం"దను విషయం అక్షరాలా నిజం. దీనికి ఉదాహరణం. మా ఊళ్లో ఒక శాస్త్రులుగారు జ్యోతిషంలో మంచిపేరు సంపాదించారు. ఊళ్లో అందరూ అతనిదగ్గరే జాతకాలు చూపించుకొనేవారు. ఇలాగే మాకు తెలిసిన వాళ్ళబ్బాయి ఒకడు కాలేజీలో చదువుకుంటూ వుండేవాడు. తన భవిష్యత్తు తెలుసుకొనగోరి శాస్త్రులుగారివద్ద జాతకము చూపించుకున్నాడు. ఆయన జాతకము పరిశీలించి మొదట్లో అన్ని శుభాలు చెప్పి, ఆఖరికి ఈ నెలలో నీకు గండంవుంది, కానీ తప్పించుకోగలవు అని చెప్పాడుట.

అది విని ఆ అబ్బాయి ఇంటికి వచ్చాడే గానీ అతడి మనస్సంతా శాస్త్రులుగారు చెప్పిన మాటపైనే వుంది. రోజు రోజుకూ బెంగ ఎక్కువయింది. చదువు సంధ్యలు సన్నగిల్లాయి. అన్నము సహించడములేదు. ఇంతలోనుండి విరేచనాలూ, వాంతులు పట్టుకున్నాయి. తెలివితప్పి పోయేంతవరకు వస్తే అస్పత్రిలో చేర్చారు. గండం గడిచి బాగయ్యాడు. జ్యోతిష్కునిమాట ఎంతవరకూ నిజమో చెప్పలేంగానీ, అబ్బాయినిమాత్రం బెదరగొట్టేశాడు. అందుచేత ఇటువంటి విషయాలు జ్యోతిష్కులు చెప్పకుండా ఉండడమే మంచిదేమో! అందుకనే "గ్రహబలమేమి, శ్రీ రామానుగ్రహబలమే బలము" అన్నాడు మహానుభావుడు త్యాగరాజు.

నిర్మలా చిలుకూర్: హైదరాబాద్.

* * *

వరాహ మిహిరుని గాధ

జ్యోతిషం నిజమా? కాదా? అనటం దేవుడున్నాడా? లేడా అనటమే. దేవుడున్నాడు, లేడు అన్నట్లే 'నిజం, కాదు' అన్న వాదనలు బయల్దేరాయి. వరాహమిహిర విరచితమగు జ్యోతిష శాస్త్ర గ్రంథము ప్రఖ్యాతి గాంచినది. ఆ శాస్త్రము నందితడందెవేసిన చెయ్యి. నిమిషములు, సెకండ్లతో ఫలితములు పొల్లు పోకుండ చెప్పెడివాడు. ఈతని ప్రజ్ఞను తెల్పుగాథ చిన్నప్పుడెప్పుడో చదివిన జ్ఞాపకం. అనగనగా ఒకరాజు. అతనికి లేకలేక ఒక కొడుకు. ఆ కొడుకు భవిష్యత్తు తెలిసికొన రాజుగారు వరాహ మిహిర పండితు నాహ్వానించి, తన పుత్రుని భవితవ్య మెరుక పరుచ ప్రార్థించిరట. అంత ఈ మహాభాగుడు నీ తనయుడు పదిహేనవ సం॥రమున ఫలాన రోజురాత్రి వరాహము చే మృతుడగునని చెప్పాడు. వెంటనే రాజు జలమధ్యంబున, ఒంటి స్తంభపు మేడలో పుత్రుని వుంచి కాపలా పెట్టాడు. కాని ఆ పండితుని మాట వమ్మగునా! మిహిరుడు చెప్పిన సమయమునకే ఆ రాకుమారుడి తలపై వరాహ ధ్వజ స్తంభముకూలి మరణించాడు. (ఆ రాజముద్రయగు వరహాకారము ఆ మేడ పై భాగమున చెక్కారట.) వెంటనేరాజు ఆ పండితుని పాండిత్య ప్రకర్షకు మెచ్చి అతని సన్మానించినాడని కథ. అసలు కథ మాటెలావున్నా జ్యోతిషం నిజమనుటకనేక ప్రమాణాలు గలవు.

ఆరు నూరైనా, నూరు ఆరైనా, ఈ జ్యోతిష శాస్త్రము నిజమనియే నేనూ నమ్ముచున్నాను.

కొప్పుల: హైదరాబాద్.

* * *

"దేవుడు ఉన్నాడా, లేడా?" అంతే ఇదీను

జ్యోతిషం నిజం అవునా, కాదా అనేది కూడా "దేవుడు ఉన్నాడా, లేడా?" "దెయ్యాలు ఉన్నవా, లేవా?" "మంత్ర శాస్త్రం నిజం అవునా, కాదా?" మొదలగు వానివలె ఒక జటిల సమస్య. ఇటువంటి వానికి అనుకూలంగా వాదించటం చాలా క్లిష్టమైన పని. జ్యోతిషాన్ని గురించి శాస్త్రిగారు చాలా సమర్థనీయంగానే వ్రాశారని చెప్పకోవాలి. నక్షత్రకుడు గారు అసలు విషయంకన్నా కేవలంశాస్త్రిగారిని ఏకటానికే ఈ వ్యాసం వ్రాసినట్లున్నది. విజ్ఞాన శాస్త్రంలో భూమి గుండ్రంగా ఉన్నదంటారు శాస్త్రజ్ఞులు. వాళ్ళుమాత్రం చూపించారా? ఏవో కొన్ని ఉదాహరణలు చెప్పి నమ్మమన్నారు. ఇదీ అంతే. బజారులలో పొట్టకూటికై చెప్పే వారిజోస్యం వినిగాని, చిలక జోస్యం లాటివి చూచిగాని ఇలాటి అభిప్రాయం పడితే చాలా పొరపాటు. జ్యోతిష శాస్త్రంలో దిట్టలైన వాళ్ళు దేశంలో ఎంతమంది లేరు? జ్యోతిషం మీద నక్షత్రకుడు గారికి నమ్మకం లేకపోవచ్చు. కాని అది అసలు శాస్త్రం గాదనీ, వట్టి బూటకమనీ అనటంగాని, అనుకోవటంగాని మరీ పొరపాటు.

కి. వి. సుబ్బారావు, నూజవీడు. ★

హరి వంశము

అభిషేకపర్వం—8

ఆనమయంబునన్ విభుడనంతుడు విష్ణుడు చిత్రమూర్తియై
చేసెను మండలభ్రమణశీలపరస్పరబద్ధ బాహుకాం
తానువిలాసమున్, బహువిధస్ఫురితాసన హస్తపాద వి
న్యాసము, రావమున్, గృతవియచ్చర నేత్ర మనోవికాసమున్.

—భాగవతం.

భగవంతుడైన విష్ణువు వేణువును ఒక ప్రత్యేకమైన భంగిమలో నిలబడి పలికిస్తూ వుంటాడని సంప్రదాయజ్ఞులు చెబుతూ వుంటారు. ఆ నిలబడే వైఖరిని నాట్య పరిభాషలో స్థానకం అంటారు. ఆ స్థానకాలలో మోటితం అని ఒకటి వుంది. నందికేశ్వరుడు తన భరతార్ణవంలో ఈ మోటిత స్థానకాన్ని ఇట్లా అభివర్ణించి వున్నాడు. "పాదాగ్రే స్వస్తికా ప్యేతాం గ్రహారాగ్రే నివేశితా, మోటిత స్థానకం ప్రోక్తం స్థానకజ్ఞవిశారదైః". అనగా పాదాగ్రములను స్వస్తికాకారంలో గ్రహారాగ్ర నివేశితంగావుంచి నిలబడటం మోటితం. గ్రహారాగ్ర నివేశనమనగా, పాదములను అలంకారములుగల భాగములను ఒకదానిమీద ఒకటుగా వుంచడము. ఆ వుంచడము స్వస్తికాకారంలోవుంచి నిలబడినపుడు ఆ స్థానకం మోటితం అవుతుంది. ఈ మోటిత స్థానకాన్ని విష్ణువు వేణువును వాయిస్తూ దాని నాట్యంలో పాల్గొనేటప్పుడు ప్రయోగిస్తూ వుండేవాడని నందికేశ్వరుడే తన భరతార్ణవంలో ఉట్టంకించి వున్నారు. "చారీనాట్యే వేణునాదోపరి విష్ణోరు వర్తనే, మోటిత స్థానకం ప్రోక్తం కవిభిః పరికల్పితం". ఇప్పుడు రాసగోష్ఠిలో శ్రీకృష్ణదేవుడు కూడా వర్తిస్త పాదారవిందుడై మోటిత స్థానకంగా నిలబడి వేణువును మ్రోయిస్తున్నాడు. ఆయన అప్పుడు ధరించిన వేణువు మువ్వదిఆరుఅంగుళముల అవధికల్గింది. లోకమోహనంగా ఆయన వేణుగానం చేసాడు. అందు చేతనే కాబోలు, ఆయన వేణువుకు మోహనం అన్న పేరు పుట్టింది.

శాస్త్రవేత్తలు "కృష్ణస్య వంశః షట్ త్రింశో మోహా ఇత్యభిధీయతే" అని వర్ణించారు. ఇప్పుడు సర్వలోక సమ్మోహన కారణమైన ఆ వేణువుపై శ్రీ కృష్ణదేవుడు సర్వ స్వరాలను, సర్వ గ్రామాలను పలికిస్తున్నాడు. వ్యక్త ముక్తాంగుళిలో షడ్జ, మధ్యమ, పంచమ స్వరాలను, కంపమానాంగుళితో ఋషభ, దైవత స్వరాలను, అర్ధ ముక్తాంగుళితో గాంధార, నిషాదాలను అతిలోకగానవేత్తయై పలికిస్తున్నాడు. వేణువునుంచి పుడుతున్న ధ్వనులు తరంగాలు తరంగాలుగా బృందావనంఅంతటా వ్యాపిస్తున్నాయి. సర్వప్రపంచాన్ని ఆక్రమించుకుంటున్నాయి. ద్యావాపృథివ్యంతరంలో మారుమ్రోగుతున్నాయి. ఆనందమే ఆనాదంలో తరంగితమౌతున్నది. శ్రీ కృష్ణదేవుని అంగుళులు వేణువుమీద కదులుతూ వుంటే, ఆ ఒత్తిడికి ఆ వేణువు కంపించి పలుకుతున్నట్లు కన్పిస్తున్నది. ఏ పెదవులు ఆ వేణు ముఖాన్ని ఒత్తుతున్నాయో, ఏ పెదవులనుండి అమృతమయమైన ప్రాణాన్ని శ్రీ కృష్ణదేవుడు ఆ వేణువులోనికి ఊదుతున్నాడో, ఆ పెదవులు పల్లవసభరితములు, మరపాలితవిధులు అయి ఒప్పుతున్నాయి. ఆ పెదవులు ఊదుతున్న గాలిని పోనీకని, ఆ సుషిరం అమృతమయమైన సరస్సులను కలుగుతున్నది. బ్రహ్మాండానికి చెవులు ఆ చెవివుంటే, ఆ చెవులు, ఈ మురళీ నినాదామృతంతో నిండిపోతున్నవి. అరుణ కిరణాలను పోలిన అంగుళ్యగ్రములతో, దేవకీనందనుడు వేణు రంధ్రాలను, మూస్తూ, తెరుస్తూ, ముఖమారుతంచేత ఆ వేణువును నింపుతూ, అందులోంచి లోకసమ్మోహనకారిగీతాలను ఊదిపోస్తున్నాడు. కలువపూవు కన్నులు సాచీసంచితములుగా, అరవిచ్చిన పూవపూవులను పోలిన లేత పెదవులు వేణువును ముద్దుపెట్టుకుంటూ వుండగా, కరాంగుళులను వేగవల్లితంగా సుషిర రంధ్రముల వెంట కదులుతూ పుట్టిస్తున్న మధురధ్వనులు, శ్రీ కృష్ణుని అధరములోని అమృతమును, ముఖమునందలి మందహాసమును కలుపుకొని త్రివేణిగా నదినిపోలి బృందావనంలో ప్రవహిస్తూవుంటే, అప్పటి ధాత్రి అంతా ఆనందంచేత పులకలు తేరి, అతని పాదకమలాన్ని గాఢంగా కౌగలించుకుంటున్నదా అన్న భ్రాంతిని కల్గిస్తున్నది.




పారిత శిఖరం

ఒక్క బృందావనమే కాదు, సకల లోకాలు ఆ నాదాన్ని విని ఉన్మాదం చెందుతున్నవి. వేదాలు ఆ నాదంలో ముఖరితము లవుతున్నవి. వృక్షములు ఆ నాదాన్ని విని, హర్షంతో పులకితములై, వసంతర్తుశోభను సమకూర్చుకుంటున్నవి. పర్వతాలు ఆ నాదాన్ని విని కరిగిపోతున్నవి. మృగములు వివశములవుతూన్నాయి. గోబృందం ఆనందాన్ని పొంది చొక్కిపోతున్నది. ఆభీరులు సంభ్రమభ్రాంతులయి పోతున్నారు. చేష్టలు తక్కి నిశ్చేష్టులయి పోతున్నారు. మునులు నిమీలిత నేత్రులై, లోపలకు చూపులు మలచుకుంటున్నారు. సప్తస్వరాలు అందులో విజృంభిస్తున్నాయి. అప్పుడు ఆ వేణునాదంలో ఓంకారంయొక్క సర్వమైన అర్థము మధురాతిమధురంగా ధ్వనిస్తున్నది.

శ్రీకృష్ణదేవుని వేణువులోనుండి నాదం ఎట్లా వస్తుంటే, నీల అట్లా నాట్యసుందరియై, ఊగిపోతున్నది. శ్రీకృష్ణుడు నిలబడగా అతనిచుట్టూ నిశ్చేష్టలై, నిశ్చేతనలై, గోపికలు నీలమేఘ గర్జితాన్ని విని భయపడిన హంసలవలె ప్రాలివున్నారు. నీల వీరిని ఎవ్వరిని చూడటంలేదు. వారినడుమ ప్రకృతినుండి విడివడిన పురుషుణ్ణి వలె వున్న కృష్ణుణ్ణి చూస్తున్నది. చూస్తూ ఆ కృష్ణుడు మ్రోయిస్తున్న మురళినివలె ఆడుతున్నది. మాయా మానవుడైన శ్రీకృష్ణుడుచేస్తున్న మురళీనినాదం అతని త్రివిక్రమావతారాన్ని వలె భూర్భువస్సువర్లోకాలను ఆక్రమించుకుంటున్నది. అన్ని లోకాలవారు అదృశ్యచారులై ఈ అద్భుతాన్ని చూడ్డానికి తరలివస్తున్నారు. ఆకాశం సర్వదివౌకసుల విమానాలతో సంకులం అయిపోతున్నది. వారు ఔత్సుక్య నిభృతాత్ములై భార్యలతో సహా వేంచేస్తున్నారు. శ్రీకృష్ణదేవుని లీలామానుషమైన దివ్యవిగ్రహాన్ని చూచి ఆనందం చెందుతున్నారు. ఆశ్చర్యం పొందుతున్నారు. ఆ విగ్రహం లోకమోహనంగా వుంది. మధురాకృతులలో మూర్ధాభిషేక యోగ్యమైనదిగా, మధురిమసామ్రాజ్యంగా, జగత్తులో వీక్షాభిరామాకృతిగా, భావనైకకాంతంగా, రమణీయతా పరిణతిగా, శృంగారరస సర్వస్వంగా, నిరవధిక నిశ్శ్రేయస రసంగా, త్రిజగన్మోహనంగా వుంది. అప్పుడు ఆ కృష్ణుణ్ణి చూడగా, దేవతలకే మోహం పుడుతున్నది. ఇక సామాన్యులమాట వేరు చెప్పాలి? యక్షులు, గంధర్వులు, సిద్ధులు, సాధ్యులు, అంతా ఈ అద్భుతాన్ని చూచి విస్మితు లవుతున్నారు. ఆ గానాన్ని విని సమ్మోహితు లౌతున్నారు. వారు వీణలతో, కిన్నరలతో, మురజములతో, దుందుభులతో, బహువిధ వాద్యములతో, ఆకాశస్థితులై, శ్రీ కృష్ణ భగవంతుని దివ్యగానమునకు జంత్రములు పట్టడానికి సన్నద్ధులై పోయినారు. సర్వభువనాలకు ఆనందాన్ని కలిగించేది, సర్వశాస్త్రాలకు లక్ష్యభూతం కాగలిగింది, ఏదో ఇప్పుడు, ఇక్కడ, ఈ యమున ఒడ్డున జరుగుతుందని వారికి ఒకరు చెప్పకుండానే తెలిసిపోతున్నది. వారికి అది తెలిసినంతలో శ్రీ కృష్ణదేవుడు వేణువును శ్రోత్రపాకడలలో పలికిస్తున్నాడు. సర్వఋతువులలోని అందము అప్పుడు అతని ఆ వేణువునుండి నాదరూపంలో వెలువడుతున్నది. నీల సర్వర్తు సౌందర్యాధిదేవతయై, సుందర నాట్యమర్యాదంగా, ఆ గానానికి అభినయంచేత, నర్తనంచేత, రూపకల్పన చేస్తున్నది. గోవిందదేవుడు ముందు వసంతఋతుగానం చేశాడు. ఆ గానం ఉదితం కాగా ఒక్కసారిగా యమునాజల మేదితమైన వనాలన్నీ చిగిర్చాయి. పువ్వులు పూశాయి. తేనెలు ఒలికాయి. మధురమైన మురళీనాదానికి ప్రతి పోకున్న విధాలె గండు తుమ్మెదలు చెల్లరేగాయి. నీల రతీదేవినివలె శ్రీ కృష్ణమన్మథుని ముందు ఆడుతున్నది. అంతలో ఇంకో ఋతువు, అంతలో ఇంకో ఋతువుగా, శ్రీ కృష్ణుని వేణువు సర్వఋతువ్యాఖ్యానం చేస్తున్నది. అన్ని ఋతువులు అప్పుడు బృందావనంలో యౌగపద్యంగా ప్రవేశించినట్లు, అక్కడి వనాలు, ఉద్యానములు, పల్లవిరిశాయి. అన్ని ఋతువులలోని పుష్పాలతో ఆ వనం కిర్మీరితమైపోయింది.

గోపాలదేవుడు తిరిగి శరత్తును వేణువుమీద గానంచేశాడు. ఒక్కసారిగా ఆకాశం తెల్లని మేఘాలతో నిండిపోయింది. ఆకాశచారులైన దేవతలు సామాజికులుకాగా బృందావనస్థ రాసస్థానం





లంగవితంకాగా, ఆమేఘాలు యవనికలై ఒప్పుమిగిలాయి. సర్వజగత్తుయొక్క మనస్సు వికసించినట్లు చంద్రుడు వెన్నెలలు కురిసాడు. నీల జ్యోత్స్నామూర్తియై, కరస్నాట్యభంగీతరంగిత శరీరయై, చెలరేగుతున్నది. ప్రపంచంలో అప్పుడు, అది, శ్రీకృష్ణుడుతప్ప ఇంకెవరులేరు. శ్రీకృష్ణుని మురళీగానంతప్ప, ఇంకో అనుబంధంలేదు. శ్రీ కృష్ణుడు వేణువులో విచిత్రమైన గాలులను ఊది, విచిత్రమైన నాదాలను పలికిస్తూవుంటే, అది పుష్పావచయంచేసింది. శ్రీ కృష్ణుని వేణువు క్రొత్తపోకడలు పోతూవుంటే, అది పుష్పాంజలిపట్టింది. శ్రీ కృష్ణుని వేణువు కలనాదాన్ని చిమ్ముతూవుంటే, అది పుష్పవర్షం కురిసింది. దేవతలు దుందుభులు మ్రోగించారు. వీణలు సరిచేసుకున్నారు. మురజాలను దిద్దుకున్నారు. వారుగూడా పుష్పవర్షం కురిసారు. ఆ పుష్పాలన్నీ మండలాకృతిలో శ్రీ కృష్ణదేవుని చుట్టూ వెన్నెల తునకలనుపోలి కురిసాయి. శ్రీ కృష్ణదేవుని చుట్టూ వ్రాలివున్న గోపికలమీద పడ్డాయి. అవి పడగా, వారికి శ్రీ కృష్ణుడు తమ్ము తన హస్తాలతో తాకుతున్నట్లు వుంది. వారిలో చేష్ట తొలకరించింది. చైతన్యంపుట్టుకు వచ్చింది. ఆపూవులు మండలాకృతిగా ఏర్పడుతూవుంటే, వారుగూడా యంత్రితాత్మలైనట్లు, ఆ పూలతో మండలాకృతిలో నిలుస్తున్నారు. అంతలో శ్రీ కృష్ణుని వేణువు లోకాద్భుతమైన గీతాలను ఆలపించింది. అంతలో గోపికకు గోపికప్రక్కన కృష్ణుడు తానై తోచాడు. గోపికకు గోపికకుమధ్య తానై తోచాడు. ప్రకృతిపురుషులు విశ్వరూపం దాల్చినట్లు, విశ్వరూపందాల్చి మండలాకృతిలో నిల్చినట్లు, రాసమండలం ఏర్పడింది. ఆకాశంలో ఒక్కసారి దేవదుందుభులు, దైవతవీణలూ, దైవమురజములు మ్రోగాయి. ద్యావాపృథివ్యంతరం అంతా శబ్దబ్రహ్మాత్మకమై తేజః మిగిలింది. రాసమండలమధ్యస్థితుడై, నటుడై, దేవకీనందనుడైన శ్రీ కృష్ణదేవుడు వేణువు మ్రోగుతున్నాడు. చుట్టూ ప్రకృతి పురుషులనుపోలి అంగనలతో మధవుడైన శ్రీ కృష్ణుడు రాసబంధవైవిధ్యాలను చూపిస్తున్నాడు. ఏమిథునానికి ఆమిథునంగా ఆ నర్తనం సాగుతున్నది. ఏమిథునానికి ఆ మిథునం ఆ నర్తనంలో మునిగి తేలుతున్నది. ఏమిథునానికి ఆమిథునానికి ఇంకో మిథునం సంగతి పట్టడంలేదు. ఏమిథునానికి ఆమిథునం తాముతప్ప వేరేప్రపంచం లేదనుకుంటున్నది. ఆనందమయకోశంలో రమమాణమవుతున్న బ్రహ్మద్రవ్యాన్నిపోలి వారు రాసమండలకోశంలో రమిస్తున్నారు. భ్రమిస్తున్నారు. రాసమండల మధ్యస్థితుడైవున్న పురుషుడు వారికి కన్పించడంలేదు. కాని పరమపురుషుని అధరచుంబి సుషిరోద్గారి మధుర వ్యాహారానుగుణంగా వారు ఆనందతరంగాలను పోలి, రాసలీలా సముద్రంలో కదులుతున్నారు. ఒక్కటే అయిన బ్రహ్మద్రవ్యం, వివర్తంచెంది బహురూపాలను ధరించి, సదసద్రూపవివిక్తంగా, ప్రకృతి పురుష సమ్మిశ్రణంగా, విశ్వనర్తనం చేస్తున్నట్లు ఆరాసలీల సాగుతున్నది. నీల ఒక్కరుకమాత్రం మండల మధ్యస్థుడైవున్న మూర్తిని చూడగలుగుతున్నది. అది ఏమి చూడగలడం? ఆ మూర్తి కన్పిస్తున్నట్లువుంటుంది; కన్పించదు. అర్థం అవుతున్నట్లు వుంటుంది; అర్థంకాదు. అందుతున్నట్లు వుంటుంది. అందదు. ఈ కృష్ణుడు ఎవరు? నేను ఎవర్తెకను అని నీల తన్నుతాను ప్రశ్నించుకున్నది. అంతలో మండలమధ్యగుడైన కృష్ణుడు మురళిలో క్రొత్తధ్వనులను పూదాడు. ఆధ్వనులు సర్వజీవులలో వ్యాపించివున్న ప్రాణాన్నిపోలి, అమృతమై తన సర్వ అవయవాలలో రసరూపమై ప్రవహిస్తున్నట్లు నీలకుతోచింది. ఆ ధ్వనులువినగా నీలలో క్రొత్తఅర్థాలుఉత్పన్నం అవుతున్నవి. తాను స్త్రీ. ఆ కృష్ణుడు పురుషుడు. ఆ పురుషుడు ఆకాశాన్ని పోలివున్నాడు. మరి తానో ఆ పురుషుణ్ణి చేరేవరకు శూన్యమును అనుకున్నది. నీల అయితే ఆపురుషుణ్ణి చేరడం ఎట్లా? ఆ పురుషుడు ఎవ్వరు? తాను ఎవ్వరు? ఈ ఆలోచనలు నీలకు తెగలేదు. అంతలో మండలమధ్యస్థుడైన పురుషుడు వేణువుకు క్రొత్తరీతులలో పలికించాడు. అప్పటివరకు సాగుతున్న రాసబంధం హఠాత్తుగా మారిపోయింది. ఆ కాలంలో దైవత వాదిత్రములు గూడా హఠాత్తుగా అక్రొత్త పద్ధతులకు అనుకూలమైన మార్గాలను అవలంబించాయి.

రాసమండలం ఇప్పుడు కరకంకణ నిక్వణములవలన, పాద మంజీరసింజతములవలన, విచిత్రలయా సుగుణమైన తుములశబ్దమయం అయిపోయింది. బంగారపురంగును తలదంపులనుపెట్టే గోపీ జనసమూహం నడుమను, శ్రీకృష్ణదేవుడు మరకతమణినిపోలి ప్రకాశిస్తున్నాడు. పాదవిన్యాసములు; భుజముల కదలికలు; మందహాసములు; మందహాసములతోడి భ్రూవిలాసములు; కరసంచాలనములు; కుచములమీది పటములు జారిపడుటలు; గండములమీద కుండలములు ఊగులాడుటలు; ముఖములు స్వేదబిందుగళితములగుటలు; కేశపాశములు వీడుటలు; రశనాగ్రంధులు సడలుటలు; ఒడళ్లు ఎరుగని రీతిలో రాసనర్తనం కొనసాగుతున్నది. మండలస్థితులైన శ్రీ కృష్ణునిమూర్తులు రాసవేగ వశమున నీలమేఘ చక్రాన్నిపోలి కన్పిస్తున్నారు గోపికలు ఆ మేఘాలలో తళుక్కుతే తటిల్లతలనుపోలి శోభిస్తున్నారు. స్వేదతుషారమై, గీతంగర్భయై, ఆ రాసమండలం వర్తు సౌభాగ్యాన్ని వెల్లడిస్తున్నది. కృష్ణునిస్పర్శవలన ఏ గోపికకు ఆ గోపిక ఆనందాన్ని భజిస్తోంది. ఆ ఆనందంతో నృత్యం చేస్తోంది. నానారాగానురంజితకంఠ్యయై ఉప్పొ మిగులుతోంది. నాట్యంచేస్తూ, శ్రీకృష్ణుడు స్వరజాతి గీతాలను ఆలపిస్తున్నాడు. ఏ కృష్ణునితో ఆ గోపిక తానుగూడా ఆ గీతాన్ని ఆలపిస్తున్నది. కృష్ణుడు ఒక్కొక్కడై పాడుతూవుంటే, ఒక్కొక్క గోపిక ధృవాఖ్యతాళ విశేషంతో ఆ పాటకు మెరుగులు దిద్దుతున్నది. శ్రీకృష్ణుడు ఒక్కొక్కడై రాసగేయాన్ని తారతరధ్వనిగా పల్కగా, ఒక్కొక్క గోపిక "కృష్ణా! కృష్ణా!" అంటూ సాధురావం చేస్తున్నది. నృత్యగీతాదులతో శ్రీకృష్ణ సమ్మానితలై గోపికలు అతిప్రీతిని చెందుతున్నారు. రాసపరిశ్రాంతలై కొందరు గోపికలు, తమకు తమకు ప్రక్కగావున్న శ్రీకృష్ణుని బాహువులపై వాడిన మల్లెపూవుల దండలనుపోలి వ్రాలుతున్నారు. అట్లాపోలి వ్రాలినవారు శ్రీకృష్ణ శరీర సౌరభాన్ని ఆస్వాదించి, హృష్టరోమాంచితలై, అతణ్ణి చుంబిస్తున్నారు. కొందరు నాట్యంచేస్తూ, కదులుతూవున్న కుండలాల కాంతులు గండములమీద వ్యాపించగా, శ్రీకృష్ణుని గండస్థలంపై తమ గండస్థలాలను చేర్చి, తాంబూలచర్వితాన్ని గ్రహిస్తున్నారు. కొందరు నృత్యంచేస్తూనే వున్నారు. కొందరు పాడుతూనేవున్నారు. కొందరు కాళ్ళ అందియలు ఘలంఘలలుగా మ్రోగుతున్నారు. శ్రీకృష్ణ హస్తాబ్జస్పర్శచేత తాపాన్నివీగి పరమశివమైన శాంతిని పొందుతున్నారు. ఏకాంతవల్లభుడైన శ్రీకృష్ణదేవుడు, ఎవరికి వారే తమకు లభించాడని ఆనందాన్ని భజిస్తున్నారు. తమ పల్లవహస్తములతో అతనికంఠాన్ని చుట్టుతున్నారు. బాహువులతో చుట్టి పాడుతూ నాట్యం చేస్తున్నారు. ఈ రాసక్రీడనుచూచి ఆకాశస్థులైన గంధర్వ కిన్నరాది

దైవత స్త్రీ పురుషులు దిగ్భ్రాంతి చెందుతున్నారు. చెవులలోని ఉత్పలములు కదలాడగా చెదరిన ముంగురులు ముఖములకు అలంకారములు కాగా, కపోలములు ఘర్మజల స్నిగ్ధములుగా, ముఖములు శోభిస్తూ, గోపికలు రాస సంభ్రమంలో మునిగిపోగా, వారితో పాటు బహుమూర్తియై ఒప్పుతున్న శ్రీ కృష్ణదేవుడుగూడా నృత్యంచేస్తున్నాడు. అప్పుడు వారి వలయ నూపురఘోషములే వాదిత్రము లవుతున్నాయి. నర్తనవ్యాపారంలో పాదభేదములు, శిరోభేదములు, దృష్టిభేదములు ప్రదర్శితము లవుతున్నాయి. నర్తనవ్యాపారంలో హస్తములు వివిధముద్రలకు ఒంగుతున్నాయి. మండలమధ్యగుడైన దేవకీనందనుడు వేణువును మ్రోయిస్తూనే వున్నాడు. మండలస్థితులైన కృష్ణుని మూర్తులు గోపికలతో కూడి రాసనృత్యం సాగిస్తూనే వున్నారు. మండలస్థులైన కృష్ణుని మూర్తులు ఒక్కసారి ఉత్క్షిప్తబాహుశిఖరంగా, మగ్నగ్రీవంగా శిరోభేదాన్ని ప్రకటించి, విలాసాన్ని, లాలిత్యాన్ని, గర్వాన్ని, బిబ్బోకాన్ని, కిలికించితాన్ని, మోట్టాయితాన్ని, కుట్టమితాన్ని, మానాన్ని, స్తంభాన్ని గోపికలలో రేకెల్పుతున్నారు. ఏమూర్తికి ఆమూర్తి తనకు ఎదురుగావున్న గోపికను కౌగలించుకొనగా, ఆగోపిక విలాసగమనాదికంగా లలితనాట్యమర్యాదలు పోతున్నది. ఏ గోపికకు ఆగోపిక కృష్ణుడు తనకే చిక్కాడని ఇష్టలాభంచేత, జాతగర్వ, అనాదర చేతున్నది. ఏ గోపికకు ఆగోపిక తనకు కృష్ణుడు చిక్కాడని హర్షాన్ని పొందుతూ, ఆనంద బాష్పాలు కురుస్తూ, అవిరళ హాసమాధుర్యాన్ని వెల్లడిస్తూ, శ్రీ కృష్ణుని చేయిలో చేయిగా, పాదంలో పాదంగా, శరీరంలో శరీరంగా నాట్యంచేస్తున్నది. ఏ గోపికకు ఆగోపిక ప్రియుని కథలు తలచుకుంటూ, ప్రియుణ్ణిచూస్తూ తన్మయాత్మ అవుతున్నది. ఏ మూర్తికి ఆమూర్తి ఏగోపికను ఆగోపికను బిగ్గ కౌగలించి, కచాకర్షణము, స్తనమర్దనము, దంతక్షతము, అధరపీడనము చేయగా, ఏ గోపికకు ఆ గోపిక తాను బాధనటించి దుఃఖ విడంబనాన్ని ప్రకటిస్తున్నది. ఏ గోపికకు ఆగోపిక శ్రీ కృష్ణదేవునితో నర్మకలహాన్ని ఆడినదిపోలె ప్రణయసంభవమైన రోషాన్ని ప్రకటిస్తున్నది. ఏ గోపికకు ఆ గోపిక నవోఢా ప్రియసంగమావస్థను నటిస్తూ, స్తంభాన్ని భజించి, నిష్క్రియ అవున్నది.

అంతలో మండలమధ్యగుడైన దేవకీనందనుని వేణువు వేయివీణెలు మ్రోగినట్లు పల్కింది. వేయి మురజములు మోగినట్లు మోగింది. వేయిదుందుభులుగా చెలరేగింది. ఆకాశమునందలి దైవజంత్రములు తమజంత్రములను ఆ వేణువుకు అనుగుణంగా మలచి మ్రోయించారు. రాసనర్తనం క్రొత్త సవురులు ఒలికింది. మండలమధ్యగుడు వేయి శంఖాలు తన వేణువులో ముఖరితం అయ్యేట్లు చేశాడు. మండలస్థులైన శ్రీ కృష్ణుని మూర్తులు గోపికలతో సహా బ్రహ్మస్థానకంలో నిలబడి, ఒకపాదాన్ని సమస్థితిలో వుంచి, ఇతరమైన పాదాన్ని జానువిద్ధం చేసి, ఆ జానుసంధిసంచారంగా పాదాన్ని కదిపి, తర్జని, అంగుష్ఠములు ఒండొంటిని తాకునట్లుగా, శేషాంగుళీ ప్రసారముచేత సందంశహస్తాన్ని పట్టి, అంతలో సర్వాంగుళులను విరళముచేసి, అరచేతివైపునకు ఆ అంగుళులను వంచి, ఆ వ్రేళ్లను కనిష్ఠాంగుళితో మొదలుగా కదలుస్తూ, హస్తాన్ని పద్మాకృతిలో అనుసంధించి, అలపల్లవహస్తాన్ని నిరూపించి, అంతటితో ఆగక, దాన్ని రేచితంచేసి, శిరోభ్రాంతంగా, పార్శ్వప్రసారితంగా, శంఖాఖ్యకరణం ఆచరించి, అంతలో హస్తములను జానుయుగయుతంగాచేసి, కన్నులు పరతోర్ధ్వపుటముగా, సాస్రముగా, శోకమంథర తారకంగా, నాసాగ్రనివిష్టంగామలచి, కరుణాదృష్టిని ప్రకటించి, సవ్యాపసవ్యచరణములను అంచితస్వస్తికీకృతంగా, జానుదేశం ప్రచలితంగా, వక్త్రిబంధంగా పాదసంచారముచేసి, శాంతిమండల మర్యాదంగా, బహువిధకరణములతోడి అంగహారవిలసనంగా, పరస్పర చుంబనములుగా, పరస్పరగుణానువర్తనంగా, శంఖనామక రాసబంధాలను పూనిక వహించారు. అంతలో పద్మకనామక రాసబంధానికి దిగి, నాల్గుపంక్తులుగా ఒదిగి, ద్వితీయపంక్తి ప్రథమ పంక్తిగా, ప్రథమపంక్తి ద్వితీయ పంక్తిగా కదిలి, ఆ ద్వితీయపంక్తి తృతీయమునకు, తృతీయము చతుర్థమునకు, చతుర్థము ద్వితీయమునకు కదులుతూ మండల సంచారములు చేశారు. తిరిగి సక్రమంగా తృతీయపంక్తి ఆద్యపంక్తికి, ఆది ద్వితీయం స్వస్థానానికి, ఆద్యపంక్తి తృతీయ పంక్తికి కదులుతూ వుండగా, చతుర్థ పంక్తి చక్రభ్రమణ సంచారంగా తిరిగారు. తిరుగుతూ తిరుగుతూ చతుర్థ పంక్తి ఆద్యస్థానాన్ని చేరింది. ఇట్లా ఒకపంక్తి తర్వాత ఒకపంక్తిగా స్థానాలు మార్చుకుంటూ, కలుపుకుంటూ, ఒండొరులు కలిసి, ఒండొరులు కలియక, రాసమండలంలో చరిస్తూ, పద్మబంధనం ఆచరించారు. అంతలో నలుగురు నలుగురుగా కూడి చతురస్ర మండలాలుగా ఏర్పడి, పంక్తిరూపంలో చారువిభ్రమంగా చతురస్ర భ్రమరక బంధంలో సంచరించారు. అంతలో చతుర్ముఖ బంధంగా ఒదిగిపోయారు. కరణచతుష్కముగా రెండు రెండు పంక్తులుగా కొందరు ఏర్పడి మిగిలిన అందరు ఇద్దరు ఇద్దరుగా మండలాకారంగా కోణములలో తిరుగుతూ, భ్రమరమండల సంచారంగా, ప్రతియుగ్మ ప్రచారంచేస్తూ, యుగ్మాంతర క్రమంగా చతుర్ముఖ బంధాన్ని ఆచరించారు. అంతలో నాగబంధ నృత్త విశేషాలకు దిగారు. తృతీయపంక్తిలో వున్న వారు ద్వితీయస్థానాన్ని ఆశ్రయించారు. ద్వితీయ స్థానంలో వున్నవారు ప్రథమస్థానాన్ని చేరుకున్నారు. ఆ ప్రథమ స్థానంలోనివారు క్రమంగా స్థానచతుష్టయాన్ని పొందారు. చతుష్కస్థానంలోని వారు ద్వితీయ స్థానంలోనికి కదిలారు. అంతలో తృతీయ పంక్తి తృతీయస్థానంలోకి వచ్చివేసింది. ఇట్లా నృత్తగతిలో నృత్తబంధ మర్యాదంగా శ్రీ కృష్ణభుజంగము మూర్తులతో కలిసి గోపికలు భుజంగీ సామ్యంగా సంచరించారు. ఇట్లా రాసం నాట్యశాస్త్ర లక్ష్యభూతంగా కొనసాగిపోతున్నది. గోపాలదేవుడు బహుమూర్తియై గోపికలతో కూడి విశేష రాసబంధములకు పూనిక వహించి, ఏకపాద, సమపాద, వినివర్తిత, గతాగత, వలిత, వైశాఖమండల త్రిభంగిప్రముఖములైన స్థానకములలో నిలుస్తూ; కాళ్ల అందియలయందలి బంగారపు మువ్వలయొక్క మువ్వంపుధ్వనులు పదలలోని ప్రారంభితంగా ఘటిత, మర్దిత, పార్శ్వగప్రముఖములైన పాదకర్మభేదములుచేస్తూ; సమపాద, శకటాస్య, మత్తల్లి ప్రముఖములైన పాదచారి విశేషములను చూపిస్తూ; అపక్రాంత, డోలా, సూచిప్రముఖములైన వ్యోమచారి విశేషములను ప్రకటిస్తూ; కల్పవృక్షముల కొమ్మలను పోలిన, దిక్కులను వహిస్తున్న పినుగుల తొండములకు సహోదరములయినవి, త్రిలోకీరక్షణకరములయినవి, అయిన కరములయందలి రత్నములు పొదిగిన ముద్రికలయొక్క అందములైన కాంతులు ధూమ్యాకారముల మధ్యతోడుచుండగా, అర్ధచంద్ర, కర్తరీముఖ, కపిత్థ, కటకాముఖ, సూచీముఖ, పద్మకోశ, పతాకప్రముఖములైన, స్వస్వభావ సూచకములైన, నానావిధ కరభావములను ఆచరిస్తూ; నడుమునకు కట్టుకున్న బంగారపు రంగుచే లాంచలములు విదజల్లుతున్న కాంతి సమూహములు నిశాంగనల ముఖములకు సాంద్రాలేప ముద్రాలంకారము అవుతూవుండగా, అస్కందిత, భ్రమర, శకటాస్యప్రముఖములైన జానుమండల భేదములను; అలాత, దండలాత, లలిత, విచిత్రప్రముఖము అయిన దివ్య మండలభేదములను ఒనరుస్తూ; అంతలో ఏక పాదంమీద భూమిపై నిలిచి, మరియొకపాదాన్ని తలదాకా తీసుకొనిగా ఉత్క్షిప్తము చేసి, వ్యావర్తంగా భ్రమరవిశేషంలో నిలబడి, మరియు ఇతరములయిన ప్రముఖ భ్రమరములలో నిలుస్తూ; బహువిధ కరణములను ఆచరిస్తూ, బహువిధకరణ సంయోజనంచేత శృంగార రస భూయిష్ఠమైన లలితాంగ హారములను, వీర రసద్యోతకములైన విక్రమాంగ హారములను; కరుణరస ప్రధానములయిన కారుణికాంగ హారములను; అద్భుతరస ప్రదర్శకములయిన విచిత్రాంగ హారములను; హాస్యరససంవర్ధితములయిన వికలాంగ హారములను; భయానకరస


హరివంశము

శోకరసము అయిన భిన్నాంగహారములను; భీభత్స రసోత్పాదితము అయిన వికృతాంగ హారములను; శాంతరస వివర్ధమానము లయిన శాంతజాంగహారములను ప్రదర్శిస్తూ; శ్రీకృష్ణ భగవంతుడు గోపికల తోడి నాట్యగోష్ఠిని సర్వలోక మనోహరంగా ఆచరిస్తున్నాడు.

నీలకు ఇది అంతా పరమ అద్భుతంగా వుంది. కాని దానికి ఈ అద్భుతంకన్నా అద్భుతం, మండలం మధ్యగుడైవున్న శ్రీకృష్ణ దేవుని మూర్తి—ఆ మూర్తిని మూర్తి అనడానికి వీలులేకుండా వుంది. ఆ మూర్తి ఎవ్వరినీ చూడటంలేదు. ఎవ్వరిని చూస్తున్నదో తెలియడం లేదు. నీల ముందు తనవంక చూస్తున్నట్లు భావించింది. తర్వాత అది నిజం కాదని తెలిసింది. మండల స్థితులైన కృష్ణుని మూర్తులలో ఆనందం భజించడం వుంది. మండలమధ్యగుడైన మూర్తిలో అదిగూడా లేదు. ఆ మూర్తి చూపునకు విషయము కాక దృక్స్వరూపమును; శ్రోత్రమునకు విషయము కాక శ్రుతి స్వరూపమును; మనస్సునకు విషయము కాక తలంచునదియును; బుద్ధికి విషయముకాక విజ్ఞాతృ స్వరూపముగా వుంది. మరి మండలస్థితమైన బహుమూర్తి, పురుషుడు ప్రియమైన స్త్రీలో కూడుకొని ఏకాకృతి కలవాడై సుఖించుచున్నప్పుడు, తన్నును, ఇతరమును తెలిసికొనని యట్లు, బాహ్యాంతరములు తెలియనిదై, ఏమియులేక, ఒకటిగావుంది. ఇందులో ఏది తనకు ఇష్టమో, ఏది అనిష్టమో నీల తెలుసుకోలేక పోతున్నది. అప్పుడు దానిలో జాగ్రత, స్వప్నము, సుషుప్తి, తురీయము అనెడి అవస్థలు నిర్వచరానివై, ఉద్ధతమే అయిన శ్రీకృష్ణదేవుని వేణుగాన క్రమానుగంగా విచిత్ర రాసక్రీడను సలుపుతున్నాయి. మండల మధ్యగుడైన దేవకీ నందనుని వేణు నినదాన్ని బట్టి ఇంతలో జాగ్రదవస్థలో నున్నది, అంతలో జాగ్రద్వాసనారూపమైన స్వప్నదేహాన్ని పొందుతున్నది. ఇంతలో స్వప్నావస్థను పోలినఅవస్థలో నున్నది, అంతలో అంతఃకరణ ప్రవృత్తిని ఆశ్రయించివున్న జాగ్రద్వాసనతో పుట్టిన సమస్త భావనలను ఆస్వప్నమునందు చూస్తూ, స్వప్నదేహమునందు గల పరిశుద్ధమగు ఇంద్రియమాత్రమును తీసికొని మరల జాగరిత స్థానాన్ని అవలంబిస్తున్నది. తిరిగి జాగరిత స్థానాన్నుంచి కదిలి స్వప్నావస్థను పొందుతున్నది. అంతలో స్వప్నావస్థనుంచి సుషుప్తి లోనికి కదులుతున్నది. అప్పుడు దాని కంఠమునందు ఏదో కదిలినట్లయింది. స్వప్నావస్థలో తనలోనున్న శక్తి ఏదో, సూక్ష్మమైన ప్రాణముచే ధరించబడినదై సుషుప్తి స్థానాన్ని చేరుకుంటున్నది. ఆ సుషుప్తిస్థానంలో ఏకరూపమైన సుఖాన్ని పొందుతూ, ఇతరాన్ని తెలిసికోకుండావున్నట్లు ఆ శక్తి స్వయంజ్యోతియై, ఆనంద రూపమై, బాహ్యమునందలి ఏ వస్తువుతోను సంబంధంలేక, మాతా పితృప్రియబంధు సంగంలేక, శుభాశుభకర్మలను అతిక్రమించినదైనట్లు, కర్మాంగ భూతులయిన దేవతలులేనట్లు, కర్మసంబంధజము లైన లోకములులేనట్లు, కర్మ ప్రతిపాదకములైన వేదములులేనట్లు, అపహత పాప్మమై, సర్వమైన కోరికలను అతిక్రమించినదై వెలుగుతున్నది. ఇంతవరకు తెలిసిన ఆ తర్వాత దానికి ఏమీ తెలియలేదు. తెలియడానికి అక్కడ ఏమీలేదు. అంతా తానే అయినట్లు అది భావిస్తున్నది. తానే కృష్ణుడనని, గోపికలందరూ తానేనని, సర్వజగత్తులు, ఆజగత్తులయందలి జీవరాసులు తానేనని భావిస్తున్నది. అక్కడ తనకు రూపంలేదు. తాను నీల కాదు. తనకు అక్కడ నామంలేదు. ధర్మంలేదు. అధర్మంలేదు. కార్యంలేదు. అకార్యంలేదు. సంగంలేదు. బంధనంలేదు. అతి సమస్త, కార్యధర్మాతీతమై, చక్షురాదీంద్రియ గోచరము కానిదై, గ్రహింపబడనిదై, శిథిలము కానిదై, సంగతులులేనిదై, బంధములులేనిదై, నశించనిదై అనుభవము మాత్రముచేతనే ఎరుగదగినదై ఒప్పుతున్నది. అంతలో దేవకీనందనుని వేణువు విచిత్రమైనధ్వనులను చేసింది. నీల హఠాత్తుగా మేలుకొన్నది. ఇది మెలకువనూ, నిద్రయూ అనుకొన్నది నీల. అంతలో వేణువు తిరిగి విచిత్రమైన ధ్వనులు చేసింది. ఇప్పుడు నీలకు తాను అనుభవించిన అవస్థలన్నీ, రంజితములయిన వస్త్రములమీద చిత్రవిచిత్ర వర్ణములను పోలి ఘట్టితములై మిగిలాయి. ఏది ఏదియో నిర్వచించరాని స్థితి ఏర్పడింది. ఇప్పుడు కన్నుల యెదుట తనకు రాస మండలం కన్పిస్తున్నది. రాసమండల మధ్యగుడైన విభుడు, అనంతుడు, దేవకీనందనుడైన కృష్ణుడు కన్పిస్తున్నాడు. మండల స్థితుడైన బహుమూర్తి గోపికలకౌగిళ్ళకు ఒంగుతున్నాడు. తానై వారిని కౌగలించుకుంటున్నాడు. చేతులలో చేతులుగా వారిని పట్టుకుంటున్నాడు. వారి స్నిగ్ధేక్షణములకు, ఉద్దామ విలాసములకు, ఉదారహాసములకు, ప్రతివీక్షణముచేత, ప్రతివిలాసము చేత, ప్రతిహాసము చేత, ప్రత్యుత్తరం ఇస్తున్నాడు. నీల అనుకున్నది: "స్వప్రతిబింబాన్ని చూచి ఆడుకుంటున్న అర్భకుణ్ణి పోలి భగవంతుడు తనతో తాను రమిస్తున్నాడు." అనుకొని మండలమధ్యగుడైన తన దేవుణ్ణి చూచుకొన్నది. ఆ మూర్తి తనకు ఇప్పుడు కన్పించడం లేదు. వేణువు మాత్రం వినిపిస్తున్నది. ఎక్కడి నుండి వినిపిస్తున్నది? అన్ని దిక్కుల నుండి వినిపిస్తున్నది. చేతనా చేతనములైన అన్ని ద్రవ్యముల నుండి వినిపిస్తున్నది. తనలో తనకు వినిపిస్తున్నది. ఇక్కడ వినిపిస్తున్నది, ఇక్కడ వినిపించడములేదు అని లేదు. ఎక్కడ నుండిపడితే అక్కడినుండి వినిపిస్తున్నది. నీల తానే కృష్ణుడ ననుకొన్నది. అనుకున్నంతలో దానిలో విచిత్రమైన కదలిక కల్గింది. నీల తాను వున్నచోటునుండి కదిలింది. రాసమండలాన్ని

చిల్పుకుంటూ పోయి, మండల మధ్యంలో నిలబడింది. కృష్ణునికి కా[illegible] తాను గూడా నృత్య ప్రపాదారవిందయై, మాటిమాటికి [illegible], వేణువు ప[illegible] హస్తములను సారించి, శరద్భృతుగానం చేసింది. అంతటా ఏకమై విన్పిస్తున్న దేవకీనందనుని వేణువులో దాని కలకంఠధ్వని ఏకతను భజించింది. ఇది చూచి ఆకాశగులైన ఖేచరులు దిగ్భ్రాంతి చెందారు. మండలమధ్యగులయిన స్త్రీ పురుష ద్వయంలో ఎవరు స్త్రీయో, ఎవరు పురుషుడో నిర్ధారించరానిదై పోయింది. వారి హృదయములలోని చిదాకాశములలో ఇంద్రుడును, ఇంద్రాణియును గమిస్తున్నట్లు దేవయానులు ఒకవిచిత్రమైన అనుభూతిని పొందారు.

ఇది జరిగినంతలో రాసమండలంలో ఇంకా విచిత్రాలు పుట్టాయి. శ్రీకృష్ణుని మూర్తియొక్క అంగసంగముచేత ఏ గోపికకు ఆ గోపికలో, ప్రకృష్టమైన ఉత్పత్తి జనించుకువస్తున్నది. ఇంద్రియములు అవశములై, అకులము లవుతున్నాయి. పోకముడులు జారుతున్నవి. మాల్యాభరణములువిస్రస్తములవుతున్నవి. వారుయథాపూర్వముగా వాటిని సర్దుకోగా అసమర్థు లవుతున్నారు. ఆకాశసులయిన ఖేచరులు, ఖేచరస్త్రీలు శ్రీకృష్ణుని ఈవిక్రీడితాన్ని చూచి ముహ్యమానులయిపోయినారు. ఆకాశంలో చంద్రుడుగూడా చైతన్యాన్ని పొంది, కౌమార్తితుడై, నక్షత్రగణాలతో రాసలీలావిహారిత విహారములను పూనికవహించాడు. క్రింద శ్రీకృష్ణచంద్రముడు ఆత్మారాముడై గోపీనక్షత్రగణాలలో మన్మథ మన్మథుడై రమించాడు. పదములు వీగియాడగా, జెరునవ్వులు నివ్వటిల్లగా, హారములు సుడివడగా, మేఖలలు వదలగా, చూడ్కి మెరుంగులు పర్వగా, ఘర్మములు పొడమగా, కురులు చలింపగా, శ్రుతిభూషణములు మెరయగా, గోపికలు కృష్ణులై, మేఘములలో తటిల్లతలనుబోలి మెల్లగా ఆడారు; చెల్లరేగి పాడారు. ఆ గోపికలు కళంకములేని చంద్రుణ్ణిపోనిముఖాలుకలవాళ్లు. వారు. ఇప్పుడు పంకజలోచనుడైన శ్రీకృష్ణదేవునితోకలిసి, నూపురములుకింకిణులుగా కంకణములు ప్రోతగా ఆనంద రతిమాధుర్యాలను మారగొన్నారు. బృందావనవీథిలో శ్రీకృష్ణదేవుడు బహువిధగా రతియై రాసక్రీడ జలుపుతూవుంటే, అంబరవీథిలో దేవతాపురుషులు భార్యలతోసహా విమానాలలో నిక్కిన చూపులుగా నొక్కిపోయినారు. రామానుజుడు గోపికారామలతో రాసక్రీడలు ఆడుతూవుంటే, వియచ్చరరాములు ఆ ఆటలుచూచి, మనస్సులు రాగిల్లి, మనోరాముల మీద మూర్ఛలుక్రమ్మగా పడ్డారు. యమునసంగతి చెప్పనే అక్కరలేదు. అదిఉత్తుంగతరంగహస్తాలుగా లేచి, రసమూర్తియై, కహ్లారనేత్రములతో, లోకాద్భుతకారిరాసాన్ని చూచి, చూచి నిల్వలేక, నిల్చి చూడలేక, ఆత్మాధినాథుడైన సముద్రదేవుని ముఖమై, శ్రీకృష్ణదేవుని రాసక్రీడా వైదగ్ధ్యాన్ని గానంచేసుకుంటూ నిరంతద్రవమూర్తియై ప్రవహించిపోయింది. యమునా కంకణములయందు చరించిన గాలిమాత్రం, వనజపుష్పామోదసంచారియై, రమణీఘర్మనివారియై, మదవతీశ్రమోత్తారియై, ప్రమదా మానస నవ్యభవ్యసుఖసంపత్కారియై, కమలాక్షుడైన శ్రీకృష్ణదేవుడు అలరగా, కళ్యాణభావంతో మందంగా, మృదువుగా, హాయిగా వీచింది. అంతకంటే మందంగా, అంతకంటే సుఖంగా, అంతకంటే మృదువుగా, అంతకంటే హాయిగా దేవకీనందనుని వేణువు మొరసింది. అంతే మందంగా, అంతే సుఖంగా, అంతే మృదువుగా, అంతే హాయిగా, కుంభకనందనరైన నీలపాట వేణువుతో లయ ఒలసివిన్పించింది. తమతో కూడిమాడి, తమతో కలిసిమెలసి, శ్రీకృష్ణదేవుడు ఆడినందుకు, పాడినందుకు గోపికలు ఆనందాన్ని పొందారు. ఇది తమ పూర్వజన్మ సుకృత పరిపాకంవల్ల లభించిన ఆనందంగా భావించి, ఆ పూర్వపు పుణ్యములను పొగడుకున్నారు. వారు రాసశ్రాంతలు కావడంగమనించి పరమ కారుణికుడై కృష్ణుడు, వారి అంగాలను సుఖావహంగా సంస్పర్శించాడు. స్ఫురత్ కనక కుండలకుంతల త్విషద్గండశ్రీయైన సాధుని ముఖమును సుధితహాసములచేత, మృదుహ్రీ రమ్యమైన నిరీక్షణములచేత గోపికలు పూజించారు. ఆ కృష్ణుని కరరుహస్పర్శవలన కలిగిన తాపోపశమని వల్ల నితనంచేత సేదతీరారు. సేదతీరినవిధంగా దేవకీనందనుని వేణువు మ్రోగింది. సానుక్రోశపదంగా నీలకంఠం విన్పించింది. గోపికలు కృష్ణులై మండలమధ్యమును దర్శించారు. అక్కడ వారికి నీల కన్పించింది. శ్రీ కృష్ణుడు, వేణునాదరసికుడు, కన్పించాడు. "ఓహో !" అన్నట్లు వారు తలలువూచారు. ప్రక్కకు తిరిగి చూచుకున్నారు. ఎవరికి ప్రక్కన వారికి శ్రీ కృష్ణుడు కన్పించలేదు. తిరిగి మండల మధ్యమును చూచారు. అక్కడ కృష్ణుడు కన్పించాడు. కృష్ణుని వేణువునుబోలి నీల కన్పించింది. ★



చిత్రకారుడు: శ్రీ జె. సత్యనారాయణ.

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

22-6-60 బుధవారం మొదలు

28-6-60 మంగళవారం వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైనసమయం. తీరుబాటులేని కార్యక్రమాలు, ఇతరుల బాధ్యతలుపైన వేసుకోవలసిన అవసరం కలుగుతుంది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా లేకపోయినా పట్టుదలతో పనులు జరుపుకోనగలుగుతారు. బంధువుల నిమిత్తం ఖర్చులు పెరిగే అవకాశాలున్నవి. దూరప్రయాణం చేస్తారు. డబ్బుకు సంబంధించిన కలహ ప్రసంగాలు వచ్చి మనస్సుకు చికాకు కలుగుతుంది. మీతో నమ్మకంగా తిరుగుతూ మీకు అపకారం చేయటానికి ప్రయత్నించే మనుష్యులు ఉంటారు. జాగ్రత్త. 26, 27 లలో మిత్రలాభం, గౌరవప్రాప్తి.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.)

ముందు ఏమిచేయాలో తోచదు. స్నేహితులవల్ల సంతృప్తికరంగా ఉండదు. సంబంధంలేని బాధ్యతలు మాత్రం పెరుగుతవి. ఆదాయంబాగానే ఉంటుంది. విలరణలేని ఖర్చులకి చివరకు ఆందోళనపడుతూ ఉంటారు. ప్రయాణాలుచేయవలసి వస్తుంది. అధికంగా డబ్బు పెట్టుబడి పెట్టవలసిన కార్యభారాన్ని తగ్గించుకోనటం మంచిది. కుటుంబంలో అశాంతి సూచనలు కనుపించి వెంటనే ప్రశాంతత ఏర్పడుతుంది. ఉద్యోగ కార్యాలు నెరవేరుతవి. వారం రెండవభాగంలో శుభవార్తలు తెలుస్తవి. వృత్తిలో అభివృద్ధి కనిపిస్తుంది. 22,23 లలో సాహస కార్యాలు, మిత్రులవల్ల చికాకు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

చురుకుగా ముందుకుపోయే అవకాశాలు కనుపిస్తవి. ధైర్యంతో వినియోగించుకోనటం అవసరం. సంఘంలో గౌరవం లభిస్తుంది. మీ ఆలోచనలు, పనులు మీ పోటీ వారి కష్టంతో పాన్ని కలిగిస్తవి. కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగా ఉండదు. వృత్తికి సంబంధించిన విషయాలలో మీ ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చుకోగలుగుతారు. బంధువుల వద్దనుంచి ఎదురుచూస్తున్న వార్తలు సంతృప్తికరంగా కనుపించవు. వారం రెండవ భాగంలో అజాగ్రత్తవల్ల ముఖ్యమైన వస్తువులుగాని, డబ్బుగాని పోయే అవకాశాలున్నవి. అనవసరమని ఇంతకుముందు అనుకున్న పనులలోనే తిరిగి ప్రవేశించవలసి వస్తుంది. 24,25 ఆత్మీయులతో భేదాభిప్రాయాలు, వృధా ఖర్చులు. తప్పట.

* * *

కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతం మీపట్టుదల, ధైర్యమువల్ల మాత్రమే సంఘంలో మీస్థానాన్ని కాపాడుకోగలుగుతారు. మీవల్ల ఏమాత్రం పొరపాటువచ్చినా మిమ్మలను రచ్చకు లాగటానికి ప్రయత్నించే మనుష్యులుంటారు. జాగ్రత్తగా ఉండవలసిన సమయం. కుటుంబంలో ఖర్చులు పెరిగినా సుఖసంతోషాలు బాగుంటవి. మిత్రులవల్ల సహాయం లభిస్తుంది. ఇతరులవద్దనుంచి రావలసిన డబ్బునిమిత్తం ప్రస్తుతం ఎదురుచూడవద్దు. ఆదాయం పెరుగుతుంది. కొన్ని సమయాలలో మీ ప్రయత్నాలు ప్రతికూలించేటట్లు కనిపించి నా కంగారుపడవద్దు, ప్రయాణ సూచనలు కనుపిస్తవి. తలవనితలంపుగా ఆప్తమిత్రులతో ఎడబాటు కలుగుతుంది. 24, 25 లలో ఆందోళన, ముఖ్యమైన పనులయందు అశ్రద్ధ, బంధువిరోధం.

> మేషంలో అంగారకుడు, మిథునంలో సూర్య శుక్రులు, కర్కాటకంలో బుధుడు, సింహంలో రాహువు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కేతువు, వృషభ మిథున కర్కాటక సింహాలలో చంద్రుడు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అదృష్టం కలిసివస్తుంది. ఇంతకుముందుజరుగక విరమించుకున్న పనులు కూడివస్తవి. ధనాదాయం పెరుగుతుంది. మీసాహసంతో ఎదటివారిని హడలగొట్టి మీఅంతస్తు రాకుండా కాపాడుకోగలుగుతారు. సంఘంలో పలుకుబడి బాగా పెరుగుతుంది. కొన్ని సందర్భాలలో ధనం విశేషంగా ఖర్చుచేయవలసివస్తుంది. కోర్టు కచేరీలలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది. స్వంతవృత్తి ఉద్యోగాలలో పోటీవారివల్ల ప్రత్యక్షమైన అపకారం జరుగదు. కాని అసంతృప్తితో కూడినప్రసంగాలు జరుగుతూవుంటవి. మీరు ఓర్పుతో ఉండటం అవసరం. కొన్ని సమయాలలో ఆలోచన తోచకపోవటంవల్ల లభించిన అవకాశాన్ని పోగొట్టుకుంటారు. 22, 23 లలో సభాగౌరవం, శుభ కార్యాలలో పాల్గొనటం.

* * *

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

దూరంగాఉన్న సమయంలో అంతా ప్రేమతోనే ఉంటారు. తీరా సహాయంచేయవలసిన అవసరం కలిగినప్పుడు మాత్రం ప్రక్కకు తప్పుకుంటారు. నిదానంగా ఆలోచించుకుని కార్యరంగంలో ప్రవేశించటం అవసరం. హోదాకోసం ప్రాకులాడవలసిన సమయంకాదు. నిబ్బరంతో లభించిన సహాయాన్ని వినియోగించుకోనటానికి ప్రయత్నించండి. ఓర్పుతో అన్ని పనులు కూడివస్తవి. మీతో చల్లగా మాట్లాడుతూ అపవాదులు ప్రచారంచేసే మనుష్యులుంటారు. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి. అయితే ఖర్చులు మీ శక్తికిమించే అవకాశాలున్నవి. యంత్రాలు, ఆయుధాలు మొదలయినవి ఉపయోగించే సమయాలలో జాగ్రత్తగా ఉండండి. 26, 27, 28 లలో ధనలాభం. అకస్మాత్తుగా శుభవార్తలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ప్రతిచిన్నపనీ భారంగాతోస్తుంది సమయంలో ఆలోచనతోచదు. ఆదాయం కొన్నిసమయాలలో బాగున్నట్లు కనుపించినా మధ్యమధ్య ప్రతిబంధకాలు, ఆందోళన కలుగుతూ ఉంటవి. మిత్రవర్గంలో పేరుప్రఖ్యాతులు లభిస్తవి. కాని సహాయం మాత్రం ఎదురుచూచే అవకాశం ఉండదు. ఇతరులవద్దనుంచి రావలసిన డబ్బు సమయానికి అందదు. ఫలితంలేని శ్రమ, విశ్రాంతిలేని పనులు వీటివల్ల మీ ఆరోగ్యంచెడే అవకాశాలున్నవి. కొన్ని సమయాలలో మీ మంచితనమే మిమ్మలను ఇబ్బందులకు తీసుకుని పోతుంది. సమయానుకూలత అ

సరం. మొత్తంమీద దైవసహాయంవల్ల సమయం మించిపోకుండా ముఖ్యకార్యక్రమాలు నెరవేరుతూ ఉంటవి. 23, 24 లలో ధనప్రాప్తి. కారణంలేని భయము, అధిక శ్రమ, కార్యసాఫల్యత.

*   *   *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

స్వశక్తితో సంఘంలో గౌరవాన్ని నిలుపుకోగలుగుతారు. మీమీద ఒకరిద్దరు మిత్రులు అసహనంతో ఉన్నట్లు తెలుస్తుంది. మీరు మాత్రం జోక్యం కలిగించుకోవద్దు. ఈ సమయంలో ధనసంబంధమైన చిక్కులు పూర్తిగా తీరకపోయినా మనశ్శాంతి లభిస్తుంది. వృత్తిలో నిలకడ, గౌరవము, వృద్ధికరమైన సమాచారము కనుపిస్తవి. దూరమందున్న మిత్రులవద్దనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి. ప్రస్తుతం శ్రమమాత్రం అధికంగానే ఉంటుంది. కుటుంబంలో మనశ్శాంతి లభిస్తుంది. అనుకున్న పనులు సకాలంలో నెరవేర్చగలుగుతారు. ఆదాయం పెరుగుతుంది. వారాంతంలో తలవనితలంపుగా క్రొత్తవారితో పరిచయం లభిస్తుంది. 26, 27 దైవకార్యాలు, పండితులతో స్నేహం సాటివారిలో గౌరవం.

*   *   *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా 1)

యథార్థంకన్నా పటాటోపం అవసరం అనే విషయం తెలుసుకోగలుగుతారు. మీ సూచనలు సకాలంలో ఉపయోగిస్తవి. శుభకార్యప్రయత్నాలు నెరవేరుతవి. విలువగల వస్తువులుకొంటారు. ఈ సమయంలో ధైర్యంతో డబ్బు పెట్టుబడిపెట్టి క్రొత్తపనులలో ప్రవేశించవలసివస్తుంది. ఆదాయం కూడా బాగుంటుంది. పిల్లలఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. వ్యవహారరంగంలో పేరు ప్రతిష్ఠలు లభిస్తవి. పుణ్యస్థలాలకు ప్రయాణాలు చేస్తారు. వారాంతంలో శైత్య, వాత ప్రకోపాలవల్ల అనారోగ్యం కనుపిస్తుంది. ఈ సమయంలో సాధ్యమైనంతవరకు ఇతరులమీద ఆధారపడకుండా స్వబుద్ధితో మెలగటం అవసరం. 23, 24 లలో కష్టవార్తలు, వృత్తిలో శ్రమ సంచారం.

*   *   *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

ఎవరిమాటను త్రోసివేయటానికి వీలుకాదు. అందరిని సంతృప్తి పరచటం అసాధ్యమైన విషయం. ఈ సమస్యతోనే మనస్సు కాలావరకు బాధపడుతుంది. క్రమక్రమంగా ఉన్నా పెద్దమనుష్యులతో చెప్పినమాటను నిలబెట్టుకుంటారు. ఈ వారంలో తలవని తలంపుగా ధనసంబంధమైన కొన్ని బాధలు నివర్తి అవుతవి. వ్యవహారరంగంలో అనుకూలత ఉంటుంది. బంధువులవల్ల మీరు అనుకున్నంత ఉపయోగం లేకపోయినా మీ మార్గానికి అనుకూలంగా ఉంటారు. వృత్తి ఉద్యోగాలలో సంతృప్తికరమైన వాతావరణం ఏర్పడుతుంది. ధర్మకార్యాలకై ఖర్చులు పెరుగుతవి, 27, 28 తేదులలో సంతోషవార్తలు, మంచివారి స్నేహం, ధనలాభం.

*   *   *

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


అన్నివిధాలా లాభకరమైన సమయం. మీవిరోధులు కూడా మిమ్ములను అనుసరించవలసిన అవసరం కలుగుతుంది. మీ పనులలో ఇంతకుముందున్న ప్రతిబంధకాలు తొలగి ధైర్యం లభిస్తుంది. విలాస వినోద కార్యక్రమాల నిమిత్తం ధనవ్యయం చేస్తారు. వారంమధ్యలో మీ ఆరోగ్యం లోపించే సూచనలున్నవి. మీ స్నేహితులు మిమ్ములను సాహసకార్యాలకు ప్రోత్సహిస్తారు. తొందరపడవద్దు. ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో ప్రశాంతంగా గడుస్తుంది. ప్రయాణసూచనలు కనుపించి ఆగిపోతవి. సాధ్యమైనంతవరకు ఉద్రేకాన్ని తగ్గించుకుని చల్లగా పనులు జరిగేటట్లు చూచుకోనండి. 24, 25 లలో క్రొత్తపనులలో ప్రవేశించటం, విద్యావంతుల స్నేహం.

*   *   *

మీనం

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ప్రతిపనీ ఆరంభంలో వ్యతిరేక సూచనలు కనుపిస్తున్నా చివరకు సవ్యంగానే జరుగుతవి. అధికారులతో అభిప్రాయభేదాలు వస్తవి, వృత్తివ్యాపారాలలో యథార్థంగా పెరుగుదల లేకపోయినా ఆడంబరం మాత్రం బాగా ఉంటుంది. మీ వాక్చాతుర్యంతో ఎదటివారిని అనుకూలంగా త్రిప్పుకోగలుగుతారు. నౌకరులు మొదలయినవారితో కలహాలువచ్చే అవకాశాలున్నవి. పుణ్యకార్యాలకు ప్రతిబంధకాలు వస్తవి. దూరమందున్న బంధుమిత్రులవద్దనుంచి సంతోషవార్తలు తెలుస్తవి. భూములు మొదలయినవి కొనే ప్రయత్నాలు సుముఖంగా ఉంటవి. యథార్థం మాట్లాడటంవల్ల ఇతరులమనస్సును నొప్పించవలసివస్తుంది. 27, 28 లలో అన్నివిధాలా అనుకూల సూచనలు, మిత్రులరాక, పుణ్యకార్యాలు, అధికారులవల్ల ఆదరణ. ★



"వసంత"

కదిలి పోతోవున్న సిటీ బస్సులో ఎక్కడానికి చేస్తున్న ప్రయత్నంలో బంగారుగారాడ్ పట్టుకుని చేతిలో పుస్తకాలతో ఎక్కలేక తూలింది వసంత.

వెనకనుంచి ఆమె నడుముదగ్గర పట్టుకుని, ఎత్తి కార్లో ఎక్కించి తనుకూడా ఎక్కి "రైట్" అన్నాడు అబ్బాయి!

వెంటనే ఎక్కినందుకు సంతోషించినా, ఇంతమందిలో తన్ని నడుం దగ్గర పట్టుకున్న దెవరా అన్న సందేహం రావటంతో వెనక్కి తిరిగి చూసింది.

ఏమీ తెలియనట్లుగా ధైర్యంగా నవ్వాడు అబ్బాయి!

వసంతకి ఒళ్ళు మండిపోయింది—అలా ఎక్కించినందుకు కాదుగాని ఇప్పుడు నవ్వినందుకు.

"హుం" అని హుంకరించి ముఖం తిప్పుకుంది. ఇంతలోనే బస్సు ఒక్క ఉదుటున బయల్దేరటంతో ఏ ఆధారంలేక నిలబడిన వసంత తూలి అతనిమీద పడింది!

రెండు భుజాలు పట్టుకుని ఆపి—

"మీరు ప్రతిదానికి నామీద ఆధారపడటం బావుండలేదు! పైనున్న రాడ్‌ని పట్టుకోండి" అన్నాడు.

వసంతకి కోపం, అవమానం కలిసివచ్చాయి.

ఈ హడావుడిలో "టికట్ ప్లీజ్" అన్న కండక్టరు పిలుపు వినబడలేదు.

అబ్బాయి మట్టుకు "సెంటర్"కి అని రెండుటికెట్లకి డబ్బు ఇచ్చేసి ఒకటి వసంతకిచ్చి—

"ఇందులో నా తప్పులేదు. కండక్టరునాకే రెండు టికెట్లు అనుకున్నాడు" అన్నాడు చిలిపిగా నవ్వి.

* * *

హుషారైన సన్నివేశాలతో, కమ్మని పాటలతో ఝూమ్మంటూ పరుగెత్తి ఇంటర్వెల్‌లో ఆగింది సినిమా.

రిగినకళలలో విహరించినట్టున్న మనస్సుతో యథాలాపంగా పక్కకి చూసి ఉలిక్కిపడింది వసంత.

'ఆ' అబ్బాయి! బస్సులోనూ, తర్వాత కొన్ని రోజులుగా తనవెంట తిరుగుతున్న అతను!

అంతవరకు ఆమెవంకే చూస్తున్న శర్మ వసంత తనంగారుచూసి సన్నగా నవ్వి—

"రిజర్వేషన్లో ఉన్న చిక్కే ఇది," అన్నాడు స్వగతంలాగా.

మొదట అక్కడనుంచి లేచిపోదామనుకుంది కాని అది భయపడినట్టుంటుందనీ — పైగా అతనికి బస్సు టికెట్టు డబ్బులు బాకీ వున్నాననీ గుర్తించి "హుం" అని హుంకరించి ఊరుకుంది. పైగా హాలంతా నిండిపోయింది.

"కూల్ డ్రింక్సు సార్" అంటూ కుర్రాడు వచ్చి అతని చేతిలో ఒకగ్లాసు, వసంత చేతిలో ఒకటి పెట్టి రెంటిలో 'స్ట్రా' వేశాడు.

పిలవని పేరంటంగా వాడు చూపిస్తున్న చొరవకి విస్తుపోయినా—ఈసారి రెంటికీ తనే డబ్బిచ్చేసి బాకీ తీర్చేయాలని నిశ్చయించుకుంది వసంత.

మాట్లాడకుండా తాగేసింది. తీరా కుర్రాడికి డబ్బులివ్వబోయేసరికి—

"మాస్టారు ఇచ్చేశారండీ..." అన్నాడు వాడు.

"అదేమిటి నా డ్రింకుకి..." అంటూ సగంలోనే మాట ఆపేసింది కోపంవలన.

వాడు అందరినీ మించిన అఖండుడు!

"అదేమిటండీ— మీదేమిటి? వారిదేమిటి? ఎవరిస్తే ఏముంది?" అంటూ జేబు గలగల్లాడించుకుంటూ వెళ్లిపోయాడు.

అవమానానికి కళ్లలో నీళ్లు తిరిగాయి వసంతకి.

వసంత ముఖంచూస్తే శర్మకికూడా భయం వేసింది. "వాడు నేరుగావచ్చి నన్నే అడిగాడు" అన్నాడు ఫానువంక చూస్తూ.

*　　　*　　　*

పరీక్షు పాసయి ఆ నర్సులో చేరింది వసంత...

"ఏయ్ రిక్షా, యూనివర్సిటీకి వస్తావా?" అడిగింది రిక్షావాడిని వసంత.

"రూపాయిస్పించండమ్మగారూ"

"రూపాయా, రెండా?— పదణాలు ఇస్తాను"

"పెనవర్షం మాయనా ఇవ్వచ్చు కదండీ? నేనుమట్టుకు ఎక్కువేం అడిగానమ్మగారూ" అంటూ అయిష్టంగా లేచి నిలబడ్డాడు కష్టేందుకు.

దూరాన నిలబడి చూస్తున్న శర్మ సిగిరెట్టు పారేసి బూటుకాలితో తొక్కి రిక్షా దగ్గరికి వచ్చాడు.

రిక్షా ఎక్కబోతుని చీరకుచ్చెళ్లు ఎత్తిపట్టుకుంది వసంత-

"కాలేజీకి రూపాయిస్తాను వస్తావుటోయ్" అన్నాడు శర్మ వసంతముఖంలోకి చూసినవ్వి.

వసంతముఖం కోపంతోనూ, అవమానంతోనూ ఎర్రబడింది "నువ్వడిగిన రూపాయిస్తానుగాని త్వరగా పద" అని ఎక్కబోయింది.

అవకాశం జారవిడుచుకునేంత మూర్ఖుడు కాదు రిక్షావాడు. అక్కడ అన్ని రిక్షాలువున్నా వాళ్లు పోటీపడటం చూసి ఇట్టే పసిగట్టాడు—ఇది అమ్మాయి, అబ్బాయిలమధ్య పోటీ అని.

"విన్నారు కదుటండీ అమ్మాయిగారూ. స్టూడెంటుబాబు రూపాయిస్తానంటున్నారు.

అయ్యా : మీరు క్రిందటి వారం నా వద్ద తీసుకున్న గొడుగు ఇప్పిస్తారా?

"అరే! విన్న సాయంకాలం నా స్నేహితుడొకడు వర్షం పడుతూంటే ఆ గొడుగు వేసుకు వెళ్ళాడు. మీకది అర్జంటుగా కావాలా?"

"అవునండీ. ఆ గొడుగుని ఎవరివద్దనుంచి తెచ్చానో ఆయన దానిని తిరిగి దాని యజమాని వద్దకు చేర్చాలనుకుంటున్నాడు.

మీరు ఒక పావలా ఎగస్ట్రా ఇప్పించండి. కేలుగుర్రంలా వెళ్లిపోదాం!"

అబ్బాయికి నవ్వాగలేదు. అమ్మాయికి ఏడుపాగటం లేదు.

వసంతకి ఒళ్లు మండిపోయింది.

"సరే, రూపాయి పావలా ఇస్తాను పద" అంది పట్టుదల ఎక్కువవడం వలన. "అయినా ఊరి మొత్తంమీద పెద్ద లాయరుగారి కూతురు డబ్బుకి వెనకాడటమా? ఇన్సల్ట్—అందులోనూ ఒకమూల పరువు కర్పూరంలా ఆరిపోతుంటే!" అనుకుంది.

అబ్బాయికి హుషారెక్కువయింది.

"సరే ఇంతవరకు పెరిగింది కాబట్టి రూపాయిన్నర ఇస్తాను రావోయ్" అన్నాడు. సిగిరెట్టు అంటించి తాపీగా వసంతవైపు పొగ వదులుతూ.

రిక్షావాడికి మతిపోతోంది. బేరం ఫైసలు చేసుకోవటమా, లేక—పాట ఇంకా పెరగనివ్వటమా అన్న డైలమాలో పడ్డాడు. ఇద్దరూ వెళ్లిపోయారంటే—చూపు మేర దూరంలో ఒక్క నరమానవుడు కూడా లేడు.

వసంత బలవంతాన కళ్లనీళ్లు ఆపుకుంటోంది. "నలుగురూ అని కాలేజీకి బయలుదేరితే—ఛి, ఛి, ఎవరిముఖం చూశానో" అని కాసేపు విధిని తిట్టి తరువాత అబ్బాయిని తిట్టుదామనుకుందిగాని నోరురాలేదు. కారణం వర్షం చినుకులకి తడిసినజుత్తు విశాలమయిన నుదుటిమీద పడి దేవానంద్ లా ఉండటం!

"ఈ అవస్థంతా ఎందుకమ్మాయిగారూ, రెండు రూపాయిలు ఇప్పించండి. ఇద్దరినీ ఎక్కించుకుని కాలేజీకాడ దింపుతాను— ముందు వరదా వేస్తాను లెండి" అన్నాడు వరదాగా.

వాళ్లిద్దరూ అలా పోటీ పడుతుంటే వాడికికూడా తెగించ బుద్ధేసింది!

రిక్షా వాడివరదాచూసి ముచ్చటపడ్డాడు అబ్బాయి.

"నాకేమీ అభ్యంతరం లేదు. రెండు రూపాయలు నేనే ఇస్తాను."

"ఛీ; సిగ్గు లేకపోతేసరి. ఆడపిల్లలవెంట పడకపోతే—"అని సగంలోనే ఆపేసింది వసంత.

"మరింకెవరివెంట పడాలో?"

వసంత విసవిస నడిచి వెళ్లిపోయింది మరో రిక్షాకోసం, శర్మ కూడా కదిలాడు.

రిక్షావాడు తెల్లబోయాడు—"రిక్షాబాబూ కాలేజీకి?"

"అక్కర్లేదోయ్!"

*　　　*　　　*

అవర్సులు చదివేవాళ్లు ఒక విశేషభాష నేర్చుకోవాలి. సైన్సువాళ్లకి జర్మను, ఆర్ట్సు వాళ్ళకి ఫ్రెంచి నేర్పుతారు.

ఆ జర్మను క్లాసుకి అన్ని క్లాసులవాళ్ళు రావటంతో సుమారు ఒక వందమందిదాకా అవుతారు విద్యార్థులు. అందులో ఒక ఇరవయిదాకా అమ్మాయిలుంటారు. వాళ్లు ముందుగాఉన్న బెంచిలమీద కూర్చుంటారు.

సాధక లో మిరాయిలు, హాసారు రాయిస్తూ వాళ్ళ వసక బల్లలమీద చేరతారు.

జర్మను మాస్టారు పాఠం చెప్తూ పోతున్నాడు. 'ఉమ్లాట్' ఎలా వస్తుందన్న దానిమీద—నోరు 'ఊ' పలికేట్టు పెట్టి, అదలాగే ఉంచి, 'ఈ' అనమంటున్నాడు. క్లాసంతా 'ఊ' 'ఈ' కూతలతో మోగిపోతోంది.

శర్మ మట్టుకు ఆ ధ్యాసలో లేడు. వసంత వెనక బెంచిలో కూర్చున్న అతనికి ఆమె జడ బాలా అందుబాటులో కనబడింది.

తలంటి పోసుకున్న వెంట్రుకలని సగం

(46 వ పేజీ చూడండి)



జీవనగంగ

పురాణం సూర్యప్రకాశరావు

19

సాయంత్రం చీకటిపడుతోంది. దీపాలు వెలిగించారు.

లక్ష్మణరావు అప్పుడే ఆఫీసునుంచి వచ్చి బట్టలు విడిచి స్నానంచేసి బయట వచ్చి హాలో కుర్చీలో కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నాడు.

రాధ పక్కన కూర్చుని హిందీపాఠాలు చదువుకుంటూంది. ఆ పక్కనే ముగ్గురు పిల్లలూ కూర్చుని పలకలమీద రాసుకొంటున్నారు.

గులాబీ పువ్వులు తెల్లగా ఎర్రగా కదులుతున్నాయి. రాధ వాటివైపు చూస్తూ నిట్టూర్చి తలవంచుకుంది.

సుజాత పలకమీంచి తలెత్తి "నాన్నా. చీకటిపడిందిగా, ఆ పువ్వులు కోసి ఇవ్వవూ." అంది.

ఎంతకీ రాధ పేజీ తిప్పకపోవటం గమనించి "చదువుతున్నావా రాధా?" అన్నాడు లక్ష్మణరావు.

ఆమె ఆలోచనల్లోంచి తెప్పరిల్లి కంగారు కప్పిపుచ్చుకుంటూ 'అవును' అంది పేజీ తొందరగా తిప్పుతూను.

"అంత తొందరగా పేజీలు తిప్పకు. చిరిగిపోయేను" — నవ్వుతూ అన్నాడు లక్ష్మణరావు.

రాధ పేలవంగా నవ్వింది...

సుజాత తండ్రిని [illegible]సాగింది.

"రాధా... రెండు పువ్వులుకోసి, సుజాతకు ఇవ్వు" అన్నాడు లక్ష్మణరావు.

రాధ పువ్వులుకోసి సుజాత కిచ్చింది. ఆమె ఒకటి తల్లో పెట్టుకుని ఒకటి రాధ తల్లో తురిమింది.

"బావా మాస్టారు ఇక రారా?" అన్నాడు గోపి తలపక్కకి తిప్పి.

"వస్తారు" అని సమాధానం ఇచ్చాడు లక్ష్మణరావు.

రాధ ముఖంలో ఒక వెలుగు వచ్చింది.

"ఎప్పుడు?" అని వెంటనే ప్రశ్న వేశాడు గోపి.

"కొన్నాళ్ళు పోయాక వస్తారు"

"అయితే అప్పటివరకూ ఈ నల్లబల్ల ఇక్కడే ఉంటుందా?"

లక్ష్మణరావు నవ్వుతూ "ఏం? బొమ్మలు వేసుకొందుకా?" అన్నాడు.

గోపి సిగ్గుపడుతూ తలవంచుకుని రాసుకొంటూ కూర్చున్నాడు.

రాధ ముఖంలో వచ్చిన వెలుగు మళ్ళీ మాయమయిపోయింది.

"ఒక వ్యక్తి నీగురించి అవమానంపొంది కష్టపడిన మనసుతో ఇంటినుంచి వెళ్ళిపోయాడని బాధపడుతున్నావా రాధా" అన్నాడు లక్ష్మణరావు ఉన్నట్టుండి.

రాధ తల ఎత్తి "అది బాధాకరమైన విషయం కాదా బావా?" అంది రాధ.

"అయితే నువ్వూ నాకు మల్లెనే పొరపాటు పడుతున్నావన్నమాట"

"లేదు. లేదు. ఇందులో పొరపాటు ఏముంది?"

"అతను మనం అనుకున్నంత సామాన్యుడు కాడు. ఎవరెవరు ఎలాంటి వ్యక్తులో అతనికి తెలుసు ... నీకంటే నాకంటేకూడా అతను పరిస్థితులను బాగా అర్థం చేసుకొన్నాడు...మన క్షేమంకోరే అతను ఈ పని చేశాడు."

లక్ష్మమ్మగారు బయటికివచ్చి "అమ్మలూ గుడికిపోయివస్తా" అని చెప్పి వెళ్ళిపోయారు.

జానకమ్మ వంటగదిపని పూర్తి చేసుకుని ఇవతలికి వచ్చింది చేతులు తుడుచుకుంటూను.

రాధ "ఏమయిందా అను. ఆయన బాధ పడటం జరిగింది. కాదనగలవా?" అంది.

"అయితే ఇప్పుడు మనం చెయ్యగలిగేదేముంది?"

[illegible] లోపల్నుంచి ఇవతలికి తీస్తూ "మళ్ళీ బాబు కోటీ దగ్గర ఎవరో ఫ్రెండ్ కలిసి ఒక గదిలో ఉంటున్నాట్ట. ఇవాళ వారితో కనిపించి అందరి క్షేమం అడిగి ఈ విషయం చెప్పాడు." అన్నాడు.

"అక్కడ ట్యూషన్లు చెబుతున్నాడా?" అని ప్రశ్నించాడు లక్ష్మణరావు.

"పిల్లలు అక్కడికే వస్తున్నారుట."

రాధ ఒక ప్రశ్న వెయ్యబోయి తమాయించుకుంది. అయితే ఆమెకు కావాల్సిన సమాధానం దొరికింది.

"మనిషి ఉత్సాహంగా మాట్లాడాడా?" అని జానకమ్మ చెల్లెలు అడగాలనుకున్న ప్రశ్న వేసింది.

"మామూలుగానే మాట్లాడాడు. అతనితో కూడా ఇంకా ఎవరో ఉన్నారు. అందుకని ఎక్కువసేపు మాట్లాడటానికి వీల్లేకపోయింది."

"నేను ఎంతో ఆలోచించి ఒకపని చేస్తాను. కాని ఎవరి సుఖంకోరి ఆ ప్రయత్నాలు నేను చేస్తానో ఆ మూర్ఖులే నాకు అడ్డంవచ్చి అంతా ధ్వంసంచేస్తూ వుంటారు. వాళ్ళగోతులు వాళ్ళు తవ్వుకుంటున్నారని తెలుసుకోలేరు." అన్నాడు లక్ష్మణరావు.

"అక్కడికి నేను ఓర్పుగానే సమాధానాలు చెప్పాను. అయితేనా?" అంది రాధ.

"అలాంటి సమాధానాలు తలకెక్కితే ఇంతదూరం రావటం దేనికి? అక్కడే కుటుంబం బాగుచేసేది. కన్నవాళ్ళు పెత్తనం పెట్టుకునేవారు. చదువులేని నన్ను ఇలా తిప్పలు పెడుతూంది. ఇక కొడుకు సంగతి ఆ పరమేశ్వరుడికే తెలియాలి. ఊళ్ళో వాళ్ళు చుట్టాలూ అనుకుంటే సరా. ఇంట్లో వాళ్ళు కూడా ఆ కోణం చూస్తుంటే."

జానకమ్మ "అందర్నీ ప్రేమిస్తూంది. అందరికీ సమస్యగా పరిణమించింది." అంటూ కళ్ళు వత్తుకుంది.

లక్ష్మణరావు కుర్చీలోంచి ముందుకు వంగి 'ఆమె అంటే ఎవరికీ లేదు ప్రేమ. ప్రేమలేకపోతే ఆమె ఎన్ని పనులు చేసినా ఎందుకు గౌరవిస్తున్నాము? కొంతవరకే వద్దనవచ్చు. కాని నోరుజారితే ఎంత ప్రమాదం? ద్వేషించటం ఎంత ప్రమాదమో ప్రేమించటం కూడా అంత ప్రమాదం అని ఈవిడ రుజువు చేస్తోంది." అన్నాడు [illegible] తిరిగి.

జ్ఞాపకమొస్తూ అది వినా అంటున్నాను. అన్నివిషయాలు తనకే తెలియాలనుకుంటుంది. పాతసంతతిలో ఆలోచిస్తుంది. ఇలాంటి ప్రవర్తనలు తెచ్చిపెడుతుంది" అంది.

"ఎంతో పెద్దవాళ్ళు చాలామంది ఇలాగే వుంటారు" అంది రాధ.

లక్ష్మణరావు అక్కడున్న వాళ్ళందరికీ ఆశ్చర్యకరమైన ధోరణిలో "ఏమైనా ఒక విషయం చెటుకున్నా. వాళ్ళలో ఇలాంటి ప్రమాదకరమైన స్వభావం ఉండటం నిజమే అని ఒప్పుకుంటాను. కాని చాలా మంచి గుణాలు, మంచి పెద్దరికం కలిగివని కొన్ని వుంటాయి. వాటిని మాయనివ్వకూడదు. అవది ఆమె అభిమానించుకున్న తర్వాత ఎన్ని అవాంతరాలు గాని, ఎంత ప్రతిఘటనరానీ అంత అక్కడే పెట్టాలని, వాళ్ళ కుతసడానీ ఆగాటంతోగా ఆఖరి రోజుల్లో చిక్కులేక వీధిలో పడేసి కేకలంత పడేస్తూ ఇక్కడే కొడుకు చూస్తుంటే నాతి గహం... దాహం... అంటూ ఆకలి అరుస్తుంటే వినలేక పోయే వాళ్ళం. మాడలేకపోయే వాళ్ళం. మేమే ఇన్ని నీళ్ళు గొంతులో పోస్తూ ఉండేవాళ్ళం. ఆ ఎదిరింటావిడ జాలి విధిలో పడివుంది. కొనుక్కుంటే ఆ కొడుకు వస్తే కొట్టేవంత పనిచేసాడు. నాయింట్లో పెట్టుకుందా మంటే కోడన్నది అడ్డుకొంది. చివరికి ఆఖరి ఘడియలు వచ్చాయి. ప్రాణం గొంతులో కొట్టుకుంటోందిగాని పోదు. ఎగశ్వాసతో అటూ ఇటూ చూస్తూనే వుంది. ఇంట్లో లేని కొడుకు సాయంత్రం వచ్చి గొంతులో నీళ్ళుపోసి తల నిమిరేవరకూ ఆ ప్రాణం పోలేదు. చెయ్యి తనకొడుకు చేతిలో పెట్టి ఆప్యాయంగా నిమిరింది. ఆఖరి రోజుల్లో ఎంత అనాదరణ జరిగినా ఆమె ప్రేమ వదలలేదు. అసలు విషయం తర్వాత తెలిసింది. ఆ కుర్రవాడ్ని ఆవిడే పెంచుకుందట. ఇరవై ఏళ్ళ వాడ్ని తెచ్చి పెంచుకుని తమ్ముడు చనిపోతే అతని కూతుర్నిచ్చి పెళ్ళి చేసి ఆస్తి కానిచ్చింది. ఇదంతా నాలు గేళ్ళ నాడు. ఈ నాలుగు సంవత్సరాలలో అంత మమత అతనికి ఎలిద ఆమెకలా ఏర్పడిందో నాకు ఆశ్చర్యం వేసింది. ఈ సంఘటన నాకు ఇప్పటికీ జ్ఞాపకం వుంటుంది. తమాషాగా లేదూ?" అన్నాడు.

రాధ శ్రద్ధగా వింది "అయితే నువ్వేమి చేసేవేమి?" అంది.

"ఆ మంచిని ఎలా స్వీకరిస్తామో, ఆ మూర్ఖతని అలాగే విసర్జిద్దాం. అంటూ నువ్వు ప్రతీకవడి ముంగాడు అనుకు వెయ్యి పోయాను. తెలియక కాదు నిగ్రహించుకోలేక పోయాను. మళ్లీ బాబు వారిస్తూ అన్నమాటలు ఇంకా నా చెవిలో గింగురు

మంటూనే వుంటాయి"

"వాళ్ళు ఎంత తీవ్రంగా ద్వేషించగలరో అంత తీవ్రంగానూ ప్రేమించగలరంటావు. అంతేకదూ?" అంది రాధ.

"అవును" అని లక్ష్మణరావు అదలిస్తూన్న కాఠ్యపై పు తిరిగి వాళ్ళు చేసే చాకిరి, మీరు చేయ్యగలరా? ఆ గారి సేవలో మాత గారు ఎంత కష్టపడారు? ఆయినా అలాగే చూసేవారు. వాళ్ళకి వున్న ఔదార్యదీక్ష? మన ముఖ్య తరగతి కుటుంబాలు ఇలా విడి పోయి గాని కొత్త పడిన్న కుటుంబాలు — అంటే అర్థికంగ — పరిశీలిస్తే ఆ కుటుంబ పెద్దలలో ఒక వస్తువుకి ఎంత విలువ ఇస్తారో ఎంత నిరాడంబరంగా ఉంటారో తెలుసుకుంది. మా తాత ముందు తరం వరకూ ఆ కుటుంబాలు మంచి ఆర్థిక స్థితిగతిలో నే ఉండేవి. ఈ రాయనవూడా చాలా కాలం వ్యాపారం చేసి ఉండేవారట. కాని రాను రాను పెద్ద సంసారాలు ఎక్కువయి ఒకే దురంధరుడు లేదు అని చెప్పటానికి విశేషం లేగా చెడిపోయి ఆ స్థితిలో ఆస్తి పోగు చేసాను..."

జానకమ్మకి నిద్ర కమ్ముకురావటం వల్ల ఆమె ఆవులిస్తూ ఆలసించిన అబ్బాయిని "ఇక



జీవనగంగ

భోజనానికి లేవండి" అంది.

"ఇదిగో మీ భోగాలు ఇలాగుంటాయి. యింకా ఎనిమిది కాలేదు. అప్పుడే కళ్ళు మూసుకుపోతున్నాయి నీకు" అన్నాడు లక్ష్మణరావు నవ్వుతూను.

"ఇవాళేందుకో అప్పుడే నిద్ర వస్తూంది" అంటూ జానకమ్మ లేచి లోపలికి వెళ్ళిపోయింది.

రాధ పిల్లల పలకా పుస్తకాలు సర్ది తమ్ముడ్ని తీసుకుని లోపలికి వెళ్ళింది.

"మా యింటికి పోం పోతాం" అంటూ లక్ష్మణరావు పిల్లల్ని తీసుకుని లోపలికి వెళ్ళి తలుపు వేసుకున్నాడు.

20

మల్లిబాబు కొత్త గదిలో ప్రవేశించి వారంరోజు లయింది. సామాన్లన్నీ తెచ్చుకున్నాడు. లక్ష్మణరావు సామానుతోపాటు రూం వరకూ వచ్చాడు. పరీక్షలయిపోగానే తిరిగి అక్కడికి వస్తానని ప్రమాణాలు చేయించి మరీ వెళ్ళాడు. అంతమంది ఆప్తుల్ని వదిలి రావటం ఒక బాధాకరమైన విషయమే కాని పరిస్థితుల్ని నిర్లక్ష్యం చేసి వదిలెయ్యటానికి వీల్లేదు. అతని మనసులో అందరి ముఖాలు ఒకరి తర్వాత ఒకరుగా తిరిగిపోయాయి. ఎవరి గురించి ఎలాంటి అలుసయిన భావాలు తనకు లేకపోయినా ఒక అపవాదు వచ్చింది. అది రూపుమాసిపోవాలి. ఆయింట్లో ఉన్న సమస్యలకుతోడు తనూ ఒక సమస్యగా పరిణమించి వాళ్ళని వేధించటం జరిగితే తనను కృతఘ్నుడుగా భావించాల్సి ఉంటుంది. ఇప్పుడా సమస్య సున్నితంగా పరిష్కారం అయిపోవచ్చు. మల్లిబాబు ఆ తృప్తితో గర్వంగా రెండురోజులు గడిపేశాడు.

"ఏమిటి మిత్రమా యోచన! కాఫీ తాగుదాం హోటలుకి వస్తావా?" అంటూ వెన్ను చరిచాడు బాబూరావు.

పుస్తకం మూసి తలెత్తి "కాఫీ తాగను" అన్నాడు.

"అంతటి భాయీ కాఫీ తాగని వాళ్లు ఈ రోజుల్లో ఎవరైనా ఉంటారా? ఫర్వాలేదు ఇవాళనించీ తాగుదువుగాని రా. పోనీ టిఫిను తిందువుగాని."

"అదీ అలవాటు లేదు"

"అయితే నువ్వు ఈ ప్రపంచంలో నెగ్గలేవు. లాభంలేదు. అయితే నామీద పెద్ద బాధ్యతే పడింది" అంటూ ఆ మిత్రుడు సిగరెట్టు పాకెట్టు బయటికితీసి ఒకటి తను తీసుకుని పాకెట్టు మల్లిబాబుముందు పెట్టాడు.

"క్షమించు తాగలేను"

"అలవాటుచేసుకో మిత్రమా. బి. ఏ. పాసవబోతున్నావు. పెద్ద చదువులు చదవా లనుకుంటున్నావు. సొసైటీలో తిరగాలంటే ఇలాంటి మజాలు వుండాలి. ఫర్వాలేదు. ఒకటి తీసుకో" అంటూ బలవంతం చేసాడు బాబూరావు.

మల్లి బాబు అతని చేతిని ముఖం మీంచి తప్పిస్తూ "సొసైటీలో తిరగటం నాకూ అల వాటుంది. ఇలాంటి అలవాటు లేకపోయినా ఒచ్చిన ఇబ్బంది ఏమీ లేదు." అన్నాడు.

"అయినా ఒక విషయం అడుగుతాను చెప్పు. కొంపతీసి ఎవర్నయినా ప్రేమించ లేదుకదా? ఏదో ఆలోచిస్తూ కూర్చుంటావు? ఆపిల్ల ఎవరైనా సరే తీసుకొచ్చి నీ పక్కన నిలబెడతాను. నాతో చెప్పు." అన్నాడు పక్కనవచ్చి కూర్చుంటూను.

"నన్ను సమాధానం చెప్పనిస్తావా? అన్నీ నువ్వే ఊహించుకుని మాట్లాడుతావా?"

"ఈ వయసులోవాళ్ళకి ఉండే బాధ ఏవిటో నాకు తెలియదూ?"

"ఏవిటి నీకు తెలిసింది?"

"అబ్బాయ్. నేనుఆవులిస్తే పేగులులెక్క పెడతాను. నాకెవరూ చెప్ప నక్కర్లేదు. మొత్తం మీద నువ్వు ప్రేమ జ్వరంలో పడ్డా వని మటుకు చెప్పగలను. ఆ విషయంలో నేను పొరబడ్డానని అనుకోను.

"లేదు నువ్వు పూర్తిగా పొరబడ్డావు"

"అయితే డబ్బు చికాకా?"

"ఇబ్బందులు అనేక రకాలుగా ఉం టాయి. అవన్నీ నీకు తెలియవు"

"ఒహో అలాగా. అయితే సరి. అయితే తమ్ముడూ! నెలకి ఒందరూపాయిలు ప్రయి వేట్లమీద సంపాదిస్తున్నావుకదా అదంతా ఏంచేస్తున్నావు? ఈ బట్టలేమిటి? కాస్త డాబుగా ఉండాలోయ్. ఇవాళ కొట్టుకు పోయి నాలుగు జతలు కుట్టిస్తానుపద"

"ఈ బట్టలు చాల్లే. ఇంకో ఏడాదివరకూ అవసరంలేదు."

"డబ్బంతా ఏం చేస్తావు?"

"చదువుకీ, తిండికీ, ఇతర ఖర్చులకీ పోను కొద్దిగా మిగులుతుంది."

"పోనీ సినిమాలైనా చూస్తావా, అదీ లేదా."

"అప్పుడప్పుడు వెళుతూంటాను."

"అయితే నీకు ఎక్కువ ఇష్టం అయిన 'హాబీ' ఏవిటోయ్?"

"చదువుకోవటం."

"అఁ. అది ఎప్పుడూవుండే తద్దినమేగా. అది అవసరం. హాబీ ఎలా అవుతుంది."

"నువ్వు ముందు ఆ సిగరెట్ పొగ నా మీదకు వదలకు బాబూ. చస్తున్నాను" అన్నాడు మల్లిబాబు ముఖం చిట్లించుకుని.

ఆ మిత్రుడు లేచి మంచానికి అడ్డంగాపడి హిందీపాటలు పాడుతూ సినిమా పుస్తకం చూస్తున్నాడు. కాళ్లు ఆడిస్తూ మంచంమీద దొర్లుతున్నాడు.

"ఎంత పొరబాటుచేశాను" అనుకున్నాడు మల్లిబాబు. ఆ హంసలమధ్యనుంచి వచ్చి ఈ కాకిమూకలో పడ్డాడు. సంస్కారం వున్న మనుష్యులమధ్యనుంచి ఇలా అస భ్యంగా పేలే వ్యక్తులమధ్య మసలడం మల్లి బాబుకి ఇరకాటంగానే వుంది. ఇలాంటి వాతావరణంలో తన చదువు సాగటంకూడా కష్టమయిన విషయమే.

ఒకనాడు బాబూరావు పదిమంది మిత్రుల్ని తీసుకునివచ్చాడు. వాళ్లలో అంతా బయటవాళ్లే. కాలేజీ కుర్రవాళ్లు ఒక రిద్దరు ఉన్నారంతే. తలా కరు తలొక వాయిద్యం చేతబట్టుకున్నారు. పాటకచ్చేరీ ప్రారంభం అయింది. ఆ అపస్వరాలు విన లేక, ఆ వాయిద్యాలఘోష వినలేక మల్లి బాబు బయటికిపోతే ఏమైనా అనుకుంటా రేమోనని భరిస్తూ అక్కడే ఉండిపోయాడు. కొంత సంగీతం సాగింతర్వాత ఇద్దరు కుర్ర వాళ్లు వాళ్లమధ్యనించి లేచి ఇవతలికి వచ్చి ఒకరి నడుం ఒకరు పట్టుకుని నృత్యం చెయ్య సాగారు. వారి చవకబారు అనుకరణ చూడ లేక మల్లిబాబు తలవంచుకున్నాడు. బాబూరావుచేతిలో హార్మోనియం బాగానే వినిపిస్తోంది. అందరి వాయిద్యాలు ఆపమని బాబూరావు హార్మనీ మీద మంచిపాట మొదలుపెట్టాడు. నృత్యంచేసేవారు అలిసి పోయారుకాబోలు కూర్చున్నారు. బాబూ రావు పాటకి అనుగుణంగా ఓ కుర్రవాడు గొంతు ఎత్తాడు. రెండు మూడు కంఠాలు శెభాష్! శెభాష్! అంటూ అరిచాయి.

మెట్లమీద ఇంటాయన బాధగా "ఏమండీ" అంటూ పిలవడంతో ఆ గొడ వంతా ఒక్కమారు ఆగిపోయింది. బాబూ రావు లేవకుండానే ఏమిసార్! ఏవిటి విశే షాలు" అన్నాడు.

గళ్ళచొక్కాలతో, సిగరెట్టు పొగలతో ఉద్రేకంలో, రసాస్వాదనలో మునిగి తేలు తున్న ఈ బృందాన్నంతా ఒకమారు కలయ చూసి కింద భార్యదగ్గర ప్రదర్శించిన దూకు డంతా తగ్గిపోగా "కింద ఉండటానికి చాలా బాధగా ఉందిసార్. మీరు ఇలా గొడవ చేస్తే ఎలా? ఇంట్లో ఆడవారికి సుస్తీగా వుంది. కాస్త మెల్లగా పాడుకోండి" అన్నాడాయన.

"అలాగేసార్. మీరుకూడా వచ్చి వినండి. మన మిత్రులు సామాన్యులు కారు. ఒక్కొక్కరు ఒక్కొక్క వాయిద్యంలో ఉద్దండులు. షేక్స్పియరు ఏమన్నాడో తెలుసా" అంటూ బాబూరావు యింకా ఏదో చెప్పబోతుంటే "పనుందండీ. ఈమాట


B.O.A.C.
B.O.A.C.

"చెప్పటానికే పైకి వచ్చాను" అని ఆయన మరోకమారు హెచ్చరించి వెళ్లిపోయారు.

ఆయన మెట్లు దిగారో లేదో మళ్ళీ వాద్య సమ్మేళనం ప్రారంభమయింది. ఈ మారు మరో ఇద్దరు కుర్రవాళ్ళు లేచి 'రాక్ యండ్ రోల్' నృత్యం ప్రారంభించారు. ఒకాయన ఫ్లూటుమీద నాగస్వరం వేస్తున్నాడు.

బాబూరావు ఒంటిమీద స్మారకం లేకుండా ఊగిపోతున్నాడు. తతిమ్మ వాళ్ళంతా ముగ్ధులయి చూసి ఆనందిస్తున్నారు. ఇష్టం లేకపోయినా మల్లిబాబు ఈ నృత్యం చూడకుండా ఉండలేకపోయాడు. అతను ఆపూట చాలా చదువుదామనుకున్నాడు. తీరా అతను పుస్తకాలు తెరిచే సమయానికి ఈ బృందాన్ని వెంటపెట్టుకుని బాబూరావు వచ్చిపడ్డాడు. వాళ్ళు మొహం మొత్తి ఓపికలేక నవ్వుకుంటూ పేలుకుంటూ పోయేసరికి పన్నెండు అయింది. ఈమధ్యలో ఆకలివేసి మల్లిబాబు లేవబోతే బాబూరావు వారించాడు. ఇంటాయన ఒకటి రెండుమార్లు చెప్పాలని మెట్లవరకూ వచ్చారు గాని సాహసంలేక వెళ్ళిపోయారు.

"ఏం మిత్రమా! నీకు చదువుకుందుకు ఆటంకం కలిగించానా" అంటూ బాబూరావు వాళ్ళని సాగనంపి లోపలికి వచ్చాడు.

మల్లిబాబు సభ్యతకి 'ఫర్వాలేదు' అన్నాడు. బాబూరావు ఈలపాట పాడుకుంటూ మంచంమీద వెళ్ళి చారబడ్డాడు. అతనికి చిన్నప్పుడు చదువుకున్న ఒకపాఠం జ్ఞాపకం వచ్చింది. సాంగత్య దోషంతో సకల శాస్త్రాలు తెలుసుకున్న ఒక రామచిలుక కొంతకాలం పడవ ప్రయాణంలో తిల్లాయి పదాలు, బూతులూ అసభ్య ప్రలాపాలూ నేర్చుకుని అన్నీ మర్చిపోతుంది. తన తంతూ అలాగే ఉంది.

ఆ గదిలో ఎక్కడచూసినా సిగరెట్టు పీకలు పోగులు పోగులుగా పడివున్నాయి. పుస్తకాలు విసిరేసినట్టుగా అడ్డదిడ్డంగా పడివున్నాయి. బట్టలు వుండవలసిన చోట లేవు. ఒక చొక్కా లుంగలు చుట్టి టేబిలు మీద పడివుంది. చెప్పుల జతలు అస్తవ్యస్తంగా మంచంకింద దొర్లుతున్నాయి. ఎక్కడచూసినా దోమలు.

బాబూరావు ఉన్నట్టుండి లేచి బయటికి వెళ్ళిపోయాడు. ఆ వెనకనే తలుపులు వేసుకుని మల్లిబాబు కూడా హోటలుకి నడిచాడు. అతను భోజనంచేసి తిరిగి వస్తుంటే దారిలో లక్ష్మణరావు కలిసాడు.

"నీకోసమే బయలుదేరాను పద" అన్నాడు.

మల్లిబాబు తికమక పడ్డాడు. ఆ గది ఏ తీరులో వుందో ఈయన కంటపడితే ఆ దృశ్యం ఆయనలో ఎలాంటి భావాలని లేపుతుందో. ఆయన ఎలాంటి అభిప్రాయాలని వెలిబుచ్చుతారో అని కంగారుపడ్డాడు. అయినా తప్పదు.

"మిట్ట మధ్యాహ్నం బయలుదేరారేం? కాస్త చల్లబడింతర్వాత రాకపోయారూ? పోనీ ఏదయినా అవసరం ఉంటే కబురు పంపిస్తే నేనే వచ్చేవాడ్నిగా?"

"పెద్దపనేమీ లేదు. కూచుంటే తోచటం లేదు. ఓమారు చూసివద్దాం అని బయల్దేరాను." అన్నాడు లక్ష్మణరావు.

తాళం తీసి లోపలికి ప్రవేశించగానే గత్తరబిత్తరగా ఉన్న ఆ గదిని నాలుగు మూలలా పరికిస్తూ మీ మిత్రుడు చాలా భోగలాలసు డనుకుంటానే! అన్నాడు మంచం కింద పెట్టిమీద విడిచి అడ్డదిడ్డంగా పడేసి వున్న సిల్కు చొక్కాని గమనిస్తూను.

బాబూరావు పేలవంగా నవ్వుతూ "అతని బంధువు లెవరో చాలామంది వచ్చారు. వాళ్లు బొత్తిగా ఎడ్డిమనుష్యులు. ఉన్న ఒక్క పూటలోనూ నానా కంగాళీ చేసేసారు. అందులో ఇవాళ పనిమినిషి కూడా రాలేదు." అని చిన్న అబద్ధం ఆడాడు మల్లిబాబు.

"పిల్లలు చూడాలనుకుంటున్నారు. సాయంత్రం కాలేజీనుంచి ఓమారు ఇంటికిరా. అందరం కలిసి బీచికి పోదాం."

"నేనే వద్దామనుకుంటున్నాను."

"ఎలాగయితేనేం. నేనే వచ్చానుగా. నీ చదువు బాగా సాగుతోందా? పిల్లలు ఒకటే గోల."

"పిల్లలు బాగా చదువుకుంటున్నారా?"

"ఆ అంతా బాగానే చదువుకుంటున్నారు. ఒక్క రాధ తప్పించి. ఆమె పాఠాలు ఆగిపోయాయి. చదివిన పాఠాలే మళ్ళీ మళ్ళీ చదువుకుంటుంది."

లక్ష్మణరావు చేతి సంచీలోంచి మూడు గులాబీ పువ్వులు తీసి టేబిలుమీద పెడుతూ "ఇవి ఇవ్వాళ పూసినపూలు" అన్నాడు.

"ఆ చెట్టునే ఉంచకపోయినారా? పిల్లలు కోసుకునేవాళ్లుగా" అన్నాడు మల్లిబాబు వాటిని చేతిలోకి తీసుకుంటూను.

"ఆ పువ్వులు రాధ కోసి నాకిచ్చింది. నేనేం చేసుకుంటాను. నీకు తెచ్చిఇచ్చాను" మల్లిబాబు తలవంచుకున్నాడు.

టీపాయిలోంచి తొంగిచూస్తున్న సినిమా పాటల పుస్తకం లక్ష్మణరావు తీసుకుని "మీ మిత్రుడు సినిమాలు బాగానే చూస్తాడనుకుంటా" అన్నాడు.

ఇక అబద్ధం ఆడటం ఇష్టంలేక "తరుచు వెళ్తూ ఉంటాడు" అని జవాబు చెప్పాడు.

"బాగా చదువుకుంటాడా?"

"బాగానే చదువుకుంటాడు."

"వాళ్ళ నాన్న బాగా డబ్బుగలవాడనుకుంటాను."

"నిడదవోలులో పెద్ద వ్యాపారస్థుడు. ఆస్తి బాగానే ఉంది."

మేడ మెట్లమీద ఎవరో పరుగెత్తుకుంటూ వస్తున్న చప్పుడయింది. ఒక కంఠం 'చూడ చక్కని చిన్నదీ – ఆ మేడగదిలో నున్నదీ' అని పాడుకుంటూ లక్ష్మణరావుని చూసి చటున ఆగిపోయి 'మల్లిబాబూ!' అని పిలిచాడు. అతను చేతిలో సిగరెట్టు వెనక్కి పట్టుకుని.

లక్ష్మణరావు ముఖంలోకి మల్లిబాబు బిక్కచచ్చిపోయి చూసాడు. లక్ష్మణరావు ఆ వచ్చిన వ్యక్తిని నఖశిఖపర్యంతం పరికిస్తున్నాడు. మల్లిబాబు ముందుకువచ్చి "బాబూరావులేడు" అన్నాడు.

ఆ కొత్త వ్యక్తి "వస్తే సర్కస్ దగ్గర వుంటాను, రమ్మనమని చెప్పు. వీలయితే నువ్వు కూడా రా" అంటూ వెళ్ళిపోయాడు.

లక్ష్మణరావు లేచి "వస్తాను. సాయంత్రం తప్పకుండా వస్తావు కదూ. ఓహో. అన్నట్టు మర్చిపోయాను. సర్కస్‌కి వెళ్తావు కాబోలు" అన్నాడు.

"అబ్బే లేదు. నేను ఇదివరకే చూసాను. మనింటికి వస్తానులెండి. కాని నాకోసం ఎదురుచూస్తూ ఆగిపోకండి. ఆలస్యం అయితే బీచిలో కలుస్తాను."

లక్ష్మణరావు వెళ్ళిపోయాడు. మల్లిబాబు వీధివరకూ సాగనంపి లోపలికి వచ్చేసాడు.

ఆ సాయంత్రం మల్లిబాబు వెళ్లకూడదనుకొంటూనే ఇల్లు తాళంవేసి ఇంటితాళం ఇంటాయనకి అప్పచెప్పి నేరుగా లక్ష్మణరావు ఇంటివైపుకే దారితీసాడు. కొంత దూరం నడిచిం తర్వాత ఏదో ఆలోచనవచ్చి 'ఎందుకు వెళ్లాలి' అనుకుని ఆగిపోయాడు. అయితే వస్తానని మాట ఇచ్చినందుకు బాధపడ్డాడు. వెళ్లకపోతే అతనేమయినా అనుకుంటాడేమో అనిపించింది. అక్కడ తన్ని అభిమానించేవాళ్లు ఉన్నమాట నిజం. కాని ఒక వ్యక్తిమటుకు ఒక అనుమానంతో అసహ్యకరమైన వాతావరణం అక్కడ సృష్టించి ఉన్నారు. ★

(ఇంకా వుంది)

టీచరు : ఒరే! నీచొక్కాకు ఎన్ని గుండీ లున్నాయిరా?

విద్యార్థి : ఐదుగుండీలండీ!

టీచరు : వాటిలో నేను 3 గుండీలు తీస్తాననుకో! అప్పుడేమౌతుంది?

విద్యార్థి : మానాన్నతంతాడండీ?


ఓ. విఠల్ రావు, బళ్లారి.



ఊసు

తెల తెలవారుతోంది. గంప చంకనెట్టుకొని చెల్లి బుడ్డి కొర్నపల్లె ఊరుదాటి అడవిలో ప్రవేశించింది. వన మంతా వేసవి పూల వాసనలతో గుబాళిస్తోంది.

చెల్లి బుడ్డి అల్లి చెట్టుక్రింద ఆగి, విర బూసిన పూలను చూస్తూ నవ్వుతూ పూలతో నిండివున్న రెమ్మను విరిసింది. రెమ్మనిండా నీలిరంగు పూలు...కమ్మని వాసన! ఆమె ఒకసారి ఒళ్లు విరుచుకొని, తీర్చిదిద్దిన తన



ంగసౌష్ఠవం చూచుకొని, సజీవంగా, సగర్వంగా నిగ్గుపడింది.

రాత్రంతా చిటారు కొమ్మమీద విశ్రమించిన కోరుకోడి 'కొక్కొ-రోకో' అనిపన్నగ మధురంగా కూసి, రెపరెప మంటూ కొమ్మమీదనించి క్రిందికి దిగి, చెల్లి బుడ్డికి అల్లంత దూరంలో నడిచిపోయింది. ఆ కొండ కోడి పుంజును చూచి ఆమె ముచ్చట పడ్డది.

ప్రకృతి మనస్సును మాయచేస్తుంది. ఆ మాయలో వాస్తవిక దృశ్యాల రూపాలు మారినట్లనిపిస్తాయి. ఆ సుప్రభాతాన్ని చెల్లి బుడ్డి ప్రకృతిమాయలో పడ్డది.

అల్లి పూలు తలలో ముడుచుకొని...ఆమె ముందుకు సాగిపోయింది...చెట్లన్నీ ఆకులు రాల్చి, చిగుళ్లు తొడుగుతున్నాయి. వసంత ఋతువు తన శోభను అప్పుడే విప్పుతోంది.

చెల్లి బుడ్డి పదహారేళ్ల కోయ సుందరి. చామనఛాయ! తీర్చిదిద్దిన ముఖం! చక్కని అంగసౌష్ఠవం! కళ్లలో గొప్ప ఆకర్షణ... గులాబీరంగు చీర కట్టుకొని గోచి పెట్టుకొని ఆమె చకచక నడుస్తూవుంటే వనదేవతలా వుంది!

అరమైలు దూరం నడిచి, ఫారెస్టు రోడ్డు ఎక్కుతుండగా ఆమెకేదో హోరు వినిపించింది టక్కున ఆగి ఏదో కారు వస్తోందని ఆమె గ్రహించింది. ఆమెకు కారంటే భయం! ఏమి చేయాలో ఆమెకు తోచలేదు. అంతలోనే రయ్యిమంటూ వస్తున్న జీపుకారు కనిపించింది. ఆమె కంగారుగా రోడ్డుకడ్డం పరుగెత్తి, రోడ్డు దాటుతుండగా, గొప్పి గాలి తూలి బోర్లాపడింది!

జీపు కీచుమంటూ ఆగిపోయింది. డ్రైవింగు సీటులోనించి, కుమార్ క్రిందికి దూకి చిన్న పరుగులో వెళ్లి చెల్లి బుడ్డిని లేవనెత్తి "దెబ్బ తగిలిందా?" అన్నాడు ఆప్యాయంగా.

"లేదు బాబూ...బెదిరితే నేమో?" అన్నది ఆమె.

ఆమె మోకాలి చిప్ప కొట్టుకొనిపోయి నెత్తురు కారుతోంది. కుమార్ దూరముగా పడిన గంపను తెచ్చి ఆమె కందిస్తూ, నెత్తురు కారుతున్న కాలుకేసి చూచి, "అయ్యో! పెద్ద దెబ్బే తగిలింది! రాజా! ఫస్టు ఎయిడ్ బాక్స్!" అని కేక వేశాడు.

కుమార్ కంపౌండరు మందులూకి కట్టు కడుతుంటే చెల్లి బుడ్డి వింతగా అతన్ని చూస్తూ వుండిపోయింది.

"అడివిలోని పెద్దపులి చిరుతపులి నిన్ను చూచి దూరంగా తప్పుకొంటాయి కదూ? అలాగే కారుకూడా నిన్ను చూచి ప్రక్కకు తప్పుకొంటుంది. అనవసరంగా కారును చూచి బెదిరి దెబ్బ తగిలించుకోకూడదు!" అని ఆయన వెళ్లి కారెక్కి స్టార్టుచేసి ముందుకు పోనిచ్చాడు!

చాలసేపటికి చెల్లి బుడ్డికి కాలు నొప్పి తెలిసింది. అప్పటివరకు ఆమె ఆయన్నిగురించే ఆలోచిస్తున్నది. ఆయన స్పర్శవల్ల కలిగిన గిలిగింత ఆమెకు పారవశ్యం కలిగించాయి.

చెల్లి బుడ్డి నెమ్మదిగా వాస్తవికానికి వచ్చింది! అప్పటికి ప్రొద్దుపొడిచింది! అడవంతా వెలుగునీడలతో, అల్లారుముద్దుగా వుంది! ఆమె గబగబానడిచి, ఇప్ప చెట్టు దగ్గరకు చేరుకొన్నది! ఆ చెట్టుక్రిందరాలిన ఇప్పపూవు ఏరడం మొదలుపెట్టింది! ఆమెలో కలిగిన పరధ్యానం మింకా పూర్తిగా తొలిగిపోలేదు! ఒక్కొక్క సంఘటన తాలూకు దృశ్యం మనస్సులో గాఢంగా హత్తుకు పోతుంది.

ఆమె ఆ చెట్టుక్రింద రాలినపూలు ఏరుకొని, మరో ఇప్పచెట్టుదగ్గరకు వెళ్లింది! ఆమె బుట్టనిండా ఇప్పపూవులు ఏరుకొనేటప్పటికి బాగా ప్రొద్దెక్కింది. యీలోపల ఆమె పదిచెట్లు తిరిగింది! అడివిలో కోడి పూవు, కాయ, పండు, అన్నీ అడవుల్లో నివసించే ప్రతి జీవరాశికీ చెందుతుంది! ఈ ఇప్పపూవు పక్షులు జంతువులు కూడ ప్రీతిగా తింటాయి!

చెల్లి బుడ్డి తిరిగి వచ్చేటప్పటికి పదకొండ్న్ సందడిగావున్నది. ఆమెను ఇందాక పడగొట్టిన కారు వాళ్లింటిదగ్గరగావున్న కొండమామిడిచెట్టు క్రిందవుంది! ఆ చెట్టుక్రింద వేసిన పేరాముందు మంచంమీద ఆమె దెబ్బకు కట్టుకట్టిన ఆయన, కూర్చొనివున్నాడు! ఆయనవెంట కారులో వచ్చినవాళ్లు గ్రామస్థులకు సూదిమందు వేస్తున్నారు! ఆమె తండ్రి ఆయనతో ఏదో మాట్లాడుతున్నాడు!

ఆయన్ని చూడగానే చెల్లి బుడ్డి గుండె వేగంగా కొట్టుకొంది! ఆమె నెమ్మదిగా ఇంట్లోకి వెళ్లింది! దొడ్లో ప్రక్కగా కొండ కొన్నలు దంచుతున్న మల్లమ్మ కూతురికేసి చూచి "ఇంత పొద్దెక్కిందేమో?" అని వెంటనే "అక్కడేమిటి?" అన్నది.

"అదా! ఆ చెట్టుక్రింద ఆగిన కారును అడివిలో చూచి బెదిరితే నాకు దెబ్బతగిలింది. ఆయన కట్టు వేశారు!" అన్నది చెల్లి బుడ్డి కళ్లంమీద ఇప్పపూవు ఆరబోస్తూ!

మల్లమ్మ కూతురి కేసోసారి చూచి కొండ జొన్నలు దంచుకోవడం మొదలుపెట్టింది! చెల్లి బుడ్డి ఇప్పపూవు ఆరబోసి...తల్లికి సాయం వెళ్లింది!

* * *

"బాబూ! బాగామదిరిపోయిన కోయ జబ్బు కూడా యీ సూదిమందు వేస్తే నయమౌతుందా?" అని పోగిరెడ్డి డాక్టర్ కుమార్ని ప్రశ్నించాడు.

"తప్పకుండా నయమైపోతుంది! అయితే ఒక విషయం...కోయజబ్బువల్ల మోకాలి ఎముకగాని, మోచేయి ఎముకగాని, పాడైపోయిందనుకో...అలాంటిరోగికి సూదిమందు వేయడంవల్ల, కోయజబ్బు నయమైపోతుందికానీ, ఆ ఎముకమాత్రం...వక్రంగానే వుండిపోతుంది!

"బాబు మా కోయరాజ్యంలోని అందరికీ సూదిమందు వేస్తారా?" అన్నాడు.

"ఆ! ప్రతిపల్లెకువెళ్ళి కోయజబ్బు వున్న వాళ్ళకు సూదిమందు వేస్తాము! మాలాంటి జట్లు చాల పనిచేస్తున్నాయి! మళ్ళా ఒక సంవత్సరము తరువాత వచ్చి, యీసారి మిగిలిపోయిన వాళ్ళెవరైనా వుంటే, సూదిమందు వేస్తాము! ప్రపంచ ఆరోగ్య శాఖవారి సహాయంవల్ల యీ వుద్యమం నడపబడుతోంది!" అన్నాడు కుమార్.

జోగిరెడ్డి అర్థంచేసికొంటు వింటున్నాడు! అతను ఆవూరి పెత్తనదారు! అతనిమాట గ్రామస్థులంతా శిరసావహిస్తారు! చెల్లిబుడ్డి అతనికి ఏకైకపుత్రిక!

గ్రామంలో కోయజబ్బు వున్నవాళ్ళకు, సూదిమందు వేయడం పూర్తి అయ్యేటప్పటికి పన్నెండు గంటలయ్యింది! కుమార్ అతని సహచరులు...స్నానాలు చేసి భోజనాలు చేయడం పూర్తి చేసేటప్పటికి ఒంటిగంట దాటింది!

ఒకగంటసేపు విశ్రమించిన తరువాత రాజు జోగిరెడ్డిని పిలిపించి, నలుగురి కోయవాళ్ళను సహాయం తీసికొని, ఇద్దరు ఇనస్పెక్టర్సుతో కలసి మారాయగూడెం వెళ్ళిపోయారు!

మారాయగూడెం గుట్టలమీద వున్నది! అక్కడకు జీపువెళ్ళే దారిలేదు! ఐతే డాక్టర్ కుమార్ అంతదూరం నడవలేక వెళ్ళడం మానలేదు!

అతనికి వేట అంటే చాలసరదా! కొర్నపల్లె దగ్గర మంచివేట అవుతుంది! అందువల్ల రాజును తక్కిన వాళ్ళను మారాయగూడెం పంపించి అతను కొర్నపల్లెలో వుండిపోయాడు!

చెల్లిబుడికి మధ్యాహ్నం గటిక (జొన్న పిండితో తయారుచేసిన జావవంటిది) సహించలేదు! ఏవేవో తీయని తలపులతో ఆమె మనస్సంతా నిండిపోయింది! కొండ మామిడిచెట్టు క్రింద గుడారం ముందు వెదురు మంచంమీద కూర్చొని చదువుకొంటున్న కుమార్‌ని మాటిమాటికీ చూడాలనే కోరికను ఆమె అపుకోలేక పోతోంది!

కాస్త ప్రొద్దువాలిన తరువాత కుమార్ తుపాకీ తీసికొని అడవికి వెళ్ళడం చెల్లిబుడి చూచింది! ఆ యనతో ఆమెతండ్రి తోడు వెళ్ళాడు!

కుమార్ వెళ్ళిన తరువాత చెల్లిబుడ్డి మనసు అబాధతో నిండిపోయింది. దేనినో చాప్రియమైన దానిని పోగొట్టుకొన్న అభం

ఔను

తృప్తి ఆమెలో అణువణువుకు వ్యాపించింది.

"ఇప్పపక్కు ఏరుకోవడం మానుకొంటివా" అన్న మల్లమ్మ హెచ్చరిక వాలకించి చెల్లిబుడ్డి "ఇదో పోతున్నా" అనిలేచి గంప ఏరుకొని అడవికి బయలుదేరింది!

కోయ లందరూ, ఇప్పపూవు ఏరుకొని ఎండబెట్టి అమ్ముకొంటారు! ఒక్కొక్క కుటుంబము అడివిలోని కొన్ని ఇప్పచెట్ల దగ్గర శుభ్రంచేసికొని, ఆచెట్ల క్రింద రాలిన పూవు ఏరుకొంటారు! ఒకరు ఏరుకొంటున్న చెట్టు దగ్గర రాలిన పూలకోసం మరొకరు ఆశపడరు! అది వాళ్ళ కట్టుబాటు!

చెల్లిబుడ్డి మొదటిచెట్టు దగరకు చేరుకొనేటప్పటికి ఎండకాస్త తగ్గింది! ఆమె గంప క్రిందపెట్టి పూవు ఏరి అందులోనింపుతోంది! కానీ ఆమె ఆలోచనలన్నీ కుమార్ మీదే వున్నయి! ఉదయం అతను కట్టిన కట్టును ఒకసారి తడిమిచూచుకొని, అతని స్పర్శవల్ల కలిగిన అనుభూతి తాలూకు జ్ఞాపకాన్ని తలుచుకొని మురిసిపోయింది!

చెల్లిబుడ్డి వరసగా నాలుగు చెట్లక్రింద రాలిన పూవు ఏరుకొని, ఐదో చెట్టుక్రిందకి వెళ్ళి గంపదించుకొని, పువ్వు ఏరుకొంటోంది.

కాస్త దూరంలో మండలు అడ్డుపెట్టిన 'మాటు'లోంచి లేచినకుమార్ "నావేటంతా పాడుచేశావు" అన్నాడు నవ్వుతూ!

ఆమె తృళ్ళిపడి కుమార్‌నిచూచి "మీరిక్కడున్నారా?" అన్నది అప్రయత్నంగా. వెంటనే ఆమె ముఖం వికసించింది!

"నీకోసమే మాటువేసికొనికూర్చున్నాను" అన్నాడు కుమార్ ఆమెను సమీపిస్తూ!

"మాటులో చిక్కుపడితిని" అని ఆమె ఇప్పపూవు ఏరడం మానేసి, సిగ్గుపడింది.

కుమార్ ఇప్పపూవు ఏరి ఆమె గంపలో వేయసాగాడు! ఆమె అతన్ని గమనిస్తూ నిల్చొన్నది.

"నీ కాలినొప్పి పోయిందా?" అన్నాడు కుమార్.

"ఆ" అన్నది చిరునవ్వుతో.

"కుమార్ నవ్వుతూ "నీ పేరేమిటి?" అని అడిగాడు.

"చెల్లమ్మ" అన్నది.

"అదేం పేరు? బాగుండలేదు! పువ్వు అంటే నీ అందానికి తగిన పేరై వుండేది!" అన్నాడు.

"నాదేం అందంలెండి!" అన్నది చెల్లమ్మ.

"నీకిలా తెలుస్తుంది" అన్నాడామె కళ్ళల్లోనికి చూస్తూ...

ఆమె సిగ్గుపడి తలవంచుకొంది......

ఆ ఇప్పచెట్టుక్రింద రాలినపూలు ఏరడం పూర్తి అయ్యాక ఇద్దరు కలసి మరోచెట్టు దగ్గరకు వెళ్ళారు.

"నేను ఏరుకొంటాను లెండి. మీకెందుకు కష్టం!" అన్నది చెల్లమ్మ.

ప్రపంచములోని స్త్రీలంతా ఒక్కటే. పురుషుడు కష్టపడుతుంటే సహించలేరు అనుకొన్నాడు కుమార్!

కుమార్‌ని వంటరిగా ఒదిలేసి, తనతండ్రి కల్లు త్రాగడానికి వెళ్ళిపోయాడన్నమాట పాపం ఆయన దారితప్పిపోతే ఏమయ్యేదా అని ఆలోచిస్తున్నది చెల్లమ్మ!

పరధ్యాన్నంతో ఇప్పపూవు ఏరుతూ ఒకరి నొకరు ఢీకొన్నారు! ఇద్దరు నవ్వుకొన్నారు. కుమార్ "నేనంటే నీకు ఇష్టమేనా?" అన్నాడు.

ఆమె తల ఆడించి సిగ్గుపడింది.! కుమార్ ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు.

ఒక నిమిషం తరువాత "గంగమ్మతల్లి! మొక్కుదాం" అన్నది చెల్లమ్మ.

"గంగమ్మ మీ దేవతా?" అన్నాడు.

"ఔను!"

"ఐతే పద!" అన్నాడు!

ఆమె చేయిపట్టుకొని, ఇద్దరు ఆనందంతో తేలిపోతు చిన్నగుట్ట ఎక్కి, పెద్ద బండమీద నడుస్తున్నారు! కాస్త దూరంలో వున్న రాతివిగ్రహాన్ని చూపించి "అదిగో గంగమ్మ తల్లి" అన్నది చెల్లమ్మ!

రచయితలకు విజ్ఞప్తి

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం కథలు గేయాలు చిత్రాలు మున్నగునవి పంపేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలు గమనించాలని కోరుతున్నాము:

ప్రచురణకు అంగీకరించని పక్షంలో తిరిగిపంపేనిమిత్తంస్టాంపులు అతికించిన చిరునామాఉన్న కవరు వాటితోబాటు పంపడం అవశ్యకం. లేకపోతే వాటిని తిరిగి రచయితలకు పంపడం సాధ్యం కాదు. ఏమైనా త్రిప్పిపంపిన రచనలు చేరేటట్లు చూడవలసిన బాధ్యత సంపాదకులదికాదు.

ప్రచురణకు అంగీకరించిన సందర్భంలో ముందుగా ఆసంగతి రచయితలకు తెలియపరచడం జరుగుతుంది.

ఏ సందర్భంలోను రచనలు మున్నగు వాటి విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం సాధ్యంకాదు.

రచనలు మున్నగువాటినిగురించి సంపాదకుల అభిప్రాయాలు తెలియపరచడం జరుగదు. —సంపాదకుడు

మొదటి బహుమతి కార్టూన్



"కోతిమందికి అరసున్నాలు కూడ వచ్చాయి నాన్నా."

చిత్రకారిణి: కుమారి ఎమ్. సరోజిని.

వాళ్లు ఆ దేవతను సమీపించి, కళ్లుమూసికొని నమస్కరించారు! చెల్లమ్మ అంత భక్తితో ఎప్పుడూ గంగమ్మకు మొక్కలేదు!

తరువాత చెల్లమ్మ కుమార్‌ని కోస ముందుకు తీసికొనివెళ్ళి "ఈ మడుగునే గంగమ్మమడుగంటారు! వచ్చే పున్నమికి ఇక్కడ పెద్దపండుగ చేస్తాము" అన్నది.

కుమార్ ఆమె కన్నుల్లోనికి చూస్తు వింటున్నాడు!

"రండి వెళదాం" అన్నది చెల్లమ్మ!

ఇదరు పల్లె చేరేటప్పటికి...వెన్నెల కాస్తోంది.

కుమార్ భోజనము చేసి, గుడారమునుందు మంచం వేయించుకొని, పడుకొన్నాడు! మామిడిచెట్టు నీడ, వెన్నెల్లో స్పష్టంగా, కనిపిస్తోంది! ఆ నీడను పరికిస్తూ, కుమార్ చెల్లమ్మనుగురించి ఆలోచిస్తున్నాడు. ఆమెలో మంచి ఆకర్షణ అందంవున్నాయి! ఆ అమాయకముతో మెరిసే కన్నుల్లోని కాంతే...కుమార్‌ని ఎక్కువగా ఆకర్షించింది.

నాగరికతా ప్రపంచానికి దూరంగా, ప్రశాంతమైన మన్యంలో...అమాయకంగా పరిఢవిల్లుతోన్న చెల్లమ్మను చూచిన మొదటి క్షణంనించీ, అతని మనస్సులో ఒక గొప్ప ఆకర్షణ రేగింది! దాని పర్యవసానమేమౌతుందోగాని, అతను ఆమె — చాల తొందరగా సన్నిహితులయ్యారు! తలచుకొంటే కుమార్ నమ్మలేకుండా వున్నారు!

అకస్మాత్తుగా, అతని ఆలోచన కంతరాయం కలిగింది...పల్లెలో...ఒకమూల ఆడవాళ్ళమధ్య కజ్జా రేగింది!

"నీ కాలు పులికీక...నీ కళ్ళల్లో ఏదుపంది ముళ్లతో పొడవ..." అంటు తిడుతోంది ఒక స్త్రీ.

దానికి జవాబుగా "నిన్ను కణుసు... కొమ్ముతో పేయ...చిరుత పులి నీ గ్రుక్క పీక..."

"నీ మగవాడు పులివేటలో...పులినోటపడ...! నిన్ను దుప్పి పోతు కొమ్ముతో దూయ."

అలా వాళ్ళల్లో వాళ్ళు తిట్టుకొంటున్నారు...!

నెమ్మదిగా పల్లె మాటుమణిగింది! అతని ఆలోచనలు మాత్రంసాగి పోతు నేవున్నాయి! అడవినించి తిరిగివస్తున్నప్పుడు, కుమార్ ఆమెను రాత్రికి కలుసుకోమని కోరాడు! ఆమె తల ఊగించింది! ఇప్పటి కామె వచ్చేవేళయ్యింది! అతనిలో ఏదో తీవ్రమైన, ఆవేశం ఓర్చుకోలేని తనపుట కాంతి, పెరిగిపోతోంది!

కాసదూరంలో కోగిరెడ్డి గుడిసె వెన్నెల్లో స్పష్టంగా కనిపిస్తోంది! [illegible] కనిపించింది! ఒకరూపం [illegible] వచ్చింది! ఆ రూపం చెల్లమ్మదనికుమార్‌కు తెలుసు! అతనిగుండె వేగంగా కొట్టుకోసాగింది!

కుమార్‌లేచి, ఆమె కెదురువెళ్ళాడు! ఇద్దరు కలసి మౌనంగా, అడవివైపు బయలుదేరారు! వాళ్ళ మనస్సులలో రేగుతున్న భావాల్ని విడదీయడం కష్టం! ఇద్దరు శశాంకుని వెన్నెల్లో, అడివి నడిచి, తాల్పేరు ఇసుకతిన్నెలు చేరుకొన్నారు!

అక్కడే ఆ తెల్లని ఇసుకమీద, చందమామ వెన్నెల్లో చల్లమ్మ తొలిసారిగా తన కన్యాత్వం కోల్పోయింది! ఐతే మళ్ళీ వచ్చే గంగమ్మ పండగలోపునేవచ్చి తనను పెండ్లి చేసికొంటానని కుమార్‌తో బాస చేయించింది! కుమార్ వనదేవతలు — గంగమ్మతల్లి సాక్షిగా వాగ్దానంచేశాడు! ఆమె పరవశంతో అతని కాగిల్లో కరిగిపోయింది.

చందమామ వాలిపోయాడు! వేకువఝాము దగ్గరపడింది! ఇద్దరులేచి, గ్రామానికి బయలుదేరారు!

అడవి దాటుతుండగా, చెల్లమ్మ, "మీరు అన్నమాట తప్పితే ఏమౌతుందో తెలుసునా?" అన్నది.

"ఏమౌతుంది?" అన్నాడు కుమార్ పరధ్యాన్నంగా!

"ఆ పున్నమినాటి రాత్రి గంగమ్మ మడుగులో నా శవం తేలుతుంది!" అన్నది.

కుమార్ ఆమెను దగ్గరకు తీసుకొని "ఛా! అలాంటి మాట అనకూడదు! నేను అన్నమాట తప్పను!" అన్నాడు!

ఆమె మాట్లాడలేదు! వెన్నెల్లో ఆమె అతని ముఖంలోని భావాన్ని గుర్తించలేకపోయింది! ఆ అమాయకురాలు ఇద్దరిమధ్య వున్న తారతమ్యాలు ఊహించలేకపోయింది!

తెల్లవారింది! చెల్లమ్మ ఇప్పపూవు ఏరడానికి వెళ్ళలేదు! రాత్రి ఆనందంనించి ఆమెకు మెలకువ వచ్చింది.

కుమార్ ప్రభాతాన్నే నిద్రలేచాడు! రాత్రంతా అతనికి కలలావుంది! మధురమైన కల! ఆ మాధుర్యాలలోనించి తేరుకొని వాస్తవానికి వచ్చాడు! డ్రైవరును పిలిచి, ఆఫీసు పైల్సు తెప్పించాడు!

"అయ్యా! పెత్తనదారు కూతురు కాఫీ తెచ్చిందండి!" అన్న డ్రైవరు మాటలకు, కుమార్ తలెత్తి చెల్లమ్మను చూశాడు! ఆమె సిగ్గుతో... చిరునవ్వుతో... కాఫీ అందించింది! ఆ ముఖంలోని క్రొంగ్రొత్త ఆనందం, అందం అతని మనస్సుని గిలిగింతలు పెట్టాయి!

చెల్లమ్మకు, కాఫీచేయడం సరిగ్గా రా

ఔను

యుడు! ఐనప్పటికీ ఆమెకు, అతనికి కాఫీ చేసి ఇవ్వాలనిపించింది. స్త్రీకి పురుషుడి, సౌఖ్యాలను, కూర్చాలనే ఆసక్తి ఆత్మలో నించి పొంగివచ్చే ఆవేశం!

చెల్లమ్మ డ్రైవరును అడిగి, పంచదార, కాఫీపొడి తీసికొన్నది! స్వయంగా ఆవు పాలు పితికింది! గిన్నె తెల్లగా తోమి, నీళ్లు కాచి, అందులో కాఫీపొడివేసి డికాక్షను తీసింది! పాలు పొయిమీద పెట్టి డికాక్షను వడకట్టి ... పాలు కాగిన తరువాత ... కాఫీ తయారుచేసి పంచదార వేసింది! ఆమెకు తెలియక పాలు ఎక్కువపోసింది!

పాలు ఎక్కువయినా, కాఫీ రుచిగానే వుంది! కుమార్ కాఫీ మెచ్చుకొంటుంటే ఆమె మురిసిపోయింది.

* * *

మారాయగూడెం వెళ్ళిన 'పార్టీ' మధ్యాహ్నం మూడుగంటలకు తిరిగివచ్చారు. ఒకగంట విశ్రాంతి తీసికొన్న తరువాత టీ త్రాగి అందరు సర్దుకొని బయలుదేరారు! ఆ రాత్రికి వాళ్లు వెంకటాపురం వెళ్ళాలి! భోజనానికి వస్తామని వెంకటాపురం దివాణంగారికి మాట ఇచ్చారు! ఆ రోజుకు ఆగిపొమ్మనమని చెల్లమ్మ కుమార్‌ని మౌనంగా వేడుకొన్నది! కానీ ఫలితము లేకపోయినది. జీపు నడుపుతూ కుమార్ చెల్లమ్మనుగురించే ఆలోచిస్తున్నాడు.

మరునాడు ప్రొద్దున్న చెల్లమ్మ ఇప్పపూవు ఏరుకొంటోంది! ఆమె మనస్సంతా, ఏదో తెలియని వేదనతో నిండిపోయింది. తనెంతగా వేడుకొన్నా కుమార్ ఆగకుండా వెళ్లిపోయాడు ... ఆయనకెన్ని పనులున్నాయో ఏమో? లేకపోతే ... ఆయన తప్పకుండా ఆగిపోయివుండును! ఆమెకు, తనమీదా, ఆయనమీద సమానమైన జాలి కలిగి నవ్వుకొన్నది...తరువాత ... అకస్మాత్తుగా ఇప్పపూవు ఏరడం మానివేసి, రాత్రి తాము కలుసుకొన్న తాల్పెరు, ఇసుకతిన్నెల వైపు పరుగెత్తింది ... ఆ తెల్లని ఇసుకలో, రాత్రిజాడలు చూచుకొని ... సిగ్గుతోను ... ఆనందంతోను...మురిసిపోయింది.

తరువాత ప్రతిరోజు...ఆమె 'అజాడలు' చూడ్డానికి వెళ్లేది. కాని ఒకనాడు సాయంకాలము పెద్ద గాలివానవచ్చి మధురమైన ఆ చిహ్నాల్ని చెరిపివేసింది! మరునాడు చెల్లమ్మ వెళ్లి చూస్తే...నున్నని ఇసుకతిన్నె కనిపించింది! ఆమెకు దుఃఖము పొంగి వచ్చింది. చాలాసేపు ఆమె వెక్కి వెక్కి ఏడ్చింది!

వేసవి వెళ్లిపోయింది! వర్షాకాలము

వచ్చింది! తాల్పేరు వరదలతో పొంగి పొరుతోంది. చెల్లమ్మ ఆ ఏటిగట్టుమీద నిల్చొని నీళ్ళల్లో మునిగిపోయిన మధురస్మృతులను తలుచుకొంటోంది!

* * *

వెన్నెల కాస్తోంది! చల్లని పైరుగాలి వీస్తోంది! పాపికొండల మీద వున్న రావిగూడెం ఫారెస్టుబంగాళాముందు కుర్చీలు వేయించుకొని, కుమార్ అతనితోటి ఉద్యోగులు కబుర్లు చెప్పుకొంటున్నారు!

కొండలమధ్య చిన్న గుట్టమీద రావిగూడెం ఫారెస్టు బంగాళా కట్టారు! ఆ బంగళాలో కూర్చుంటే కొండలమధ్యను చిక్కుబడిపోయినట్లనిపిస్తుంది! కుమార్ తనజట్టుతో రెండు రోజులనించీ ఆ బంగాళాలో మకాంచేసి చుట్టుపట్ల గ్రామాల్లో సూదిమందు వేస్తున్నాడు!

కొండల దిగువనున్న కొరుటూరుకు వెళుతున్న ఫారెస్టుగార్డు, బంగాళాలో లైట్లు చూచి అక్కడికి వచ్చాడు! రాజా ఆ అగంతకుడ్ని ప్రశ్నించి వివరాలు తెలుసుకొని "ఇంత రాత్రివేళ ఇంకేమి వెళతావులే! భోజనంచేసి ఇక్కడే పడుకో, ప్రొద్దున్నే లేచి వెళ్ళవచ్చును" అన్నాడు.

ఫారెస్టుగార్డు కృతజ్ఞతతో అంగీకరించాడు!

రాజా వంటవాడిని పిలిచి, గార్డుకు భోజనం పెట్టమని ఆదేశించాడు! వాళ్ళిద్దరు వంటశాలవైపు వెళ్ళిపోయారు!

మళ్ళీ అందరు కబుర్లుచెప్పుకోవడం ఆరంభించారు! కోయవాళ్ళ, ఆచార వ్యవహారాలు, నీతినియమాలు, మొదలైన విషయాలనుగురించే కబుర్లు చెప్పుకొంటున్నారు! పరిసరప్రదేశాల ప్రాబల్యం మానవుల మనస్సులమీద ఎక్కువగా పనిచేస్తుంది.

"అయ్యగారు, నేనో జరిగినకథ మనవి చేస్తాను వింటారా?" గార్డు మాటలు విని అంతా అతనివైపు చూశారు! భోజనంచేసి ఎప్పుడువచ్చాడోగాని, వరండా మెట్లమీద కూర్చొని వున్నాడు!

"చెప్పవోయి వింటాను" అన్నాడు రాజా!

గార్డు కొస్త ముసలివాడు! గొంతుక సవరించుకొని చెప్పడం మొదలుపెట్టాడు!

"తేగడకు పన్నెండుమైళ్ళ దూరంలో కొర్నపల్లె అనే కోయగ్రామం వుంది! నేను చెప్పబోయే కథ ఆవూరిలో నే జరిగింది! ముప్పయి సంవత్సరాల క్రితం మన్యపు ప్రాంతాలలో ఇంతమంది పల్లపువాళ్ళు తిరిగేవాళ్ళు కాదు. ఇన్ని రహదారులు లేవు.

"కొర్నపల్లెకు మంగిరెడ్డి పెత్తనదారు. అతనే ఆ వూరికి కాస్తో కూస్తో మోతుబరి! ఎవరువచ్చినా అతనింటే బసచేసేవారు. అతనికి ఒక కొడుకు ఒక కూతురు ఇద్దరే సంతానం. కొడుకుపేరు రామిరెడ్డి, కూతురు పేరు గంగమ్మ. గంగమ్మ చాల చక్కనిది! ఆమెను కోయకన్నె అంటే ఎవరూ నమ్మలేరు. ఐతే ఆమె కట్టుబొట్టు అంతా కోయతీరే పల్లెలోని వయసువచ్చిన యువకులంతా ఆమె చిరునవ్వుకోసం చిరుమాపుకోసం తపించేవారు కానీ "మెకు చంద్రం అంటే ప్రాణం. చంద్రానిది దుమ్ముగూడెం. అతని తాతతండ్రుల నాటినించీ కోయపల్లెల్లో చిల్లర వ్యాపారం




ఆమె చెమటకాయలతో ఎంతో బాధపడేది...

జాన్సన్స్

ద్వివిధ చికిత్స ఆమెకు స్వస్థత కలిగించింది!

చెమటకాయల వలన కలిగే దురదను మరియు అసౌఖ్యమును జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సోప్ మరియు పౌడరు వాడి మీరు ఎంతో సులభముగా పోగొట్టుకోగలరు! ప్రాముఖ్యముగా రోగనిరోధకమైన జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సోప్ మూసుకొనిపోయిన సూక్ష్మ రంధ్రములను శుభ్రపరచి వాటి వలన కలిగే చెమటకాయల అసౌఖ్యమును పోగొట్టును. చల్లదనమునిచ్చే జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు మిమ్మల్ని ఎంతో హాయిగావుండేలా ఉంచుతుంది!



జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సోప్ మరియు పౌడర్—

కాటిని రెండింటిని వాడండి!

జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

చంద్రం వ్యాపారం మీద వచ్చినప్పుడల్లా, మంగిరెడ్డి ఇంట్లో బసచేసేవాడు. చంద్రానికి గంగమ్మకు స్నేహం, అతను వారింట బసచేయ డంవల్లనే వృద్ధి అయింది. అలా వాళ్ళ స్నేహాన్ని ప్రేమగా రూపొందించుకొన్నారు" గార్డు కథ చెప్పడం ఆపి చుట్ట వెలిగించుకొన్నాడు. అందరు కథదీక్షగా వింటున్నారు. కుమార్ మనస్సులో ఏదో రింగుమన్నది ఏదో సంచలనం మొదలయ్యింది. గార్డు మళ్ళీ మొదలుపెట్టాడు, "కొర్నపల్లికు దగ్గరలో పేటమడుగువుంది. అది ఒక కొండకాలువవల్ల ఏర్పడినది! ఆ మడుగు ప్రక్కనే ఒక గుట్ట వున్నది. ఆ గుట్టమీద కూర్చుంటే చుట్టు పక్కని దృశ్యం ప్రత్యక్షమౌతుంది. చంద్రం గంగమ్మ ఆగుట్టమీద గంటల తరబడి గడిపేవారు!

క్రమక్రమంగా వాళ్ళ సంగతి గ్రామంలో తెలిడానికి కారణమైంది. గ్రామస్థులు మంగి రెడ్డిమీద ఒత్తిడి తెచ్చారు! అందుకు ఫలితంగా ఒక రోజున కులపెద్దల సమావేశం ఏర్పాటైంది! చంద్రాన్ని గంగమ్మను వాళ్ళ రహస్య సమావేశాలనుగురించి ప్రశ్నించారు! వాళ్ళు దాచకుండా వున్నదున్నట్లు పెద్దలకు విన్నవించారు! పెద్దలు ఆలోచించి, చంద్రాన్ని గంగమ్మను పెళ్లి చేసుకోవాలని తీర్మానించారు. వాళ్ళ కులాచారము ప్రకారము గంగమ్మకు వంద రూపాయలు 'తప్పు' వేశారు. చంద్రం గంగమ్మ తరుపున 'తప్పు' చెల్లించి ఆమెను పెళ్లిచేసుకొంటానని పెద్దలకు మాట ఇచ్చాడు! గంగమ్మ పొంగిపోయింది! మంగిరెడ్డి మనస్సు కుదుటపడింది!


సంవత్సరాది వున్నమినాడు పెళ్లికి ముహూర్తం ఏర్పాటుచేశారు! ఆనాటికి తిరిగివస్తానని, చంద్రం కాబోయే మామతో చెప్పి ఆ మరునాడు దుమ్ముగూడెం వెళ్లిపోయాడు!

ఆ రోజు రాత్రే చంద్రానికి గంగమ్మకు పెళ్లి! కొర్నపల్లె గ్రామమంతా చాల సందడిగా వున్నది! చుట్టుపట్ల గ్రామాలనించి చుట్టాలు చాలమంది వస్తున్నారు! వచ్చినవాళ్లు కులాచారం ప్రకారం...కోళ్ళో, మండో, గింజలో, పప్పులో ఏదో ఒకటి తెస్తున్నారు!

మంగిరెడ్డి పెళ్లి ఏర్పాట్లు చాల ఉత్సాహంగా చేస్తున్నాడు;

పొద్దుపోయింది ఎక్కడా లేదు! అసలు అతను రాత్రే రావలసిన మాట! మంగిరెడ్డి ఇద్దరు మనుష్యుల్ని ఎదురు పంపాడు.

అస్తమించింది! పెళ్లి వారింకా రాలేదు. ఎదురు వెళ్లినవాళ్లు తిరిగి రాలేదు! చుట్టాల భోజనాలయ్యేప్పటికి ప్రొద్దు వాలిపోయింది!



చిత్రకారుడు: శ్రీ ఎ. నారాయణస్వామి.

గంగమ్మ ఆటవికుల సాంప్రదాయం ప్రకారం అలంకరించబడి గదిలో కూర్చొన్నది. చంద్రం రాకపోవడానికి గల కారణం ఆమెకూడా ఊహించలేకపోతోంది. ఆలస్య మౌతున్నకొలదీ ఆమెలో ఆత్రుత హెచ్చుతోంది!

చంద్రంకోసం వెళ్లిన మనుష్యులు సంధ్య వేళకు వరదయ్యను వెంటబెట్టుకొనివచ్చారు! వరదయ్య కోయపల్లెల్లో మంచం మిఠాయి అమ్మకొనే చిల్లరవర్తకుడు! అతనిది దుమ్ముగూడెమే!

అతనుచెప్పిన కబురువిని మంగిరెడ్డి నిలువునా కూలబడ్డాడు! "బాబు చంద్రం ఇంక రాడు! మీ అమ్మాయిని పెళ్లిచేసికోవడం అతని పెద్దలకు ఇష్టంలేదు! అతన్ని బలవంతాన్న దిగువుకి తీసుకుపోయారు..." అన్నాడు.

అందరూ ఆశ్చర్యపడ్డారు! "పల్లపువాడిని నమ్మకూడదు" అన్నారు. సాధారణంగా కోయవాళ్ళలో ఏ పెళ్లి అలా ఆగిపోదు! అప్పు డేమిచేయాలనే ప్రశ్న వచ్చింది! అంత ప్రయత్నము వృధాకావలసినదేనా!

"గంగమ్మను నేను చేసికొంటా మంగిరెడ్డిమామా" అన్నాడు సోమిరెడ్డి! సోమి

(47-వ పేజీ చూడండి)



వనితాలోకం

స్త్రీలు, పురుషులూ

చిన్నతనంలో మిత్రలాభం చదువుకున్నప్పుడు "లోకమునందు మాత, పిత, మిత్రుడు వీరు ముగ్గురే హితులు. తక్కిన వారు ప్రయోజనమును బట్టి హితులగుచున్నారు." అనే వాక్యాలు చదువుకున్నాను. "భార్యాభర్తలు కూడా ఒకరికొకరు హితులేకదా! దాన్ని ఋజువుచేయడానికి అనేకకథలూ, గాథలూ ఉన్నాయి. ఈమాట ఈయన ఎందుకు చెప్పలేదూ!" అనిపిస్తూ ఉండేది. కాని ఆలోచించగా భార్యాభర్తల సంబంధంకూడా మిత్రత్వమే కదా! అనిస్ఫురించింది. సృష్టిలో తల్లీ, కొడుకూ, సోదరుడూ మొదలైన వాళ్ళంటే రక్తసంబంధంవల్ల ఒకరంటే ఒకరికి ఆత్మీయత కలగడం సహజం. కాని స్నేహం అనేది వీటికిమించిన అపూర్వమైన బంధం అని చెప్పాలి. అదే భార్యాభర్తలుగా ఉన్న స్త్రీపురుషులమధ్య పతాకస్థానాన్ని పొందుతుంది. ఎవరికైనా జీవితంలో సౌఖ్యంఅనేది సాధారణంగా వారిదాంపత్య జీవితంపై ఎక్కువ ఆధారపడి ఉంటుంది. అందుకనే వివాహం అనేది ప్రతివ్యక్తీ కూడా నిశితంగా ఆలోచించి అతిజాగ్రత్తగా ఏర్పరుచుకోవలసినబంధం. నిర్మలమైన ప్రేమానురాగాలు కూడిఉన్న దాంపత్యాలు వసంతవనంలా కలకలలాడుతూ ఉంటాయి. కర్కశమైన కాళరాత్రుల్లో కూడా చల్లని వెన్నెలలు కురిపిస్తాయి. ఎన్నికష్టాలొచ్చినా మబ్బుల్ని దాటే చందమామలా దాటిపోతూనే ఉంటాయి.

కాని కాలం గడచినకొద్దీ మానవజాతికి గతించిన అనేకమంది వ్యక్తులజీవితాలూ, వాటి కష్టసుఖాలూ అనుభవంలో మైలురాళ్లలా మిగిలిపోయినా, తప్పటడుగులు ఆరోజూకారోజూ ఎక్కువ అవుతున్నాయే గాని తగ్గటంలేదు. ఈ రోజుల్లో "ఏలోటూ లేని వివాహబంధం స్త్రీపురుషులమధ్య ఎలా కలపాలి!" అన్నది సమస్యగా పరిణమిస్తోంది. భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగా ప్రేమించుకొని శరీరాలు వేరైనా మనసొకటిగా మెలిగే దాంపత్యాలు చాలా అరుదైపోయాయి. పెద్దలు చూసిచేసే పెళ్ళిళ్ళలో "ఆనాడు మీనాన్న ఇస్తానన్న వెయ్యిరూపాయలు ఇప్పటివరకూ ఇవ్వలేదు. ఏమిటి ఆయన ఉద్దేశ్యం!" అని అయిన వాళ్ళందరినీ వదులుకొని భర్తతో కాపురం చేద్దామని వచ్చిన పదహారేళ్ళ వనితను నానామాటలూ అని గాయపరచడమో, లేకపోతే మావాడు ఆడబ్బు ఇచ్చేదాకా కాపురం చెయ్యడని రాయబారాలు జరపడమో జరుగుతోంది. ప్రేమ వివాహాలని,

ఎ. నాగలక్ష్మి

ఇంకా ఫోర్సుగా చెప్పాలంటే లవ్ మారేజస్ అనీ స్త్రీపురుషులిద్దరూ కోరి చేసుకొన్న పెళ్లిళ్లు పదిహేనణాల స్నోసీసాకోసం, రూపాయి పౌడరుడబ్బాకోసం పెడాకులుగా మారి విడాకులకి దారి తీస్తున్నాయి. ఇంకా విడాకులు మనదేశంలో బాగా పేరుసంపాదించలేదనుకోండి. అయినా నూటికొకరూ,కోటికొకరూ విజయవంతంగా దాంపత్య జీవితాలు గడిపినప్పటికీ, మిగిలిన వారిలో ఆశించిన ఫలితాలు అందటంలేదు.

వివాహం నేటి మనసమాజంలో ఆడపిల్లల తండ్రులకి మోయరాని బరువైపోయింది. ఒకనాడు వివాహంలో ఒకరంటే ఒకరికి అభిమానంతో ఇచ్చుకొనే కానుకలు, నేడు వివాహంఅనే వ్యాపారానికి బేరాలయ్యాయి. "మావాడు ఇంటరులో రెండు పార్టులు ప్యాసయ్యాడు. ఆగ్రూపు రేపు సెప్టెంబరుకు కట్టి ఎలాగూ ప్యాసవుతాడు. వాడికి ఈమాత్రం కట్నంలేకపోతే ఎలాగ?" అంటే ఏమిటంటారిది? దూళ్ళ బేరంలా లేదూ! ప్రాచీనుల భావాలను బూజుపట్టినవని పరిహసించే ఆధునిక మానవుడి మనస్తత్వం ఇంత సంకుచితమా! ఏమో! ప్రాచీన కాలానికి నేటికి నాగరికతలో ఎంతో అభివృద్ధి ఉండవచ్చు, కాని ఇటువంటి సామాజిక విషయాల్లో మాత్రం మానవుడు నానాటికీ వెనుకబడుతున్నాడనే అనిపిస్తోంది. వివాహం లాంటి పవిత్ర బంధాలకి కట్నాలలాంటి ముళ్ళకంపలు చుట్టబెట్టేటప్పటికి వాటి పవిత్రతే పోతోంది. వాటి ఫలితాలు కూడా అలాగే ఉంటున్నాయి. ఇస్తానన్న కట్నంలో కొంత ఇవ్వలేదని

సరళ సలహా!

ఆనవాయితీలు అతి అయిపోయి మన జీవనవిధానానికి ప్రతిబంధకాలు కావడం నిజంగా విచారకరం. అన్నిటికీమించి ప్రతిచిన్న విషయానికి అతి అడ్డువస్తోంది.

కొన్ని అసలే కదిలించటానికి కాదనటానికి వల్లకానివి. వల్లమాలినవీను!

అందులో మూఢమి పట్టింపు ఒకటి. దీనివల్ల కావలసిన పనులెన్నో కావడం జాగు అయిపోవటం, నేటి మన జీవన పరిస్థితులకు పరోక్షంగా ఆటంకం కలగడం జరుగుతున్నది.

మూఢమిని ఏవగించుకొనడంవల్ల పెద్దలకు సరళ విరళగా కన్పించినా మరోమాట. ఆషాఢంలో కొత్త పెళ్లికూతురు అత్తవారింటో ఉండకూడదనే పట్టింపుమాత్రం ఎందుకు? మూఢమతీ, ఆషాఢభూతి అని అంతా అన్నాసరే అతి ఆచారాలు మన పాలిటి అత్యాచారాలు అవుతున్నమాట నిజం. అవి అరికట్టాలి.



వివాహం జరిగిన తరువాత చెడిన కాపురాలూ చూశాను. ఆడపిల్లలు పెళ్ళిళ్లుచేసి అడుక్కుంటూన్న వాళ్ళనీ నేను చూశాను. బడి పంతులు లాంటి మధ్యతరగతి మనుష్యులు ఆడపిల్ల పుట్టిందంటే కృంగిపోతున్నారు. లోకంలో ఆడపిల్లల తండ్రులూ మగపిల్లల తండ్రులూ అని రెండు తెగలుగా ఉన్నారని అనుకో నక్కరలేదు. ఒక తండ్రికే ఆడపిల్లలూ మగపిల్లలూ ఉండవచ్చు. "మా అమ్మాయికి ఇంత కట్నం ఇచ్చుకోలేను. మొర్రో!" అనే మహానుభావుడే తన కొడుకు పెళ్లికి దానికి నాల్గురెట్లు రాబట్టడానికి ప్రయత్నిస్తాడు. దున్నేటప్పుడు దూడల్లోకి మేసేటప్పుడు ఎదుల్లోకి అన్న సామెతగా. ఇవి పెద్దలుచేసే పెళ్లిళ్లు.

ఇకపోతే ప్రేమ వివాహాలు. మాటాడితే లవ్ ఈజ్ బ్లైండ్ అంటారు. ఆ గుడ్డిది నేటి లవ్. అంటే పూర్వాశ్రమంలో మోహం. కాని నిజమైన ప్రేమ కారుచీకట్లో కన్నులు మిరుమిట్లు గొలిపేటట్లు వెలిగే దివ్యజ్యోతి. పేరు మార్చుకున్నా గుణం ఎక్కడికి పోతుంది? మోహం కాదని దాన్నే ప్రేమను కున్నా దాని గుడ్డితనం పోదు. అందుచేతనే నేడు వివాహాలు ప్రేమించి చేసుకున్నా ఎడముఖంగానూ పెడముఖంగానూ తయారవుతున్నాయి. "ప్రేమించాను. పెళ్లి చేసుకుంటాను." అన్నవాళ్ళేగా "ఆ మనిషికి ఇంకొకళ్ళ ధ్యాసేలేదు." అని ఒకళ్ళ నొకళ్లు దెప్పిపొడుచుకునేది. తల్లితండ్రులు యువతీ యువకుల ఇష్టాయిష్టాలతో ప్రమేయంలేకుండా చేసే పెళ్లిళ్లు క్రమంగా తగ్గుతున్నాయి. నిజమే. సంతోషించాల్సిన విషయమే. కాని యువతీ యువకులు పైమెరుగులకే మోసపోయి కాలేజీలో ఫస్టుమార్కులు తెచ్చుకుంటాడనో, లేదా రీసెంట్‌గా ఐ. ఎ. యస్‌కు సెలెక్టయ్యాడనో ఏవో గాలిమేడలు కట్టుకొని ప్రేమించాం అనుకొని పెళ్లిళ్లు చేసుకుంటూంటే "నీ ఎడంచెయ్యి తియ్యి! నా పుర్రచెయ్యి పెడతా" నన్నట్లుంటుంది. ఇంకా నయం! మనదేశంలో ప్రాచీన కాలంనుంచీ వివాహానికి, దాంపత్యానికి ఒక రకమైన పవిత్రత ఉందికనుక ఇలాగైనా ఉంది. పాశ్చాత్యదేశాల్లో వివాహాల పద్ధతులు చూస్తే తల తిరుగుతుంది.

వీటన్నిటినీ చూస్తూంటే వీటికి రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి తీరికగా కూర్చున్నప్పుడల్లా ఊహ కందినంతవరకూ భావి జీవితపు గాలిమేడలు కట్టుకోవడం, వాస్తవిక జీవితంలో కనీసం వాటి ఛాయ లైనా చూడలేకపోవడం. రెండవది మన సోదరీమణులంతా "ఛీయ్!" మని మీదపడకుండా ఉంటే చెప్తాను. పురుషుల్లో చదువున్న వాళ్ళల్లో అణకువగాఉండి ఏ సంఘటనకైనా "ఇవీ పరిస్థితులూ!" అంటే వినే వాళ్ళను చూశాను. కాని చదువుకున్న స్త్రీలల్లో అటువంటివాళ్లు చాలా అరుదుగా కనబడుతున్నారు. చదువుకున్నామనే అహం మాటల్లోనూ, చేతల్లోనూ ప్రతిబింబిస్తూంది. ఏదో మిగిలిన వాళ్ళందరికంటే "సుపీరియారిటీ కాంప్లెక్స్" ఫీలవుతారు ప్రపంచంలో వాళ్ళే మనుషుల్లాగ. సహజంగా అటువంటి మనస్తత్వాన్ని ఏ పురుషుడూ ప్రోత్సహించలేడు. ఆ స్త్రీని అతడు ఎంత ప్రేమించినా,

స్త్రీలు, పురుషులూ

సరిగా ఆలోచిస్తే భూమి గుండ్రంగా ఉందన్నట్లు మన పూర్వులుచేసే బాల్యవివాహాలే నయమేమో ననిపిస్తూంది. ఇరువురికీ వివాహం అంటే ఏమిటో తెలియని వయస్సులో వివాహం చెయ్యడం పొరపాటే. కాని ఫలితాలనుబట్టి చూస్తే అవే మేలని పిస్తూంది. ఎందుకంటే చిన్నతనంనుంచే "ఇతడు నా భర్త", "ఇది నా పెళ్ళాం" అనే భావం ఉండటంచేత, వయసువచ్చే టప్పటికి ఆ భావాలు బలవత్తరమై ఒకరిలో ఒకరికి చిన్న చిన్న లోపాలు కనబడినా అవి మాసిపోతాయి. కాని వయసుతో పాటు భావాలూ అభిరుచులూ పెరగడంవల్ల అప్పటి వరకూ వివాహం కాని యువతీయువకులు అట్టి అభిరుచులుగల అందమైనవాళ్లే తమకు కావాలనుకుంటారు. అది సహజంగాకష్టం. ఇన్ని గుణాలూ ఒకరిలో సాధారణంగా దొరకవు. అల్లా అని ఎదుటివాళ్ళ మనస్తత్వానికి అనుగుణంగానడిచి అందులోనే ఆనందంపొందడానికి ప్రయత్నిద్దామనుకునే విశాలహృదయాలు కలవాళ్లు తక్కువ. అందుచేత పూర్వుల వివాహాలనుకాదని నేటి యువతీయువకులు సంస్కరణదృష్టితో చేసుకొనే వివాహాలుకూడా ఏమంత సంతృప్తికరంగా ఉండటంలేదు.

వివాహం అయిన తరువాత దాంపత్యంలో స్త్రీ పాత్ర ఎట్టిది? సృష్టిలోనే స్త్రీ కంటే పురుషుడికి స్వాతంత్ర్యం ఎక్కువ ఉంది. పురుషుడికి ఉన్నంత స్వేచ్ఛ స్త్రీకిలేదు. స్త్రీ పురుషుల ప్రత్యేకవిధులు ఎవరివివారికి నియమింపబడ్డాయి. కాని స్త్రీలు ఆ సత్యాన్ని విస్మరించి స్వాతంత్ర్యం అనీ, విద్య అనీ అవివేకంగా ఎగసిపడుతున్నారు. ఏమిటి అసలువిద్య అంటే! బి. ఎ. ఫస్టు క్లాసులో ప్యాసుకావడం విద్యా! భర్త మనస్సు అర్థంచేసికోలేని స్త్రీ బి.ఎ చదివితే మాత్రం ప్రయోజనం ఏమిటి?

ఎన్ని విద్యలు నేర్చుకున్నా తమ జీవితాన్ని ఆనందమయం చేసుకొని ఎదుటివారికి వీలయినంత పంచడంకంటే స్త్రీ పురుషులు సాధించగలిగిందేమీలేదు. మరొకరకమైన, అంటే స్త్రీకి నిత్యజీవితంలో ఉపయోగపడే విద్య తప్ప, నేడు కాలేజీల్లో చెప్పే విద్య స్త్రీకి ఎంతమాత్రం అవసరంలేదు. ఏదో మనకు తెలియని విషయం తెలుసుకోవటంలో తప్పేమిటంటారేమో! మనకు జీవితంలో ఉపయోగపడని విషయాన్నిగురించి కొంత కాలం ఎందుకు వృథాచేయాలి! ఇన్నేళ్లూ కష్టపడి చదివితే తెలిసేది సర్క్యులు ఈక్వేషనో, సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్రిపరేషనో,

"ఏమండీ! మీ చిన్నప్పటి కోరికలు ఏమైనా ఫలించి నయ్యా?"

"అయ్యో, ఫలించకేం! చిన్నతనంలో బడికి పోనని మొండికేసి నప్పుడు మా అమ్మ నన్ను జుట్టు పట్టుకుని పైకి ఎత్తేస్తూ వుండేవి. అప్పుడు "యీ జుట్టు లేకపోతే బావుండు గా భగవంతుడా అనుకునే వాణ్ణి!" యిప్పుడా కోరిక ఫలించింది.

కొజ వెంకటరావు,
c/o డా॥ కొజ వెంకట నరసింహారావు,
కొజవారివీధి, తెనాలి. గుంటూరు జిల్లా.

వారన్ హేస్టింగ్సు దుండగాలో తప్ప మరేమీలేదు. అల్లా కాక "చదువులోనే నా జీవితాన్ని గడుపదలచుకున్నాను. దాని కంటే నాకు ముఖ్యమైందిలేదు. దీని అంతు చూడాలి." అన్న వాళ్ళను నేనూ ప్రోత్స హిస్తాను. అందుకనే ఈ కాలేజీ విద్యల కంటే స్త్రీకి అలంకారమయిన సంగీతమో, చిత్రలేఖనమో లాంటి లలితకళల నభ్యసిస్తే వాటిలో తనివితీరని ఆనందం పొందవచ్చు. మరి పురుషుడో అంటే కుటుంబాన్ని పోషించవలసిన బాధ్యత అతనిది. అతడు వీధిలోకి వెళ్ళి ఏవో తంటాలుపడి తన కుటుం బానికి జీవనోపాధి కల్పించాలి. ఈ ఉద్యో గానికి ఇది కనీసపు క్వాలిఫికేషను అని మన ప్రభుత్వాలు నిర్ణయించిన తరువాత ఆ అర్హత సంపాదించుకోవలసిన అవసరం అత నికి ఉంది.

అలాగే పురుషుణ్ణి తన స్నేహంలో, అతను పొందిన కష్టాన్ని మరపించే బాధ్యత స్త్రీది. దీన్ని కాదని నేనూ చదువు కుంటాను, నేనూ ఉద్యోగం చేస్తాను అని స్త్రీ అంటే ఎవ్వరూ కాదనలేరు. కాదనే హక్కు లేదు కూడా. కాని ఉద్యోగం చేసి అందులో ఇంతకంటే ఎక్కువ సుఖం పొందుతామనే భ్రమ ఎండమావులను చూసి దాహం తీర్చుకుందామనే భ్రమలాంటిది. కుటుంబంలో అందరి హృదయాలను అన్ని రకాలుగా ఆకర్షించి స్త్రీ పొందే మన స్సంతృప్తి సాటిలేనిది. కన్నబిడ్డ ఆకలితో ఏడుస్తూంటే ముద్దుగా లాలించి, తల నిమురుతూ ఆప్యాయంగా చనుపాలు గుడుప లేక, ఆఫీసు టైమయిందని దాని తప్పగించి బాధరాగా వెరిగత్తె స్త్రీ అనుభవించే సుఖం ఏమిటి? ఏమిటి ఆమె జీవితంలో సారం? కాలం గిర్రున తిరిగి పోతూంటే మనస్సులో కుప్పగా పేరుకుపోయే అసంతృప్తి తప్పితే మరేమీ ఉండదు.

వెనుదిరిగిచూస్తే ప్రాచీన కాలంలో, స్త్రీ ఆచారాలనుబట్టే, అలవాట్లనుబట్టే ఈనాటి స్త్రీకంటే చాలా ఎక్కువ ఆదరిం పబడిందని నే ననుకుంటున్నాను. సహజంగా జీవితంలో లభ్యమయ్యే అమూల్యమైన సౌఖ్యాలను వదలి ఉద్యోగం, చదువు, స్వాతంత్ర్యం అని, అప్పటికి తాముకూడా పురుషులస్థాయికి వచ్చామని అనుకోవడం పొరపాటు. ఎవరి స్థాయిలు వాళ్ళవి ఇద్దరివీ విభిన్న పాత్రలు. ఎవరికి వారు వాటిని వేరు వేరుగా నిండుగా పోషించుకోవాలి. ఈనాటి మహిళా సంఘాలూ, వాటిలో ఉపన్యాసాల తీరూ చూచేటప్పటికి, ఇరవై ఒకటో శతాబ్దం నాటికి ఇంక మగవాళ్ళే పిల్లల్ని కనాలి అని తీర్మానిస్తారేమోనని భయం పుడుతోంది. ఈ మహిళాసంఘాలు ఏ ఉద్దేశంతో స్థాపింపబడ్డాయో వాటిని మరచి పోయాయి. పక్కదారులు పడుతున్నాయి. ఎదుటివాళ్ళని విమర్శించేటప్పుడు ముందు మనని మనం చక్కదిద్దుకోవాలి.

పురుషుడు తప్పుదారి తొక్కినప్పుడు స్త్రీ తన తెలివితేటలు ఉపయోగించి అతని మనసు త్రొక్కడానికి సున్నితమైనమార్గాలే ఆలోచించాలి. తగిన గౌరవం ఒక కుటుం బంలో స్త్రీ పొందలేకపోతే ఆమెలో కూడా కొంత లోపం ఉందనిపిస్తుంది. స్త్రీకి ఓర్పుని మించిన అలంకారం లేదు. అలా అని ఆమె జీవితాన్ని ఇతరుల ఆశయాలకే అంకితం చేయకుండా వారిని నేర్పుగా తనవైపు తిప్పుకోవాలి. స్త్రీని బానిసగాచూసి వారి మనోవేదనకు సానుభూతి చూపలేని పురుషులు లేరని నే ననను. అటువంటివారు సాంఘిక [illegible] చీడపురుగులు. వెలుగుప్రక్కన నీడ తప్పదు. మంచీ చెడూ ఎప్పుడూ ఉంటాయి. మూర్ఖులు పురుషుల్లోనూ స్త్రీలల్లోనూ ఉన్నారు. ప్రాణప్రదంగా ప్రేమించి తన కోసం పాటుపడే పురుషుణ్ణి అర్థంచేసుకోక ఇంటికి రాగానే సూదుల్లాంటి మాటలతో బాధించే స్త్రీలూ ఉన్నారు. వారినిగురించి నేను చెప్పడంలేదు. ఇది మంచి, ఇది చెడు అని ఆత్మవిమర్శ లవలేశమైనా చేసుకోని స్త్రీ పురుషులమాట చెప్తున్నాను.

అందరి మనసులూ అర్థంచేసుకొని అంద రినీ తనవైపు తిప్పుకొని పూసలలో దారంలా మెలిగే గృహిణి ఆ కుటుంబానికి వెన్నెల లాంటిది. ఆమె కంట తడి పెడితే వారు రక్తపుచుక్కలు రాలుస్తారు. ఆమెకోసం ఏమైనా త్యాగం చేస్తారు. ఆమెను దేవతగా ఆరాధిస్తారు. ★

మాటా మంతీ

గృహపరిపాలనం

సంసారం ఆనందంగా సాగాలంటే అది మనకి వచ్చే ఆదాయం, దాన్ని మనం ఖర్చు పెట్టే పద్ధతి మీద ఆధారపడి ఉంటుంది సాధారణంగా. ఇది ముఖ్యంగా గృహ కుటుంబీకులకే వర్తిస్తూ ఉంటుంది. అయినా ఎంత పెట్టుకు అంతే అన్న నిర్ధారణం చాలా మందికి తెలియనివారు. ఆదాయం కంటే ఖర్చు ఎప్పుడు పెరుగుతుందో అప్పుడు ఆయింట్లో అశాంతి కొండలవుతూ ఉంటుంది. అసలు ఖర్చు కన్న ఆదాయం ఎక్కువైతే అంతకన్న వేరే ఆనందముండదు. ఏదైనా మనకు వచ్చిన ఆదాయంను సరైన మార్గములో ఖర్చు పెట్టుకోటే (అంటే ఆదాయం బట్టి ఖర్చు) బాధ్యత ఆయింటి గృహిణి మీద ఆధారపడివుంటుంది. ఆదాయమును బట్టి ఖర్చును సరిపెట్టుకొనే పద్ధతినే House Plannig అంటారు.

ఎంత మనము జాగ్రత్తగా ఉన్నా ఏవో ఖర్చులు మనకు తెలియకుండా జరుగుతూనే ఉంటాయి. సాధ్యమైనంతవరకు అనవసరపు ఖర్చులను తగ్గిస్తూండాలి ఎలా అని కలుగుతూంటాయో వాటిని ఎలా తగ్గించవచ్చునో నాకు తెలిసినవి కొన్ని ఇక్కడ చెప్తాను.

1. మనము బజారులో సరకులు కొనేటప్పుడు మాత్రము చాల జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలి. ప్రతి గృహిణి తెలిసికొనటం చాల అవసరము సాధారణంగా మనలో చాలమంది బజారులో వస్తువులు ఎప్పటికప్పుడు తెప్పించుకుంటూ ఉంటారు. కాని నెలకు కొనవలసిన సరకులు ఒక్కసారిగ తెప్పించుకోవటంలో మనకి చాలా లాభం ఉంటుంది. ఉదా:- 1 సోను డాల్డా డబ్బా ఖరీదు 1-8-0 ఉంటే అదే 2 పౌ. డబ్బా 2-12-0 ఉంటుంది. దానిలో మనకు 0-4-0 లాభం కనిపిస్తూంటుంది ఎల్లాగే కొన్ని లేటు మోసపోవచ్చును. బిగ్ ... చేదా ఉంటుంది. ఇక్కడే జాగ్రత్తతో వ్యవహరిస్తే మంచిది.

2. బజారులో కొన్ని సరకులు తూకము ప్రకారం కొంటే లాభంగా ఉంటుంది. మరికొన్ని కుంచెలలెక్కని కొంటే లాభం. అది ఎవరికివారు ఆలోచించి కొనడంలో లాభం ఉండుట నిశ్చయము.

3. సాధారణంగా కూరలు మొదలైనవాటిలో మొగవాళ్ళకంటే ఆడవాళ్ళే జాగ్రత్తగా బేరమాడుతూ ఉంటారు. అటువంటివి ఆయింటి ఇల్లాలే నిర్వహిస్తే మంచిది.

4. బజారులో కొన్న సరుకులకు ఇచ్చిన బిల్లులు ఎప్పటికప్పుడు సరిచూసుకొనుట ముఖ్యం సాధారణంగా మొత్తాలు కలిపి కటటం

"జయంతి"

బొంగా వచ్చాక మొదలైనవి ఒక గుడ్డలో అరువు తెచ్చుకొనుట పరిపాటి. అల్లా తెచ్చుకొనేటప్పుడు మాత్రం ఎప్పటికప్పుడు అక్కడి వెలలు మిగతా చోట్ల వెలలతో పరిచూసుకొనుట మరిచిపోకూడదు. బుక్కులో సరిగా రాసినా, లేకపోయినా కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి. దీనివలన సాధ్యమైనంతవరకు లాభకరంగా ఉంటుంది.

5. కొత్తరకాలు కొనేటప్పుడు మాత్రం నాణ్యత, మన్నిక చూచి కొనాలిగాని వెలను బట్టి కొనకూడదు. కొన్నవస్తువులు చూడడానికి అందంగా ఉంటాయిగాని మొదటి రేవులోనే పోతాయి. ఇక్కడ జాగ్రత్తగా చూసికోవటం ప్రధానం.

6. చాకలికి బట్టలు వేయటంలో జాకెట్టు, చొక్కాలు, బనీన్లు, డ్రాయరు వాటిని ఇంటిదగ్గర ఉతుక్కోవటం వలన చాల లాభము కనిపిస్తూ ఉంటుంది. ప్రస్తుతం పట్నాలలో నూటికి 10 రూపాయలు చార్జి చేస్తున్నారు. దీనివలన వచ్చే లాభం అనుభవం మీద తెలుస్తూ ఉంటుంది. మొదట్లో కష్టమైనా పోను పోను అలవాటు అవుతుంది.

7. హైదరాబాదులో జాకెట్టు కుట్టుకూలి 0-12-0 నుండి 1-0-0 వరకు చార్జి చేస్తున్నారు ఒక కుటుంబములో 4 గురు లేక 5 గురు ఆడవారుంటే అప్పుడు మనకై అయ్యే ఖర్చు ఆలోచిస్తే చాల ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వమువారు మహిళా సమాజములలో ఉచితంగా నేర్పుతున్న ఈ కుట్టుపనిని అందరు తీరిక వేళలో అభ్యసిస్తే చాలవరకు లాభముంటుంది. జాకెట్లు మరియు చిన్న చిన్న వాటి కుట్టుకూలి తగ్గుతుంది.

8 ఇంట్లో అన్ని గదులలో లైట్లు వెలిగించుకోవటం కొంతవరకు ఇండ్లలో కూడా మిగల్చవచ్చు

ఇంకా చెప్పాలంటే ఎన్నో ఉన్నాయి. పొదుపు చెయ్యాలంటే మనం ప్రతి పనిలోను చేయవచ్చు. కాని ఒక్క సంగతి గుర్తుంచుకోవాలి. పొదుపు చెయ్యటమంటే లోభిత్వము వహించుమని కాదు. ఉదాహరణకి బ్లూ బర్డ్ సంగతి చూడండి. ప్రతిసారి పాకెట్టుకు పెద్ద ఖర్చు. దానిబదులు ఒక టిన్, ఒక పాకెట్ డబ్బా కొనుక్కుంటే 4 వెలలు పొదుపుగా వస్తుంది ఇటువంటి వాటిలో కి 4 గురు లేక 5 గురు ఉండే కుటుంబాలలో ఎక్కువ లాభం కనిపిస్తూ ఉంటుంది.

సాధ్యమైనంతవరకు మనము చేయగలిగిన పనులు మనము చేసుకొనుట వలన లాభము, ఆరోగ్యముగా కూడ ఉంటుంది.

పై విషయాలన్నీ ఆలోచించేముందు మాత్రము ఒక్క విషయము గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్క అణా లేక ప్రతి పైసా పైన రూపాయిలో భాగమే అని మర్చిపోకూడదు. ఏదేనా ఎప్పుడు ఖర్చు అవుతున్నా ఆచరించి చూస్తే ఉపయోగం మనకే కనిపిస్తుంది. ఏపని చేసినా ఒక పైసా పైన రూపాయలో భాగము అనుకొనినవాడు అదే మనకి ఉపకరిస్తుంది. లాభాన్ని పొందగలుగుతాము మన కుటుంబాలు ఆర్థికంగా బాగుపడతాయి కూడా. ★

వనితా వాణి



సరళ సలహా!

జీవితంలో వియోగానికి గల విలువను గురించి సరళగారు వ్రాసిన నాలుగుముక్కలూ చాలా చక్కగా వున్నాయి. మాసిపోయే మమతల్నీ, అంతరించే అనురాగాల్నీ, ఎప్పటికీ మళ్లీ నిలబెట్టటమే కాక, పూర్వంకంటె రెట్టింపుగా వాటిని వృద్ధి చేయటానికి ఎడబాటు ఎంతో తోడ్పడుతుంది. తీయని కలలతో, తీరని కోరికలతో నిరంతరం ఊగిసలాడే తరుణ వయస్కులకు సరళగారి సలహా ఊరట నిస్తుంది.

"సత్యప్రియ", (నెల్లూరు)

* * *

పెళ్లి చూపులు

పెళ్లి చూపులు ఒక వ్యవస్థగా రూపొందించాలని సరళ చెప్పిన సలహాతో నేను ఏకీభవించను. సలహా చెప్పడం తేలికే; గాని అది ఆచరణలో అనేక అవాంతరాలకు దారి తీస్తుంది. ఉదా: వధూవరులను ఏకాంతంగా వదలి వారి మనోభావాలు తెలుసుకునే వీలు కల్పించాలనడం పెద్దవాళ్లు ఎవరూ ఒప్పుకోరు. అందులో సాధకబాధకాలు అర్థమైన వారు ఈ అర్థంలేని సలహా చెప్పరు.

పైగా ఈ పెళ్లి చూపుల విషయమై ఆమె తన సలహా పునరుద్ఘాటించడం అఘాయిత్యంగా వుంది.

ఎం. వి. రమణమ్మ, మాంబళం.

* * *

ఆనవాయితీలు

"ఆనవాయితీలు" వ్యాసం నాకెంతో నచ్చిందంటే నమ్మండి! నిజమే మరి, మనకేదో ఆచారాలు కొన్ని వున్నయ్‌గదా అని అవతలి వాళ్లేమని ఫీలవుతారోనని గూడా లేకుండా సెన్స్‌లెస్‌గా ప్రవర్తిస్తే ఏం బాగుంటుంది? ముందుకు సాగే కాలంలో వెనక్కి నడిచే బుద్ధులుంటే ఎలాగు? సమయానుకూలంగా నడుచుకోకపోతే సంఘంలో మనం మనుషులముగా బ్రతకలేం. ఎలాంటి వ్యక్తులోనైనా చాకచక్యంగా సర్దుకుపోవటంలోనే వుంది మన గొప్పతనం. లేకపోతే మనల్ని అవతలివాళ్లు 'వట్టి బ్రూట్స్' అని పిలుస్తారు.

జి. కామేశ్వరి (మక్తాపురం)

* * *

తాంబూలం

తాము ప్రచురించిన తాంబూల చర్వణం చాల బాగుంది. నిజంగా వ్యాసము నేను మూడుసార్లు వరుసగా చదివానంటే నమ్మండి. ఆహా! వ్యాసము చదువుతుంటేనే ఇంత మజాగా వుంటే, అసలు తాంబూలాన్ని తగు పైన సుగంధద్రవ్యములతో వేసుకొంటే, రచయిత చెప్పినట్లుగా అది స్వర్గతుల్యమే మరి! అయిన అదేమోనండి నిన్న నేను తాంబూలము వేసుకోనేటప్పటికి, వ్యాసములో మొట్టమొదట ఇచ్చిన పద్యములోని రెండవ చరణము "రమణుల...మీద రాయని మేనున్" అమలు చేస్తామా అన్నట్లు అనిపించింది. మరి మీరేమంటారు?

సత్యం, కోవెలకుంట్ల.

* * *

వచ్చిన వ్యాసం

1-6-60 వారపత్రికలో 'మర్యాద - మన్నన' అనే వ్యాసం చాలా బాగుంది. నేటి సంఘంలో కొంతమంది (ఎక్కువగా స్త్రీలు) చేసేటటువంటి మర్యాదలలోని లోపాలను ఆవిడ (సి. క్రిష్ణకుమారిగారు) బాగా విమర్శించారు. ఇలాంటి వ్యాసాలైనా చదివి, నేటి స్త్రీలు మర్యాదలు లోపం లేకుండా జరపగలరని నా నమ్మకం. మర్యాదలలోని లోపాలను విమర్శించిన సి. కృష్ణకుమారి గారికి నా ధన్యవాదాలు. ★

డి. దేవసేన, (విజయనగరం)

వసంతోదయం

(25 వ పేజీ తరువాయి)

దాకా వదులుగా అల్లి రిబ్బన్ లేకుండా వది లేసింది. ఫానుగాలికి ముంగురులు ఎగిరి పడుతున్నాయి!

డెస్కు కిందనుంచి చేతులు పోనిచ్చి వసంత జడ అందుకున్నాడు అతను. మెల్లిగా అల్లటం మొదలుపెట్టాడు.

ఈ తతంగం ప్రారంభమయిన చాలా సేపటికిగాని వసంత గ్రహించలేదు. తీరా అసలు విషయం పసిగట్టాక – "ఏం చేయాలి" అని తీవ్రంగా ఆలోచించింది ఒక్క క్షణం. మాస్టారుకి రిపోర్టుచేస్తే అల్లరి తప్ప లాభం శూన్యం.

వెంటనే రెండు చేతులూ వెనక్కి పోనిచ్చి అతని చేతిని పట్టుకుంది.

చేతిని పట్టుకుందని అబ్బాయి మురిసి పోయేంతలో మణికట్టు మీద బలంకొద్దీ గిచ్చేసింది!

"అమ్మో!" అని అరిచాడు బాధ భరించలేక!

క్లాసంతా పాఠాలు ఆపేసి అతనివంక తిరిగారు.

"ఏమయింది?" అడిగారు మాస్టరు.

గిచ్చిన భాగం నొక్కిపెట్టుకుని రక్తం పీల్చి – "ఏం లేదుసార్, దెబ్బ తగిలింది" అన్నాడు ఏడుపు ముఖంతో.

వసంతముఖం ఆనందంలో మెరిసి పోతోంది!

* * *

"వెంకటమ్మా, ఇవాళేనా పెళ్లివారు రావటం — అంతా సరిగా సర్దావా? ఆయనెవరో తెలుసా? మేజిస్ట్రేటు — అంటే మనవూరి అధికారి అన్నమాట. అలిగాడంటే సంబంధం కుదరటం అలావుంచి మనకి కేసులు కూడా రావు!"

దగ్గిరుండి అంతా నడిపిస్తున్నారు విశ్వనాథంగారు. "చిటికెలోండీ అయిపోదండీ బాబుగారూ."

వసంత పకపక నవ్వింది. "నీముఖం 'లేడీ' కాదురా 'రెడీ' అనాలి."

"అలాగేలెండమ్మగోరూ, లేవబ్బాయిగారొచ్చేదాక అలానే అందాంలెండి."

"వాసంతీ, నువ్వుకూడా — ఏదీ — వాళ్లు చాలా ధనవంతులు — తెలుసా?"

ఫలహారాలు ముగిసాయి.

"విశ్వనాథంగారూ, మరింకా ఆలస్యం దేనికి? వాయిదా వేసేందుకు మన కోర్టు కాదుగా" అంటూ మీసాలు దువ్వుకుంటూ నవ్వారు మాజిస్ట్రేటు గారు.

వసంత వచ్చి కూర్చుంది. తల కొద్దిగా ఎత్తి ఓరగా చూసింది.

శర్మ ఉలిక్కిపడ్డాడు. రోజూ రోడ్డు మీద ఎంతగా ఏడిపిస్తున్నా ఆ అమ్మాయినే ఇక్కడ ఇలా చూడవలసివస్తుందని అనుకోలేదు!

ఎంత పాడుతున్నా అతనికి ఏదో భయంగా ఉంది. కొంపతీసి ఈ అమ్మాయి వెంట పడటం - జడ అల్లటం వగైరా చెప్పిందంటే ఇంక తన పరువు నిలుస్తుందీ?

వసంతమటుకు ముసిముసి నవ్వులతో పెద్దవాళ్ల ప్రశ్నలకి సమాధానాలిచ్చింది.

* * *

"ఏరా శర్మా, బావుందా అమ్మాయి? అన్నట్టు మీ క్లాసుమేటేగా!"

"బాగానే ఉంది కాని నేను చేసుకోనండి!"

ఆ అమ్మాయిని తను ఇన్నిసార్లు ఏడిపించాక తన్ని చేసుకునేందుకు ఒప్పుకోదు అన్న నమ్మకంతో - తను వెలితి పడటం ఇష్టం లేక అనేశాడు.

"అదేం ఖర్మరా! బంగారంలాంటి పిల్ల. చదువు, ఆస్తి అన్నీ ఉన్నాయి!" విస్తుపోయారు మాజిస్ట్రేటుగారు.

"ఎందుకో నాకే తెలియదు. నేను చేసుకోను. అంతే" గొంతు గద్గదికమైంది - వసంతని కాదంటున్నందుకు.

"అయితే ఇప్పుడెలాగ? తాంబూలాలు కూడా పుచ్చుకున్నానే - నీమీద నమ్మకముంచి?"

"అంటే?" అర్థంకాక అడిగాడు శర్మ.

"తథాస్తు అనుకోవటం కూడా అయిపోయింది!"

"అయితే...ఆ అమ్మాయి ఒప్పుకుందా?" ఆదుర్దాగా అడిగాడు...

"వెంటనే ఒప్పుకుంది. పైగా యిదివరకే నిన్ను ఎరుగున్నానని చెప్పిందికూడా!"

గతుక్కుమన్నాడు శర్మ.

"...ఇంకేమన్నా చెప్పిందా?"

ఆయన నవ్వారు. "ఇంతకీ నీకిష్టమేనా?"

"మీ యిష్టం" హుషారుగా ఈలేసుకుంటూ ఊరిమీద పడ్డాడు.

* * *

"నిజంగా వసంతా, ఆడదాని మనస్సు గ్రహించడం చాలా కష్టం."

"మీరు బాగానే గ్రహించారుగా! అది సరేకానీండి - మా అమ్మ పోయినప్పటినుంచి జడ వేసే దిక్కులేక నానా యాతన పడిపోయానంటే నమ్మండి... ఇహమీదట నిశ్చింత."

"ఏం?"

"మీరున్నారుగా!" అంది గోముగా వసంత.

"అమ్మ బాబోయి! ఆ గాయం వారం రోజులదాకా మానలేదుగా!" అంటూభయంగా నవ్వుతూ ఆమెవంక చూశాడు.

నవ్వుతూ అతని చేతిని వసంత నిమురుతుంటే ఆమెను దగ్గరకు తీసుకున్నాడు శర్మ.

(89-వ పేజీ తరువాయి)

రెడ్డి, మంగిరెడ్డికి వేలువిడిచిన మేనల్లుడు!

అతనిమాటలు విన్నాక మంగిరెడ్డికి ప్రాణం లేచివచ్చింది!...ఈ సంగతి కూతురుకు చెప్పడానికి మంగిరెడ్డి ఇంట్లోకివెళ్ళాడు! లోపల గంగమ్మ కనిపించలేదు! ఇల్లంతా వెదికారు...ఆమె కనిపించలేదు!

మంగిరెడ్డి నెత్తినోరుకొట్టుకొన్నాడు!

ఆ రాత్రంతా ఆమెకోసం వెదుకుతునే వున్నారు...కానీ ఫలితము లేకపోయింది! మరునాడు సాయంకాలము వేటలమడుగులో గంగమ్మశవం తేలింది. ఆమె పెళ్లికూతురులానే వుంది! ఊరందరు ఆమెను చూచి కళ్లనీళ్లు పెట్టుకొన్నారు. అక్కడే ఆ గుట్టమీదే ఆమెను పూడ్చిపెట్టారు! ఆమె దేవతై వెలిసింది...రెండు నెలల అనంతరం చంద్రం శవం ఆ మడుగులోనే తేలింది! అతన్ని కూడా గంగమ్మ సమాధి ప్రక్కనె పూడ్చిపెట్టారు! ఆ ప్రేమికులగాధ అలా సమాప్తమైంది!

(ప్లీడరు కూతురు, తండ్రితో బీచిలో)—నాన్నా ఆఖూనీకేసు వాళ్ళు ఇప్పుడొచ్చి మనల్ని ఖూనీచేస్తే..................

తండ్రి—దానికేం భయం తల్లీ! తరువాత కేసు పెడదాం లే!

అప్పటినించీ వేట్లమడుగును, గంగమ్మమడుగంటారు! ఆమె చనిపోయిన పున్నమిరోజున అక్కడ ఏటేటా పెద్దపండుగ చేస్తారు! రేపే గంగమ్మ పున్నమి! ఆమె చాల చల్లని తల్లి!" గార్డు కథ ముగించి ఆవలించి, చిటికవేశాడు!

కుమార్ అకస్మాత్తుగా లేచి, బంగళాలోనికి వెళ్లి బట్టలు మార్చుకొనివచ్చి

"డ్రైవర్ జీపులో ఎంత పెట్రోలు వున్నది" అన్నాడు!

"టాంకునిండా వుందిసార్" అన్నాడు డ్రైవరు.

"నీ సామాను, నా సామాను, ఐదు నిమిషాల్లో జీపులో పెట్టు" అని, రాజుతో "నేను ఆకస్మికంగా ఒకచోటికి వెళుతున్నాను. తెల్లవారి మీరంతా లారీమీద కొరుటూరువెళ్లి, లాంచీమీద హెడ్‌క్వార్టర్సుకు వెళ్లండి! శ్రమ కలిగిస్తున్నందుకు ఏమీ అనుకోవద్దు! వివరాలు నేను వచ్చాక చెబుతాను!" అన్నాడు.

రాజు మాట్లాడలేదు!

ఐదు నిమిషాల తరువాత జీపు బయలుదేరింది. కుమార్ డ్రైవ్ చేస్తున్నాడు. ఎంత వేగంగా నడపడానికి ప్రయత్నించినా, కన్నాపురం చేరుకొనేటప్పటికి తెల్లవారిపోయింది. గుమ్మూరు చేరుకొనేటప్పటికి పదిన్నర అయ్యింది. జీపు గోదావరినది దాటించడానికి చాల ఆలశ్యమైంది. కుమార్ భద్రాచలం నించి బయలుదేరేటప్పటికి నాలుగు గంటలైంది. అక్కడికి తేగడ ముప్పయి మైళ్లు.

కుమార్ మనస్సంతా చెల్లమ్మమీదే వున్న "ఆది. పున్నమనాటిరాత్రి గంగమ్మ మడుగులో నాశవం తేలుతుం!" ఆ మాటలే అతని మనస్సులో మారుమ్రోగుతున్నాయి. ఆమెను తను ప్రేమించాడు. ఆమె లేకపోతే తనజీవితం వృధా. ఇన్నాళ్లు అతనిలో అజ్ఞాతంగా వున్న భావాలు మేల్కొన్నాయి!

గంటకు యాభైమైళ్ల వేగంతో వెళుతోంది జీపు. డ్రైవరు కాస్తకంగారుపడుతున్నాడు. గుబ్బలమంగి వాగుదాటి సాగిపోతోంది.

ఐదు గంటలవుతుండగా, పెద్ద రోడ్డునించి, జీపు, కొర్నపల్లి ఫారెస్టు రోడ్డుకి మళ్ళింది. ఆ దారిలో కుమార్ జీపును తొందరగా నడపలేకపోతున్నాడు.

కాలానికి గల విలువ మానవునికి జీవితంలో అప్పుడప్పుడు మాత్రమే తెలిసివస్తుంది.

సూర్యుడు అస్తమిస్తాడనగా, కుమార్ గమ్యస్థానం చేరుకొన్నాడు! జీపులో నించి, క్రిందికి, ఉరికి, గంగమ్మ మడుగువైపుకు పరిగెత్తాడు. ఆత్రుతవల్ల అతనికి ఆయాసం అధికమైంది. గుట్ట ఎక్కి కొంత దూరంలోని దృశ్యం చూచి కుమార్ స్తంభించిపోయాడు. వందగజాల దూరంలో, గంగమ్మ దేవతవైపు ముఖం పెట్టి చెల్లమ్మ నిలబడి వున్నది. ఆమెకు ఇరవై గజాల దూరంలో, గంగమ్మ విగ్రహానికి దగ్గర రెండు చిరుతపులులు కూర్చొనివున్నాయి!

కుమార్ నెమ్మది నెమ్మదిగా, చెల్లమ్మను సమీపించి, ఆమె భుజంమీద చేయివేశాడు! ఆమె త్రుళ్లిపడి, వెనక్కి తిరిగి కుమార్‌ని చూచి "వచ్చారా" అని అతన్ని కౌగిలించుకొన్నది!

ఇద్దరు వాస్తవికానికి వచ్చేటప్పటికి చిరుతపులులు మాయమయ్యాయి!


"చూశారా? గగమ్మ తల్లి మహాత్యం! ఆ చిరుతపులులే అడ్డం రాకపోతే నేనీపాటికి!" కుమార్ ఆమె నోరు మూసేశాడు!

సమయానికి ఆ ఫారెస్టు గార్డు దేవుడిలా వచ్చి, ఆ కథ చెప్పి తనని మేల్కొల్పక పోయినట్లయితే...ఆ వూహను మనస్సులోనే అణచుకొని "ఔను గంగమ్మ చాల చల్లని తల్లి" అన్నాడు!

అప్పుడే గ్రామంలోనించి డోళ్ళ మ్రోత వినిపిస్తోంది!

"అదిగో పండుగ బాజాలు...వెన్నెల బాగానే సంబరం బయలుదేరింది" అన్నది చెల్లమ్మ!

రాబిన్ హుడ్



20

సొంతవాళ్లని విడిచి ఏనాడి రాచ నగరులో రాబిన్ ఎలా గడిపాడో - దిగులుతో దిగాలుపడి జబ్బు పడ్డ రాబిన్ ముఖం ఓనాడు పొద్దున మహారాజుకు నివేదించింది.

మహారాజు జాలికరిగిపోయాడు.


'రాబిన్ - నీవు స్వేచ్ఛగా అడవిలో ఎగిరే రాబిన్ పిట్టవి. పొద్దెర గని పాటతో, పొద్దెరగక పాడే పా టయిగా విహరించే విహంగానివి. అయినవాళ్ల అనరాతో, అడివంతా కలయతిరిగి ఆనందంగా చల్లగా కాలం లాగేస్తూ జీవితం చవి చూస్తూ, చెడను దంచేస్తూ, మంచిని పంచేస్తూ, పెద్దలను దోచేస్తూ పేదలకు దాచేస్తూ అందుకే జీవిస్తూ నీవు చప్పుడు కాకుండా ముసలి వాడవై పోయావు. పంజరం అపరంజిదైనా చిలిపిట్ట చింత మానుతుందా! ఏనాడి నా స్వార్థం కొద్దీ నిన్ను కొలువులో బంధించాను. బంధువులా కనిపించావు. బంధం విడువలేక పోయాను.

మా నాన్న మహారాజుగారినించీ నీవు చూపిన ధైర్యం ఎండలా వేడిగా, మంచితనం వెన్నెలలా చల్లగా హాయిగా ఉండేవని అంతా చెప్పుకుంటే విన్నాను. చాలామంచి పనులు నీ జన్మకు చేశావు చాలు. జన్మకు తృప్తినందుకు చావక తప్పదు. అయితే ఆ చావటానికి ముందు మనిషి అనేవాడు ఏం చేయాలో నీవు అది చేశావు. చావటానికి ముందు చక్కని చరిత్ర తయారు చేసుకున్నావు. నువ్వు పోతావని

శుభశ్రీ

నీకు తెలుసేమో! కాని నువ్వు ఎప్పుడూ పోవని మాకు తెలుసు. నువ్వు పోగానే నువ్వు వేనవేలుగా పుట్టి మన పుడమి గౌరవం పొడిగిస్తావు.

రాబిన్ హుడ్ అంటే ఇక నువ్వు కాదు. నువ్వు కాదంటే నువ్వు కాదని కాదు. నువ్వంటే నీతో పాటు నీ చరిత్ర, నీ మంచితనం నీ వీరత్వం, నీ విజయ అన్న మాట అని అమాంతం ఉన్న మాట అం... రాబిన్ హుడ్ ని కౌగలించుకున్నాడు మహారాజు.



అప్పుడు రాబిన్ కెంతో సంతోషం కలిగి తను అందులో మునిగి పోయినాడు. కేవలం, దిగులూ యింటిమీద బెంగ అతన్ని తోడు కున్నాయి తరవాత.

అరనూరేళ్ల వయస్సుగల రాబిన్ నూరేళ్ల వయస్సుగలవాడిలా వాడి పోయినా వాడిపోని చూపులతో, వాడని నవ్వులతో కృతజ్ఞతతో అందరికీ కైమోడ్పు నవ్వాడు.

లిటిల్ జాన్ సాయంతో రాబిన్ హుడ్ షెర్వుడ్ కి ఆరోజు రా నున్నాడని తెలిసి దండు దండూ ఎండిన గుండెల నిండిన హాయి పొర్లి కన్నుల పొడతేరి తడికాగా అడవి పొలిమేర దాపున పొంచి కాచు న్నారు. ఆవేళ అడవి అంతా పచ్చదనం పసందుగా ఉంది. అచ్ఛమైన పచ్చదనం అడివంతా ఆకట్టుకుంది. బిడ్డడికోసం బెంబేలుపడ్డ తల్లి ఒడిలా ఉంది షెర్వుడ్!

మేరియన్ శరీరంకూడా ఆ దగ్గిడు లో బెండులా ఉండిపోయింది. తిండి నా నెత్తురుచుక్క లేని బెండులా అయింది మేరియన్! ఆమె అర్థం

లేని మాటలా, మనసు లేని మను షిలా, వెలుగులేని పగలుగా, నీరు లేని యేరులా ఉంది.

అల్లంత దూరాన రాబిన్ కనిపించగానే చందమామను చూసిన సముద్రంలా పొంగిపోయింది మేరియన్. ఆమెతో పాటు దండుదండూ. ఆమె కళ్లు నీలాలు కారిపోయి మనస్సంతా కలత తీరిపోయి, వెలుగు నిండిపోయింది. ఆమె రాబిన్ ని చూసి తనని మర్చిపోయింది. అతనితో గం పీరాతి దూరమూ క్షణంలో పరుగెత్తి మరుక్షణంలో అతని కౌగిలిలో వాలిపోయింది మేరియన్. మాటలో అర్థంలా రాబిన్, అర్థంతో మాటలా మేరియన్ ఒక్క మాటలో అర్థమయ్యారు అడివిక్కూడా. అందుకేనేమో వాలుగాలులు సోలిపోతూ హాయిహాయిగా లాలించాయి. రాబిన్ లా, చిలిపిట్టలా లాలి పాటలు పాడినాయి.

రాబిన్, మేరియన్, లిటిల్ జాన్, ఫ్రయర్ అంతా చల్లగా అడివిలోకి వచ్చేశారు.

అంతటితో రేయా, హాయా కలిసి వచ్చి తీయని ఎడబాయని హాయి రాబిన్ కీ, మేరియన్ కీ పంచి పెట్టాయి.

దిగులు మాని జబ్బు మిగిలిపోయింది రాబిన్ శరీరంలో. అతనికి మేరియన్ పక్కనుంటే హాయిగా ఉంది. చల్లగా ఉంది. అందుకని కమ్మగా నిద్దర పట్టేసింది.

అతని రేయిని మేరియన్ తో పాటు నిద్దర పంచుకుంటోంది.

ఇలా రోజులు కొన్నాళ్లు గడిచిపోయాయి. కాని అనుకోని అవాంతరం ఓ రోజున వచ్చిపడింది. మహారాజు సింహబలుడు రిచర్డ్ హఠాత్తుగా యుద్ధంలో మరణించినట్లు వార్త! రాబిన్ కుప్పకూలిపోయాడు. తన ముందు తనను ప్రేమించిన మహారాజులు ఇద్దరు వెళ్లిపోయారు.

రిచర్డ్ తమ్ముడు జాన్ రాజ్యానికి వచ్చాడు. అతనికి రాజరికం రాగానే మంచితనం పోయింది. సిరి రాగానే మగసిరి మటుమాయం అయిపోయింది. పరగణా షెరీఫ్ సలహాలు విని షెర్ వుడ్ లో రాబిన్ మకాము మట్టుపెట్టాలని పెద్ద సైన్యం పిలిపించాడు. జబ్బుపడ్డ రాబిన్ కి ఇది పిడుగుపాటయిపోయింది.

జాన్ సైన్యం వచ్చి పడింది. షెర్ వుడ్ లో ఘోరమైన రణం అకారణంగా జరిగి దారుణంగా మారణం అయిపోయింది. అటు జాన్ కీ, ఇటు రాబిన్ కీ కుడిభుజాల వంటి వీరులు పోయారు. ఫ్రయర్, లిటిల్ జాన్ రాబిన్ కి మిగిలారు. రాబిన్ కి యుద్ధంలో పెద్ద గాయం తగిలింది. ఆ తగిలింది అలా మిగిలింది.



షెర్ వుడ్ లో రాబిన్ రేపు లేకపోవచ్చు. మేరియన్ మనస్సులో అతను చిరంజీవి.

రాబిన్ హుడ్

షెర్‌వుడ్‌లో చాలా దూరం లోలోపలికి వెళ్ళిపోయింది రాబిన్ ముఠా. అలా వెళ్ళి వెళ్ళి ఉత్తర దిక్కున కిర్క్‌లీస్ అబీ అనే చోటికి చేరారు అంతా. అక్కడ ఒకనాటి రాబిన్ పాత చుట్టం ఉంది. ఈ దిక్కున ఈ దిక్కున్నా ఉందికదా అని రాబిన్ తనదండుతో సహా వచ్చాడు.

ఈ చుట్టం రాబిన్‌ని చూడ్డంతోనే తియ్యగా నవ్వుతూనే మొహం మాడ్చుకుంది. సిరిసంపద లుండగా జ్ఞాపకం లేకపోయినా అవి పోగానే వచ్చినందుకు సంతోషమే నంటూ ఎడ మొహం పెట్టి, లేని జాలిపోయి, గాయం కట్టు కడతానని రాబిన్‌ని ఒక్కణ్ణే రమ్మని, మేరియన్‌నీ, మిగతా వాళ్ళనీ గది బైట బైటా యుంచమని చెప్పింది ఆ చుట్టం. తియ్యంగానే మాట్లాడుతూ గాయం కట్టు కట్టినట్టు నటిస్తూ ఆ చుట్టం రాబిన్ చేతిలో నరం ఒకటి కత్తిరించింది. చాలా రక్తం నేలపాలై కారిపోయింది.

గంట తరువాత రాబిన్ కన్ను తెరచి చూసేసరికి ఎదట ప్రపంచమంతా నీరసంగా పాలిపోయి కనిపించింది. మంచంలోంచి లేవబోయి తూలిపోయాడు. జరిగిన అన్యాయం రాబిన్‌కి అర్థమైంది.

ఆ చుట్టం తన పని కాగానే మేరియన్‌ని లోపలికి రమ్మని రాబిన్‌ని జాగ్రత్తగా చూస్తూ ఉండమని నాటింగ్‌హాం పోయి వస్తానని పోయిందిగాని రానే లేదు మళ్ళీ.

మేరియన్‌కి జరిగిన మోసం అర్థమైంది. రాబిన్ ప్రాణం నీరసంఅయిపోయింది. బలహీనంగా అలాగే కొమ్ము బూర మూడుసార్లు ప్రాణవాయువుతో నింపాడు. ప్రాణానికి ప్రాణాలయిన అతని బలగం అంతా పరుగున వచ్చి దిగులుగానిలబడ్డారు. లిటిల్‌జాన్‌కి రాబిన్ చుట్టం చేసిన మోసం అర్థమైంది. ముందు ఒక్కసారి రాబిన్ అవస్థ చూసి ఖావురుమన్నాడు. వెంటనే నిబ్బరించుకుని "దొరా! నీ చుట్టం చేసిన మోసం నాకు అర్థమైంది. గాయం కట్టు కడ

తానని నీలో రక్తం ఓడ్చేసింది. చట్టాలూ, చట్టానికి చుట్టాలూ కూడా నీ మంచిని పంచుకుని దివైనా అసలు చుట్టం ముసలి కన్నిగు కాగ్స్, నీ నెత్తురు పీల్చి నన్ను పిప్పి చేసింది.

ఇటువంటి చుట్టాలూ చుట్టుముట్టి ఉంటే తుదముట్టించక తప్పదు. ఈ యిల్లూ, వాకిళ్లూ అన్నీ తగలపెట్టి ఆపిశాచిని నిలువునా నాశనం చేస్తాను" అంటూ బాణం తీశాడు లిటిల్ జాన్.

పాలిపోయిన మొహంతో పేలవంగా నవ్వుతూ జాలిగా యిలా అన్నాడు రాబిన్:

"జాన్! నామీద ప్రేమ కొద్దీ ఏమేమిటో అంటున్నావు. చూడు! నీ మీద నా కెన్నెన్నో ఆశలున్నాయి. నా ఆశలన్నీ నీకు అప్పచెప్పే సమయం వచ్చింది. నా జన్మలో ఎన్నడూ ఆడదానికి హాని చేయలేదు. ఆడది నాకు శత్రువయినా నేను తల వంచుతాను అయితే నేను బ్రతికి ఉన్నంతగా నాకా అవస్థ పట్టలేదు. ఆడదానిమీద పగ నా మతం కాదు. అంతే కాదు. ఆ ఆడది ప్రేమించిన వాణ్ణి కూడా నేను ముట్టుకోలేదు. రాను రానూ ఆడవాళ్ళతోనూ, పిల్లలతోనూ కూడా యుద్ధం చేసే వాళ్లు వస్తారు. రోజుల రివాజులు అట్లా ఉన్నాయి. నన్ను నువ్వు నిజంగా ప్రేమిస్తుంటే నువ్వు బ్రతికున్నన్నాళ్లూ నా మాట నిలబెట్టు. మాట తప్పితే ఒట్టు.

లిటిల్ జాన్ మోకాళ్ళమీద నిలబడి రాబిన్ చేతులో చెయివేసి మాట యిచ్చాడు.

ఏమీ అర్థం కాకుండా రాత్రి చీకటిగా వచ్చి బరువుగా గడచి పోయి మెల్లిగా తెల్లవారింది.

రాబిన్ హుడ్ తన పక్కమీద పక్కనున్న బాణం చేపట్టి మెల్లిగా లేవబోయాడు. కాని లేవలేక తూలి మళ్ళీ వాలిపోయాడు. మేరియాన్ కళ్ళ వెంబడి ఎందుకో బాధగా నీళ్ళు కారాయి. రాబిన్ కళ్లు నీళ్లతో నవ్వుతూ క్షణం మెరిసి పోయాయి.

"పిచ్చిదానా. ఎందుకు కళ్లనీళ్లు. నాకెంత హాయిగా ఉందో తెలుసా. ఈ శరీరం చచ్చుపడి పోయింది. కాస్సేపటిలో చచ్చిపోతుంది. కాని నేనెక్కడికి పోతాను? శరీరంతో పాటు చచ్చిపోయేవాళ్లు చాలా మంది వుంటారు. కాని నేను ఎప్పుడూ జీవిస్తాను. బతికినన్నాళ్లూ నా బాణం చెప్పినట్టు విన్నాను. యిప్పుడూ అంతే. నా బాణం కడసారిగా వదుల్తాను. ఆ పచ్చని తోపులో ఈ తూపు ఎక్కడ నాటుకుంటుందో అక్కడే మట్టిలో కలిసిపోతుంది ఈ శరీరం. ఆ శరీరం అటుపోగానే నేను నీలో ఉండిపోతాను." అంటూ రాబిన్ హుడ్ మేరియాన్ని కౌగలించుకున్నాడు.

లిటిల్ జాన్‌కి గొంతు పెగిలి మాట రాలేదు. గుండె కుంచె పగిలిపోయి జాలి నిరు కన్నీటి కాలువలై కారి పోయింది.

వెన్నెల

వెన్నెలొచ్చిందమ్మ
వెన్నెలొచ్చింది!
మల్లెలా తెల్లగా,
మంచులా చల్లగా॥

తూర్పు కొండెక్కి వెన
తొంగి చూసింది!
గుడిగోపురములో గున
గునలు చెప్పింది॥
కొలనేటిలో మునిగి
జలక మాడింది!
పొడియిసుకలో దోగి
పొర్లి సాగింది॥

కలువ పూబాలలను
పలకరించింది!
చిరునవ్వు వెలుగులను
చిలకరించింది॥

మునిపాల మాబాల
సరస చేరింది!
చిరుబుగ్గపై కేలు
చిటికె వేసింది॥

అలపర్తి వెంకట సుబ్బారావు

రాబిన్ హుడ్

రాబిన్ హుడ్ మేరియన్ సాయంతో మెల్లిగా లేచి నిలబడి ఎదురు కిటికీ దగ్గరకు వెళ్ళాడు. లిటిల్ జాన్ అతనికి ప్రాణానికి ప్రాణమైన బాణం అందించాడు. ఆ బాణం రాబిన్ పట్టగానే అక్కడవున్న అందరికీ ముప్ఫయియేళ్ల రాబిన్ లీలలు కళ్ళలో కదలి మనస్సులో నిలిచిపోయాయి. కడసారి వదలిన ఆ బాణం తోసాగి వెళ్ళిన వేగంతోనే ఫర్లాంగు దొర్లి వచ్చి తివాచీ లాంటి పచ్చికలో రాబిన్ లాంటి ధాటీ అయిన ఓకు చెట్టు నీడలో నాటుకుపోయింది.

రాబిన్ కళ్లు అటు ఆ బాణాన్ని యిటు మేరియన్‌నీ, జాన్‌నీ చూసి తళుక్కున మెరిశాయి.

మంచంలో వాలిపోయాడు రాబిన్.

'చూడు కేరీ—నా ఆకుపచ్చ వేట బట్టలతో మెత్తగా పక్క వేసి శరీరం దానిమీదికి చేర్చండి. నా ప్రాణానికి ప్రాణమైన బాణం నా పక్కనే ఉంచండి. ఏదీ కమ్మగా చల్లగా హాయిగా ఒకపాట పాడు. ఈ చల్లని గాలులు ఇలా వస్తూ ఉండగానే, చెట్టుపుట్టల చిట్టిపిట్టలు జిలిబిలి పలుకుతూ ఉండగానే ఈ పచ్చని తోటలో నీ పాటవింటూ కన్నుమూస్తాను. ఇక శాశ్వతంగా జీవిస్తాను." అన్నాడు రాబిన్ హుడ్.

అయితే అలా అన్న రాబిన్ హుడ్ అటు తర్వాత లేడు.

అతను మట్టిలో కలిసినచోట బాణం నిలిచిపోయింది—అంతే.

ఆర్తులకు రక్ష, ధూర్తులకు శిక్ష అయిన రాబిన్ చరిత్ర మాత్రం ఇప్పటికీ అలానే ఉండిపోయింది.

ఏ ఓటమీ లేక, ఏ గాయం తగలక రాబిన్ కీర్తి కాయం అమరమైపోయింది.

వాలుగాలుల్లో కలసిన రాబిన్ ప్రాణవాయువు తరువాత వేనవేల రాబిన్‌లకు ప్రాణభిక్ష పెట్టింది.

షెర్‌వుడ్‌కి రాజుగా బ్రతికిన రాబిన్ హుడ్ శరీరం చాలించి ఆ నాటినించి ఈ నాటివరకూ, అందరి మనస్సులలోనూ రాజై రాజ్యం చేస్తూనే వున్నాడు.

ఎక్కడ విన్నా అతనికథలే—

ఎక్కడకన్నా అతనికథలే.


దయ, జాలి, ప్రేమ, ధైర్యం, శౌర్యం అనే పంచప్రాణాలు లోకంలో ఉన్నంతకాలం రాబిన్ హుడ్ జీవిస్తాడు.

అయితే దేవుడు ఉన్నాడా లేడా అన్నట్టు రాబిన్ దొంగా దొరా? అనే అనుమానం కూడా చాలా మందికి ఉండిపోయింది.

ఇంతటితో ఈ కథ అయిపోయింది. అంటే మనం చెప్పటానికి కథ ఇక లేదు. ఇంతటితో అయిపోయింది. కాని రాబిన్ కథ ఎప్పుడూ వుంది. రాబిన్ కథ ఎప్పటికీ అయిపోదు. అలా అయిపోతే అది రాబిన్ కథే కాదు.

కలిసి చిన్నారి చికిలి పిట్టల
పలుకు జిలిబిలి పాటలో
అడవి గాలులు సుడిసినట్లే
వనాలలో నవ్యడులలో
వినుచు వీనుల విందుగా రా
బినుల పాట పసందుగా
యోగుడైనా వీరుడూ నగ
ధీరుడూ సముదారుడూ
అయిన రాబిన్ అమరగాథలు
అమర రాబిన్ మధురగాథలు.

(అయిపోయింది.)



ఖ్యాతి తెచ్చిన నీతి

అనేక వందల వత్సరాలకు పూర్వం 'బదరికావనం' అనే ఒక అడవి వుండేది. ఆ అడవిలో ఒక నది ఒడ్డున ఒక ఆశ్రమం ఉండేది. అక్కడ శంఖుడు, లిఖితుడు అనే ఇద్దరు ఋషులు తపస్సు చేసుకుంటూ ఉండేవారు. వారిద్దరూ అన్నదమ్ములకంటేకూడా అమితాప్యాయతతో కలిసి మెలిసి వుండేవారు. అడవిలో కందమూలాలు ఏరికొని వచ్చి వాటిని భక్షిస్తూ, సర్వదా భగవంతుని ధ్యానిస్తూ, నిత్యమూ తపోనిష్ఠలో మునిగి చిదానందం పొందేవారు.

ఆ ఇద్దరిలో శంఖుడు పెద్దవాడు. లిఖితుడు అతణ్ణి గురువుగా భావించేవాడు. సందేహాలను అతనికి తెల్పి సలహాలను పొందేవాడు, అతను చెప్పినట్లే నిత్యమూ నడచుకొనేవాడు. చివరకు ఏ చిన్నవిషయం అయినాసరే అతనితో చర్చించందే పూరుకొనేవాడుగాడు.

ఒకసారి అతని మస్తిష్కంలో ఓ చిన్న సందేహం బయలుదేరింది. వెంటనే శంఖునివద్దకు వెళ్ళి—

"కాయం నిక్కముగాదు—కీర్తే శాశ్వతంగా మానవుణ్ణి ఈ ప్రపంచములో నిలబెట్టేది! కీర్తిగల మానవుడు చచ్చినా బ్రతికినట్లే లెక్క! అంటారు. ఈవిషయంలో మీ ఉద్దేశ్యం ఏమిటి గురుదేవా!" అని ప్రశ్నించాడు.

"నీవన్నమాట ముమ్మాటికీ నిజమే! జీవితంలో మనం సంపాదించుకున్నది మనవెంట తీసుకుపోతున్నామా అంటే అది కీర్తి ఒక్కటే నాయనా!" అని అతని సందేహనివృత్తి చేశాడు శంఖుడు.

"సందేహాన్నయితే నివారించారుగాని, అది నెరవేరేవిధానాన్ని మాత్రం సూచించారుగాదు!" అని మళ్ళా తనకోర్కె బయటపెట్టాడు లిఖితుడు.

రాజగోపాల్

"నాయనా! దానికేముంది? మన తర్వాతవాళ్ళు మనను చిరకాలం తలచుకునేటట్లుగా వుండే పనేదైనాసరే చేస్తేసరి!" అన్నాడు శంఖుడు.

చివరకు ఇద్దరూ బాగా ఆలోచించి ఒక నిర్ధారణకువచ్చారు. అందులకు కొన్ని షరతులుగూడా నిర్ణయించుకున్నారు.

ఆశ్రమంచుట్టూ మేలురకాలైన ఫలవృక్షాలను నాటాలని నిశ్చయించారు. అందుకుగాను పగల్లా తోటపని చూచుకునే బాధ్యత శంఖుడిది. ఆ సమయంలో పూజాద్రవ్యాలు, కందమూలాలు సేకరించే బాధ్యత లిఖితుడిది. సాయంత్రం సమయంలో లిఖితుడు తోటపని చూచుకోవాలి. శంఖుడు కందమూలాలు వగైరాలు సేకరించాలి. ఒకరితోనొకరు చెప్పకుండా ఏపనీ చేయరాదు! అని కొన్ని నిబంధనలు ఏర్పరచుకున్నారు.

అనుకున్నప్రకారంగా ప్రొద్దున ఝామున చెట్లకు నీళ్ళుపోయటం, కలుపుతియ్యటం శంఖుడు చూచుకునేవాడు. కందమూలాలు సేకరించి పూజాద్రవ్యాలు, అగ్నిహోత్రం వగైరా వగైరాలు లిఖితుడు చూచుకొనేవాడు. సాయంత్రసమయాల్లో లిఖితుడు తోటపని, శంఖుడు పూజాద్రవ్యాలు, భోజన సదుపాయాలు చూచుకొనేవాడు.

ఈవిధంగా కొన్ని సంవత్సరాలు గడిచాయి. గురుశిష్యుల ప్రయత్నాలు ఫలించాయి! ఎన్నాళ్ళనుంచో ఎదురుచూస్తున్న వసంతలక్ష్మి వనంలో తాండవం చేసింది. కోయిలలు ఆ మనోహార్యానికి పారవశ్యంతో కమ్మని కంఠాన్ని విప్పి అతిశ్రవణానందంగా పాడాయి. అనేకరకాలైన పక్షులు తోటలో కలకలలాడేవి. తోటలోని చెట్లు ఫలభారంతో వంగి అతివయ్యారంగా చల్ల గాలిలో ఊగసాగాయి.

ఆరోజున పున్నమి. సూర్యాస్తమయం కావచ్చింది. లిఖితుడు తోటలో తనపని పూర్తిచేసుకొని రోజూప్రకారం ప్రక్కన ప్రవహించే నదిలో కాలుసేతులు కడిగికొని ఆశ్రమానికి బయలుదేరాడు. కాని అప్పటికింకా శంఖుడు పూజాద్రవ్య సేకరణకుపోయి తిరిగిరాలేదు. త్రోవలో అతనిదృష్టి ఓ ఫలవృక్షంపై బడింది. చిటారికొమ్మన మిఠాయి పొట్లంలా మిగలముగ్గిన పండొకదాన్ని రెండు రామచిలుకలు జంటగ కూర్చొని విందుభోజనం ఆరగిస్తున్నాయి. ఆ దృశ్యం చూచి


అత్యంత సొగసు
మీరు "హేజ్‌లైన్ స్నో" వాడుచుంటే అత్యుష్ణ
ప్రాంతపు ఎండ, గాలి లేక వర్షము మీ సొగసును
కళంకం పర్చజాలవు. చర్మ సౌందర్యమును
కలిగించుటకు దివ్యమైన "హేజ్‌లైన్ స్నో"
మీ చర్మమును మృదువుగాను సొగసుగాను వుంచును.
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు

ఖ్యాతి తెచ్చిన నీతి

కి, ఎద్దాం అని మరికాస్త చెట్టు దాపుకు జరిగాడు. అతని కాళ్ళక్రింద పడ్డ ఎండుఆకులు గలగలామని చప్పుడుచేయటమే తడవుగా పైనచిలకల జంట ఆకాశంలో కెగిరి కంటికి కనిపించకుండా పోయాయి. కాని ఆ పండును చూచినసమయంనుంచి, లిఖితుడినోరూరసాగింది. ఇక తను తినవలెనన్న కోర్కె ఘాఢంగా నాటటంతో, కాయను ఇక కోసి తిన కుండ వుండలేకపోయాడు. ఒక్క ఉదుటున చెట్టెక్కి పండునుకోసి కమ్మగా తిని తనకోర్కెను తీర్చుకున్నాడు.

పున్నమి రాత్రిసమయం, వెన్నెల పిండారబోసినట్లుగావుండేది. శంఖుడు తనతపస్సు పూర్తిచేసుకుని భోజనంకోసం బయలుదేరాడు. లిఖితుడు నరాసరి గురుపాదాల్ని పట్టుకుని జరిగినదంతా విన్నవించుకున్నాడు. అంతేగాక శంఖుణ్ణిక్షమాభిక్ష వేడుకొన్నాడు. అందుకు శంఖుడు చాల విచారించాడు!

"నాయనా! కట్టుబాట్లకు విరుద్ధంగా నడచావు. అదియునూగాక మూగజీవాల నోటిదగ్గర ఆహారాన్ని పడగొట్టావు! ఇట్టికార్యం దొంగతనమునకు సమానం! కావున తగు ప్రాయశ్చిత్తం పొందక తప్పదు బాబు!" అని శంఖుడు అనటమే తడవుగా లిఖితుడు ఆదేశపు మహారాజువద్దకు బయలుదేరాడు శంఖుని వద్ద శెలవుతీసుకొని.

ఆదేశపు మహారాజు ఆదేశానుసారం, లిఖితునకు దొంగతనానికి శిక్షగా అతనిచేతులు ఖండించబడ్డాయి. మొండిచేతులనుండి దండిగా రక్తంకారింది. ఎనలేనిబాధ పుట్టింది. అయినా లిఖితుడు గురువాజ్ఞను శిరసావహించానన్న సంతోషంతో మరుక్షణంలో ఆశ్రమానికి తిరిగివచ్చాడు. గురువుకు ప్రణమిల్లాడు.

శంఖుడి నయనాలు జలపూరితాలయినాయి. రెండుఆనందబాష్పాలు శిష్యుని త్యాగనిరతికి మెచ్చుకుంటూ క్రిందరాలాయి "నాయనా! నీ నీతి, నిజాయితీ నీ దేహానికి కవచాలు! నీ తపస్సు ఫలించింది! పోయి ఆనదిలో స్నానమాడి శుచివై రా!" అని ఆజ్ఞాపించాడు.

లిఖితుడు ఆశ్రమంప్రక్కన ప్రవహించే నదిలో స్నానంచేయటానికని ఒక్కమునక వేశాడు. మరుక్షణంలో ఒక చిత్రాతిచిత్రమైన వింత జరిగింది. లేచి తనను తాను చూచుకొని, తనకన్నుల తాను నమ్మలేకపోయాడు. చిత్రం ఏమంటే పోయిన తనచేతులు మరల యథాస్థానంలో వున్నాయి!

అమితానందంతో గురువు పాదపంకజాలపై బడ్డాడు. శంఖుడు శిష్యునిజూచి "నాయనా! నీ నీతి నిజాయితీలు భగవంతుడుగూడ గమనించాడు! నీజన్మ చరితార్థము! నీకు ఈ చేతులను ప్రసాదించిన ఈనది 'బాహుద' అని పిలువబడుతుందిగాక! ఈ ఆశ్రమప్రాంతమంతా 'బదరికావనం' అని పిలువబడునుగాక!" అని దీవించి ఘాఢంగా ఆలింగనం చేసుకొన్నాడు పుత్రవాత్సల్యంతో. ★

విచిత్ర సృష్టి

నడివేసవి దినములలో
నడుచుచు నొక జోగుచుండె
తడియారిన గొంతుకతో
కడు పొక్కిన అడుగులతో.

భానుని కిరణముల వేడి
మేనం జెమ్మటలు నిండె
పోనేరక మఱి ముందుకు
గ్లాని తీర విశ్రమించె.

తనకు నీడనిచ్చెడు మ
ఱ్ఱిని జూచుచు తలపోసెను
"ఘనమగు నీ వృక్షమునకు
పనికిరాని చిన్నపండ్లు!

"చిన్నదయిన గుమ్మడికిని
చెన్నుమీర పెద్ద పండ్లు
నున్నగదా భగవంతుని
కున్న వివేకమ్ము నిజము."


ఎంతో హాయిగా నీడను
కొంతసేపు నిద్రించెను
సంతసమున లేవగాను
వింతగొలిపె దృశ్యమొకటి.

ఒడలుమఱచి నిద్రించిన
బడిరొ మీద పండ్ల వెన్నొ
పడిలేకయె, నొప్పింపక,
చెడనీయక, సుఖనిద్రను.

ఎంత దయాశాలియొ భగ
వంతుడు వటవృక్షమునకు
వింతగ కడుచిన్న పండ్లు
నంతరించి రక్షించెను.

పెద్దపండ్లె యున్న యెడల
తద్దయు తనమీద పడిన
హద్దులేని బాధ గలిగి
పెద్ద నిదుర చెందవలయు.

శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి



అశ్వరాజ్ వారి 'దీపావళి' చిత్రంలో రంగారావు, రమణారెడ్డి, మొదలగువారు.

సినిమా

అన్నా - చెల్లెలు

తారాబలం లేకుండా కథాబలంపై చిత్రంగా మూడుగంటల కాలక్షేపం ఇవ్వగల చిత్రం మోడరన్‌థియేటర్సువారి 'అన్నా చెల్లెలు'. మొన్న ఏడవ తేదీని పొన్నలూరి స్టూడియోస్‌లో పత్రికలవారికి ప్రదర్శించారు.

అతి పదకొండు రంజైనపాటలమీదుగా ఆటలమీదుగా సాగిపోయే అన్నా చెల్లెలు కథానాయిక కాంతం (దేవిక) అనే పదహారేళ్ళ పరువంగల పిల్ల పరువులో పం లేకుండా అన్న రాజా (రమణమూర్తి) తో కాలంగడుపుతూ ఉంటుంది. అయితే కాంతం సౌందర్యరాశి కావడంతో అయస్కాంతంలా అందర్నీ ఆకర్షిస్తుంది. అందులో వయసుమళ్ళిన (దని మనంఅనుకోవలసిన) జమీందార్ జానకిరామయ్య (వి. వి. సుబ్బారావు జూనియర్) ఒకడు, బందిపోటు ముఠాధిపతి అగ్గిపిడుగు జగ్గడు (రాజనాల) ఒకడు పోటీపడతారు. జమీందారు కూతురు శారద (మీనాకుమారి) పట్నం చదువు ముగించివచ్చి తనవద్ద పాలికాపుగా వున్న రాజాను ప్రేమించి పెళ్ళాడాలని అనుకుంటుంటుంది. కాని జమీందార్ జానకి రామయ్య సంబంధాలు (అల్లు రామలింగయ్య) పోయడంతో వచ్చుగన్నె కుసాలెం బుచ్చిబాబు (చలం) అనే ధనికయువకుడికి తనకూతురు నివ్వాలనే ఏర్పాటులో ఉంటాడు.

పెళ్ళిచూపులకు వచ్చిన బుచ్చిబాబు కాంతాన్నిచూసి ప్రేమించి రాజానీ, శారదనీ దీవించి తన పెళ్ళిఏర్పాట్లు చేసి కబురంపమని చెప్పిపోతాడు. ఈలోగా కాంతం కోసం జమీందారు, బందిపోటు పోటీపడి కాంతం గీతనే మార్చేస్తారు. బలవంతాన తన

చిత్రం	—	అన్నా చెల్లెలు
సమర్పణ	—	మోడర్న్ థియేటర్స్
దర్శకత్వం	—	విఠలాచార్య
రచన	—	జి. కృష్ణమూర్తి
సంగీతం	—	రాజన్-నాగేంద్ర
ఛాయ	—	ఎస్. కె. వరదరాజన్
నృత్యం	—	బి. జయరాం
కళ	—	కె. బి. యస్. మణి

వంతం ఫలవంతం చేసుకుంటాడు జగ్గడు. కాంతాన్ని రెండో పెళ్ళి చేసుకుంటాడు. ఈ సంగతివిన్న బుచ్చిబాబు పిచ్చిబాడై వెంకేలు పడిపోయి ప్రేమించడం మానేస్తాడు. కాని అతని ప్రేమకే మరో పల్లె కేడు చు వరభాసు పెట్టి అతని కోటాకి చూపి తనకోదాకి ఏర్పరచుకుంటుంది. కాంతంగీత ఇలా అయిందన్న బాధతో కసితో రాజా జగ్గడిని పరిమార్చాలని వస్తాడు. కాని కాంతం అన్నను హితోపదేశంచేసి కానివాడయినా కట్టుకున్న తరవాత దేవుడితో సమానమేనని తన భాగ్యరేఖ మారవద్దని వేడుకుంటుంది. రాజా కాంతం సౌభాగ్యాన్ని దీవించి వెళ్ళిపోతాడు.

జమీందార్ జానకిరామయ్య సంబంధాలతో యుక్తిపన్ని జగ్గడి ముఠాలో ఎర్రన్న (మిక్కిలినేని) అనే దొంగని వల్లో వేసుకుని పదివేలరూపాయలకు ఒప్పించి నిజాయితీగా చేసి జగ్గడిని చంపించాలనుకుంటాడు. మోసంచేసి జగ్గడిని చంపాననుకున్న ఎర్రన్న మోసం బెరిపెట్టి కాంతాన్ని చెరపట్టి జమీందార్‌కి అప్పచెబుతాడు. జగ్గడు చచ్చిపోయాడని జగమంతా నమ్ముతుంది. కాంతం ఏకాంతంలో కుమిలిపోతుంది. కాని చావుతప్పిన జగ్గడు వచ్చి చాడి కానిదిశరపు గోపురం చెరిపిన ఏ చల్లనితల్లి పంచనపంచప్రాణాలు నిలబెట్టుకుని

తనలో క్రౌర్యం, పశుత్వం నిర్దయ వదిలేసి మానవత్వం అలవరచుకుంటాడు. అతన్ని చీకటిలో కాంతాన్ని తెచ్చుకోవాలని వచ్చిన జాతి బాధ్యతలు తెలుసుకున్న మహారాణిని ఎలాగైనా రక్షించుకోవాలని ప్రయత్నంతో యుద్ధం చేసి చంపుతాడు. ఇంతలో తరవాత కథనడక కలిగిన పోలీసులు వచ్చి అక్కడికి పట్టుకుంటారు. చేసిన తప్పుల శిక్ష చెరసాలలో అనుభవించి అక్కడు తిరిగి ఉత్తముడై వస్తాడు.

కారణా రాజులకు, ఖచ్చితాయుధ అప్పనప్పుడూ పెళ్ళయిపోగానే కథ కంచికి వెళ్ళిపోతుంది.

చిత్రం చూస్తున్నంతసేపూ కళ్ళు చెవులూ తీరిక లేని కాలక్షేపం చేస్తాయి. చక్కని



తిరుమలావారి 'సమాజం'లో మల్లీశ్వరి.



మాడరన్ థియేటర్స్ వారి "అన్నా చెల్లెలు" చిత్రంలో రాజనాల, దేవిక

ఛాయాగ్రహణం ఇందులో ఒక విశేషం. పాలా లాంటి దృశ్యాలూ, కొండలూ, కోనలూ చల్లగా ఉన్నాయి.

రాజనాల, రమణాచలం, దేవిక మంచిపేర్లు ప్రాయంగా నటించారు. రమణాచలం ధరించిన ఈ పాత్ర తనకు చలం బాగా సరిపోతా డనిపించింది. రమణమూర్తి, మీనాకుమారి, అల్లు రామలింగయ్య సహజంగా నటించారు. కాని జానకిరామయ్య పాత్ర వయస్సూ, హుందాతనం మాని లాంగుకోటు మాత్రం తొడిగేసుకుని కాలేజి డ్రామానటన జ్ఞాపకం చేసింది.

చిత్రానికి పెట్టినవగల్లో పాటలు మాటలూ సంగీతం కూడా వస్తాయి. రాజన్-నాగేంద్ర కట్టిన జానపద బాణీలువాటి వెనక సన్నాయి మూజావాణీలు చెవులకు చవులిస్తాయి. 'వనచీరాకట్టింది' 'కొట్టిన చెయ్యేకొంగూ 'చిన్నపాపా' అనేపాటలూ, చలం వెనక పిఠాపురం పద్యాలూ మిఠాయిలా తీయగా ఉన్నాయి.

వినోదంకోసం నృత్యగీతాలతో పాటు అత్యాభినయం (ఓవర్ యాక్షన్) కూడా అవసరమని అనుకునేవాళ్ళలో విఠలాచార్య కూడా ఒకరని ఈ చిత్రం రుజువు చేస్తోంది. ఆ అభిప్రాయం తెరచాటుకుపోతే తెరపైన విఠలాచార్య మరింత వినోదవంతమైన చిత్రాలు సృష్టించగలరు.


కేవలం కాలక్షేపం కావాలనుకున్నవారు ఈ చిత్రంమూస్తే ఖర్చయిన కాలానికి విచారించవలసిన ఆరగదు. తగ్గ వినోదం పొందుతారు. ★

సమాజం

పేరు చూసి తీరు ఊహించుమని, పేరు వేరూ తీరు వేరూ అని పెదవి విరిచే 'మహాగాయకులు' ఎక్కువపడితే అక్కడే ఉంటారు. అటువంటివా రెవరైనా సరే చిత్ర ములాధారి 'సమాజం' చూసి-పేరునుబట్టి ఇందులో 'సమాజం' అనే సమాసానికి వ్యక్తరూపం కనపడలేదని వాపోవటం తథ్యమేగాని అది సత్యం కాకపోదు. 'సమాజం' అనే పేరు చూడగానే ఎగుడుదిగుడు సమాజాన్ని కడుపులో పెట్టుకున్న కథ ఏదో స్ఫురిస్తుంది.

ఒకానొక డాక్టర్ (గుమ్మడి) డాక్టరీ చదివే రోజుల్లో ఒకనాటి రాత్రి భార్యకు జబ్బుగా ఉండగా బయట అరుగు మీద విడిచిన పిల్లను తీసుకొస్తాడు. ఆ పిల్లను సింహాలు (ఆర్. నాగేశ్వరరావు) అనే దొంగ చిన్నతనంలో తస్కరించి తన అక్కగారి కిస్తాడు. కాని ఆమె పోషించలేక తీర్థంలో దొరికిందని చెప్పి వెంకటాచలం (నాగయ్య) అనే సజ్జనుడికి యిస్తారు. ఆయన ఆదర్శమైన పెంపకంలో ఆ పిల్ల గౌరి (గిరిజ)గా పెరిగి పెళ్లీడు పిల్ల అవుతుంది. ఇలా ఉండగా ఒకనాడు ప్రక్కవూరి జమీందారు (సి. యస్. ఆర్.) ఆ వూరికి పొలం వసూళ్ళమీద కొడుకు శంకర్ (జగ్గయ్య) ను పంపుతాడు. వసూళ్ళమాట మరచిన శంకర్ గౌరి నృత్యవిలాసాలు చూసి ముగ్ధుడై జారిపడి జబ్బుతిని సదాచారి వెంకటాచలంగారింట పరిచర్యలు అందుకుంటాడు. అక్కడ గాయంమాని గౌరీశంకరుల హృదయాల్లో ప్రేమగాయం మానిగా మిగిలిపోతుంది. శంకర్ గౌరిని పెళ్ళిచేసుకుంటానని తనతండ్రిని ఒప్పిస్తానని చెప్పి వెళ్ళిపోతాడు. ఈలోగా వెంకటాచలంగారికి గుంటూరునుంచి అలనాడు తనకు బిడ్డనిచ్చిన మన సింహాలు అక్కగారు అంతిమ ఘడియల్లో ఉన్నట్టు ఉత్తరం వస్తుంది. అక్కడ సింహాలు గౌరి వయస్సునుచూసి ఊహిస్తాడు. అక్కగారు మరణించగానే ఆ ఉత్తరక్రియలకు లేక బావురుమన్న సింహాలుకు గౌరి తననెక్లేసుతీసి ఇచ్చివేస్తుంది.

తరువాత శంకర్ తన వివాహం మాట తండ్రికి చెప్పగానే ఆయన అంతస్తూ మాపక చింతసుమారా కోక వెంటనే ఒప్పుకుని (సమాజం!) పెళ్ళిచేసేస్తాడు. ఇదివిన్న సింహాలు డబ్బు తిన్న తోడులా పగబట్టి జమీందారు ఇంటికివస్తాడు. తెరకలు ఫలించగానే పెంపుడుకలు లేకుండా కాపురం సాగుతూఉంటుంది. కాని ఓరోజు శంకర్ తన ఫ్రెండ్సందరికీ పార్టీ ఇస్తూ భార్యగారికి ముప్పయివేల రూపాయలు పెట్టి (కేవలం కథ అడ్డంతిరగడానికి!) ఒక నెక్లేసు కొనుక్కు వచ్చి ఇస్తాడు. అది గౌరి పక్కటేపాయ్ పైనఉంచి ముస్తాబు చేసుకుంటున్న టైంలో సింహాలు హఠాత్తుగా గదిలో ప్రవేశిస్తాడు. తన అక్కగారి అంత్యక్రియలకు గౌరి ఇచ్చిన నెక్లేసు దొంగసొమ్మనే అనుమానంతో పోలీసులు పట్టుకున్నారని కనుక తానే ఆ నెక్లేసు ఇచ్చినట్లు వ్రాసి ఇమ్మని ప్రాధేయపడి కొత్తనెక్లేస్ తస్కరిస్తాడు. పరిపరివిధాల ఆలోచించి గౌరి అలా వ్రాసి ఇస్తుంది. నెక్లేసు పోయినట్లు జమీందారు పోలీస్ రిపోర్టు ఇవ్వగానే సింహాలు దొరికినా గౌరి వ్రాసిచ్చిన కాగితంచూపి కథను మరింత కట్టుదిట్టం చేసి నిష్క్రమిస్తాడు. గౌరికీ సింహాలుకూ కల సంబంధంపై ప్రబంధాలు ఊహించుకుని బంధం తెంచుకుని పొమ్మని గెంటేస్తాడు జమీందారు. శంకర్ వ్యక్తో వ్యక్తోలమన్న ఊగిపోతాడు. గౌరి దీనదీనంగా నిజం గ్రహించమంటుంది. మామగారి ఆగ్రహానికి గురిఅయి గౌరి పుట్టింటికి 'సమాజ మిదియేనా' అనే శ్రీనివా(యు)స్ పాట అనే బాటమీదుగా వచ్చేస్తుంది. వచ్చీరాగానే తండ్రి వెంకటాచలం గారు మామగారితో అసలురహస్యం చెప్పాలని వస్తాడుకాని విఫలుడై వెళ్ళిపోతాడు.



వసంత్ పిక్చర్స్‌వారి 'సంచారి' చిత్రంలో లీలావతి.

ంతలో సింహాచలం వచ్చి వెంకటాచలంగారి ...నికే గారిని బలవంతాన తేవడీసుకుపోతుం
తక్షం (రాజకులోచన) అనే శక్తి ఇంట
స్తాడు. అక్కడ గారిని చూసిన శంకర్
అని మొహాన దూషించి ఆమెను
గా భావించి వెళ్ళిపోతాడు. ఈ దీను
... మొరవిన్న ముత్యం ఆమెను అర్ధరాత్రి
కెరవిడిపిస్తుంది. అటుతర్వాత ఆమె పుట్టిల్లూ,
...టిల్లూ సముద్రమే అనుకుని అక్కడికి
...రితీయడం ఎవరో తెరజన్ముల అయిన
...సల్లు రక్షించడం అప్పటికి చేరడంవంటి
...కథావిధానంజరిగి వెంకటాచలంగారు
...రిని అసలు తండ్రి (అని తెలియని)
...క్కరికి అప్పచెప్పి కన్నుమూయడం జరుగు
...ంది. దీపావళిపండుగవచ్చి టపాకాయా
...యాంతల్ల కలిపోయిన శంకర్ కూడా
...ప్పటికి చేరడం, కోర్టులో సింహాచలు
... బయటపడి. గౌరి నిరపరాధి అని
... కూతురేనని రుజువు కావడం,
...సుల కష్టడినించి తప్పించుకుని సింహాలు
...టార్ సైకిల్ మీద గౌరీ శంకర్‌లు ఉన్న
...ప్పటికి వాయువేగంతో రావడం, అటన్ని
...రీసులు వెంబడించడం, మొదలైన ఈ ...
...న్ని మంచివాంగు రంగామాలుగా చిత్రానికి
...వరి ముక్తాయింపు జరిగేలా చూసేటట్లు
...చ్చాయి. ...యినాకప్పు దృశ్యాల చిత్రీ
...రణ జనరంజకరణ ప్రకరణం కాగలదు.

చిత్రం మొత్తంమీద చెప్పుకోదగ్గది కథ,
...థనంలో అడ్డాలు తిరుగుతూపోయే కథని
...డ్డాల వార్ యణరావు మూరుగా
...టిగా నిర్వహించారు. అయితే
...ందుకథ ముందుగానే తెలిసిపోతూ
...స్పెన్స్' తగ్గిపోయిందనిపిస్తుంది.
...లుగు విరుపులు అయిదు మలుపులూ తిరిగే
...కథను మరింత కట్టుదిట్టంగా కట్టుకో లే
...గుండేది.

...గా నటనలో సి. యస్. ఆర్. అగ్ర
...ంబూలం అందుకుంటాడు. విలన్‌గా
... ...
...ర్. ...
... ...
... ...
...థను ఆద్యంత అలకని పాత్ర అయినా దానికి
...వంపోలేడు లేలంగి. గౌరిగా గిరిజ చాలా
...హజంగా నటించి దీనగా రాణించింది.
సముద్రాడి, నాగయ్య ధరించిన పాత్రలు వారికి
...లనివి. సునాయాసంగా నిర్వహించారు.

సంగీత రచన సరసంగా ఉన్నది. రెండు
మూడు పాటలు 'బాత్ రూమ్ పాటల'లయ్యే
...కాశం ఉంది. 'కనుల నిదుర రాకపోతే,'
...మాజమిదియేనా' 'జయజయ సీతారామ'
...టలు జనపాటలు కావడం తథ్యం. పాట
...ప్రశంసిస్తే మాటల్ని కాదని కాదని వేరే
...ప్పవలసిన అవసరం ఆట్టే లేదు.

తిరుమలావారి చిరకాల పరిశ్రమ 'సమా
...ం' 'సామాజికుల మనోధర్మం' బాగా
...దర్శిస్తుంది. ...ప్రదాయకమైనచిత్రం.



తిరుమలావారి 'సమాజం' కథనాయికా నాయకులు ఇలా నిలబడి నడిపిస్తారు.

వార్తావరణం

గత సంవత్సరం విదేశాలలో ప్రదర్శించిన దక్షిణ భారత చలనచిత్రాల మీద ఒక కోటి రూపాయల ఆదాయం వచ్చిందని సౌత్ ఇండియన్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటించింది.

* * *

డబ్బింగుకల్ల డబ్బులు చాలాబాగా గిట్టగల వనే గట్టినమ్మకం మరింత బలపడుతున్నట్లు ఒక నిదర్శనం. ఈ సంవత్సరం తెలుగునుంచి తమిళంలోకి డబ్ చేయబడుతున్న చిత్రాలు ఇప్పటివరకు ఇవి: గంగాగౌరీ సంవాదం, రూపవతి, ఎల్. ఎల్. వి., భక్తతులసి, ...ముదు కౌశలం, దీపావళి, ...

...త్రకథ, పార్వతీ కళ్యాణం, ప్రేయసి రాజు.

* * *

అనుపమపిక్చర్స్ నిర్మిస్తున్న ... తెలుగు పౌరాణిక చిత్రానికి ఇటీవల ...టిక్ స్టూడియోస్‌లో ప్రారంభోత్సవం జరిగింది. శ్రీకృష్ణ, అర్జున, సుభద్ర పాత్రలను ఎన్. టి. రామారావు, జగ్గయ్య, దేవికలు ధరిస్తున్నారు. శ్రీ తిలక్ దర్శకత్వం వహిస్తున్నారు.

* * *

మూవార్ ఫిలింస్ అనే ... సంస్థ వారు తమ ప్రథమ చిత్రాన్ని ...సన్ స్టూడియోస్‌లో ప్రారంభించారు. జగ్గయ్య, జానకి ప్రధాన భూమికలు ధరిస్తున్నారు. ...రావు, దర్శకుడు శ్రీ ...ర్.

సరికొత్త సరాగం

(11-వ పేజీ తరువాయి)

అదనంభవం. అటువంటిదేమీ లేదు. లేకపోతే కాలేజీ బ్యూటీనని గర్వమేమో. అయినా అయ్యుండవచ్చు. పోనీ తాను ఆమెను మర్చిపోతే... ఊహుం తానాపని చెయ్యలేదు. ఐతే తన కర్తవ్యమేమిటి. మళ్ళీ రోజూలాగా వెంబడిపడటమేనా? ఊహు అదీ లాభంలేదు. మళ్లీ లేనే వెంబడిబడితే ఆ అమ్మాయి అన్నంతపని చేసినా చెయ్యొచ్చు. కనుక కొన్నిరోజులు మానడమే మంచిది' అని నిర్ణయించుకొన్నాడు. ఇంతలో మోహన్ వాళ్లు భోజనాలకి పోతూ రంగారావుని కూడా పిలిచేటప్పటికి ఊహాలోకంలోనించి బయటబడి, మౌనంగా వారి ననుసరించాడు రంగారావు.

ఒక నెల తర్వాత.

ఒక రోజు రంగారావు హైద్రాబాదు స్టేషన్ ప్లాటుఫారమ్మీద పచార్లు చేస్తున్నాడు రంగారావు. ఎవ్వరూ తోడు లేరేమో ఎప్పుడూ చలాకీగావుండే మనిషి నిరుత్సాహంగా వున్నాడు. రైలు కదిలేందుకు యింకా ఎంతసేపు పడుతుందా అని తడవతడవకీ గడియారంకేసి చూస్తున్నాడు. 'హాయిగా మోహన్ వాళ్లతో కలిసి పోయి వుంటే బాగుండేది. ఒకడినే అయిపోయాను. ఈపాటికి వాళ్లంతా జగ్గూగాడితో సరదాగా గడుపుతూవుంటారు. రేపటికి నేను కూడ వాళ్లతో వుంటాననుకో. అయినా నా పిచ్చిగాని రేపు జగ్గూగాడెట్లా కలు

స్తాడు వాడి పెళ్లి పెట్టుకొని. వాళ్లింట వేట్లా చూస్తారో ఏమిటో' అని తలపోం సాగాడు రంగారావు రేపు జరగబో ప్రియమిత్రుడు జగదీశ్వర్ వివాహ గురించి తల్చుకుంటూ. రంగారావు, శ్వరూ హైస్కూలురోజుల దగ ప్రియమిత్రులు. ఇప్పుడు జగదీశ్వర్ రులో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. రంగ రావుకి, జగదీశ్వర్ కి ఎంతో దగ్గర స్నేహ మయినా రంగారావు ఒక్కసారిగూ వాళ్లింటికి వెళ్లలేదు. అందుకని అతని అక్కడెట్లా వుంటుందో అని అనుమానంగ వుంది.

ఇంతలో గంట గణగణ మ్రోగింది. రంగా రావు త్వరత్వరగా తన పెట్టెవద్దకు వచ్చాడు తన కంపార్టుమెంటులోకి చూసిన రంగా రావు ఆశ్చర్యానికి మేరలేదు. కారణ ఏమంటే అతనెక్కిన పెట్టెలోనే అతని ప్రియురాలు రత్నకుమారి కూర్చొనివుం అతని సీటు కెదురుగుండా. అందులో కొనేమో యింకెవరూలేరు. అంతవ నిరుత్సాహంగావున్న రంగారావుకి రత్న చూసేటప్పటికి వుత్సాహం పెల్లుబికింది ఏమయినాసరే యీసారి అయినా ఆమె ప్రేమ సంపాయించాల్సిందే అనుకొన్నాడు నెలరోజులక్రిందటి సంగతి మర్చిపోయిన రంగారావు. ఇంతలో గార్డు విజిల్ వెయ్య డమూ, యింజను కూతెయ్యడమూ, రంగా రావు పెట్టెలోకి దూకడమూ ఒక్కసారి జరిగాయి.

ఎదురుగుండా రంగారావుని చూసిన రత్న కూడా ఎంతో ఆశ్చర్యపడ్డది. కాని యింత లోనే ముఖం చిట్లించుకున్నది 'వెధవపీడ దాపురించిందే' అన్నట్లు.

రత్నకుమారి కనీసం విష్ అన్నా చెయ్యక పోయేసరికి రంగారావు నిరుత్సాహపడ్డాడు. అయినా తేరుకొని 'హల్లో గుడ్ మార్నింగ్' అన్నాడు నెమ్మదిగా.

'గుడ్ మార్నింగ్' అంది రత్న.

'ఏవూరో వెళ్తున్నట్టున్నారు?' అన్నాడు రంగారావు ఆమెని సంభాషణల్లోకి దింపా అని.

'ఆవిషయాలు మీకనవసరమనుకుంటాను' అంది రత్నకుమారి కరుగ్గా.

రంగారావుకేమీతోచలేదు. మళ్ళీ సంభా షణ ప్రారంభిద్దామా వద్దా అనుకుంటు న్నాడు. 'ఆవిడగారు మాడబోతే విసురుగా వుండె. కనుక మౌనంగా వుండటమే వుత్తమమేమో. కాని ఇంతచక్కనిసమయం దుర్విని యోగంచెయ్యడం మంచిదికాదు. ఏమయినా సరే నాకోర్కె నెరవేర్చుకొనితీరాలి ఇవాళ' అనుకొని నిశ్చయించుకున్నాడు రంగారావు.

'పరీక్షలుదగ్గరకొస్తున్నట్లున్నాయి బాగా చదువుతున్నారా' అని తిరిగి ప్రశ్నించాడు

రంగారావు. రత్న ఎలాఅయినా సంభాషణలోకి దించాలని.

ఈ ప్రశ్నతో రత్నకి విసుగుపుట్టింది. ఎంత వదిలించుకున్నా వదిలేటట్టులేడే పీడ' ...నస్సులో అనుకొని పైకిమాత్రం 'ఏదో ...న్నా'నని చెప్పి, కాలక్షేపంకోసం ...కథలపుస్తకంలో కథలు చదవ...ందలు పెట్టింది.

...న్నా, ఎందుకు నేనంటే అలాచికాకు ...రావు. నేను నీకేంద్రోహం చేసాను చెప్పు. నీ మనోహరసౌందర్యం నన్ను నీ బానిసగా చేసింది. రత్నా నిన్ను నా హృదయపూర్వకంగా ప్రేమించాను. రత్నా నీవులేంది నేను బ్రతకలేను. రత్నా దయయుంచి నాకోర్కె మన్నించి నన్ను ప్రేమించు రత్నా' అంటూ రత్నకుమారి సీటుమీదకెళ్లి కూర్చున్నాడు రంగారావు.

బాగా కథలో మునిగిపోయింది కుమారి రత్న, ...రావు ప్రేమపాఠం మొదలుపెట్టేసరికి ...మండిపోయింది. అందులో చొరవతీసు...ని తన సీటుమీదకొచ్చి కూర్చునేసరికి ...నకి ఘోరమైన అవమానం జరిగినట్లు భావించింది. 'మిస్టర్. ఏమిటా మీదమీదకొచ్చి పడటం. నీకెన్నోసార్లు చెప్పాను, 'నిన్ను ప్రేమించలేనని, అయినా నావెంబడి తిరగడం ఏం బావుండలేదు. కాలేజీలో చదువుతున్నందుకు అంతమాత్రం సిగ్గుండాలి' అంది కోపంగా రత్న.

'అంతేనా రత్నా' అంటూ రంగారావు చొరవచేసి ఆమె భుజాలు పట్టుకున్నాడు.

'అంతే' అని అతనిచేతులు విసురుగా తీసేసి పక్కకి జరిగి కూర్చుంది.

ఆ సమాధానం, ఆ విసురు రంగారావుకి బాధ-కోపాన్ని కలుగజేసాయి. 'ఎంత అందగత్తె అయితేమాత్రం మగవాడు అంటే అంత చులకనా. ఎట్లాగయినా సరే దీనికి బుద్ధి చెప్పాలి' అనుకొన్నాడు.

రైలు బెజవాడస్టేషనుకు వచ్చింది. రత్నకుమారి, రంగారావులు రైలు దిగారు. రంగారావు మంగళగిరివెళ్లటం కోసరం గుంటూరు రైలు వేపు, రత్నకుమారి బైటకి వెళ్లిపోయారు.

* * *

'హల్లో రంగా కమాన్. తిరిగి ఎన్నాళ్లకు కలిసికొన్నాం మనం'అని ఆప్యాయంగా కౌగలించుకొని లోపలికి తీసుకెళ్లాడు ప్రియమిత్రుడ్ని జగ్గూ.

'ఏరోయి అప్పుడే పెద్దతరహావచ్చేసిందే' అన్నాడు రంగారావు ఛలోక్తిగా.

'ఇంకా అప్పుడే ఏమిట్రా నాయనా రాత్రికి పెళ్లికూడా కాబోతుంటే. యింకా చిన్నవాళ్లమేనా. ఆఁ అది సరేగాని సంగతులేమిటి.'

'మా దగ్గర ఏముంటాయి నాయినా సంగతులు. ఏమైనా మీరు చెప్పాల్సిందే. ఎట్లాగయినా భావియింజనీర్లు కదా' అన్నాడు రంగారావు నవ్వుతూ.

'భలేవాడివిరా పెద్దవాడవయినా నీధోరణి మారలేదు' అంటూ సిగరెట్టు అందిచ్చాడు మిత్రుడికి జగ్గూ.

'ఇల్లంతా మంచి హడావిడిగా వుందే. ఆఁ అన్నట్టు మరచాను మనముహూర్తం ఏది'

'వ్వా బెజవాడవెళ్లారు. మళ్లీ మధ్యాహ్నానికల్లా వచ్చేస్తారులే. ఆఁ నువ్వుపైకిపదస్నానం చేసి టిఫిను తీసుకొని రెస్టు తీసుకొందుగాని' అంటూ రంగారావుని తీసికెళ్లాడు జగ్గూ.

మధ్యాహ్నానికల్లా మామూలే, ప్రసాద్ వాళ్లంతా వచ్చారు. సాయంత్రం వరకూ మిత్రులందరికీ సరదాగా గడిచిపోయింది హాస్యపూరయిన మాటలతోనూ, చీట్లపేకతోనూ. సాయంత్రం నాలుగంటలకే మిత్రుల్ని స్నానంచేసి తయారవమని చెప్పి జగ్గూ కిందకు వెళ్లిపోయాడు. రంగారావు స్నానానికి లేచాడు.

రంగారావు బట్టలు మార్చుకొని తలకాయ దువ్వుకోవడంలో నిమగ్నమయ్యాడు. 'ఏరోయి, గ్లాస్కోపంచా, సిల్కులాల్చీ, ఆఁ అంతా పల్లెటూరి వ్యవహారంలావుందే. అన్నాడు నవ్వుతూ ప్రసాద్.

'పల్లెటూర్లో యిట్లా వుండక యింకెట్లా వుంటారు కాని తొందరగా తయారవండి కింద కళ్యాం మనవాడ్ని పెళ్లికొడుకుని చేస్తున్నారట' అన్నాడు రంగారావు.

'నువ్వెళ్ళి మాట్లాడుతూవుండు నాయనా. మేం కాస్సేపాగి వస్తాం' అన్నారు వాళ్లు.

కింద జగ్గూని పెళ్లికొడుకుని చేస్తున్నారు. 'రారా అలా సిగ్గుపడతావేం, అంతా మనవాళ్లేలే' అన్నాడు జగ్గూ రంగారావుని చూడగానే. రంగారావు గదిలోపలికి అడుగుపెట్టాడు. అక్కడ అతనుచూసిన దృశ్యానికి ఒక్క క్షణం నివ్వెరపోయాడు. ఆశ్చర్యం! రత్నకుమారి జగ్గూ గాడికి పారాయణ పూస్తోందేమిటి! అనుకొన్నాడు.

లోపలికి అడుగు పెడుతున్న రంగారావుని చూడగానే రత్నకుమారి అక్కడనుంచి వెళ్లిపోయింది.

జగ్గూ ఇదేం గమనించకుండా 'రావయ్యా బాబూ అంతేం' అలా అక్కడే నుంచుటావే మిత్రా! అని జగ్గూ పిలిచేసరికి రంగారావు యీలోకంలో కొచ్చాడు. అతని ప్రక్కకువెళ్లి పక్కనే వున్న కుర్చీలో కూర్చున్నాడు. రత్నకుమారి ఎవరో జగ్గూకేమవుతుందో తెలుసుకోవాలనిపించింది రంగారావుకి.

'అరేయ్ జగ్గూ యిందాక నీకు పారాయణ పెడుతోందే, ఆ అమ్మాయి ఎవరూ?' అన్నాడు రంగారావు.

'మా చెల్లెలు'

'మీ చెల్లెలా?'

'అవును. ఏ అట్లా ఆశ్చర్యపడతావు?'

'ఆఁ ఏంలేదు ఎక్కడో చూసినట్లుంటేను'

'ఓహో! అదా సంగతి. మా రత్న కూడా హైదరాబాదులోనే B. Sc. చదువుతున్నది. ఒకవేళ కాలేజీలో చూశావేమో. మా చెల్లెలు భలే తెలివైన పిల్లలే' అన్నాడు చెల్లెల్ని గురించి జగ్గూ.

దాంతో రంగారావుకి నెత్తిన పిడుగు పడ్డట్లయింది. 'తనకీ రత్నకీ మధ్యవున్న గొడవల్లో తానిక్కడ వుండటం శ్రేయస్కరంగాదు. చెల్లెల్ని ఏడిపించాడంటే వూరుకునే అన్న ఎవడు? అందులో యీమె ప్రియమిత్రుడి చెల్లెలు. తనపైనేమో మరి చెడ్డ అభిప్రాయముంది. వున్నవీ లేనివీ కల్పించి చెప్పినా చెప్పచ్చు. చెప్పచ్చు ఏమిటి చెప్పితీరుతుంది. కనుక యిక్కడ వుండి అపఖ్యాతి తెచ్చుకొనేకంటే జారుకోవడం వుత్తమం అనుకున్నాడు 'సరే యిప్పుడే వస్తా' అంటూ బైటకి వెళ్లిపోయాడు రంగారావు మిత్రుడు పిలుస్తున్నా వినిపించుకోకుండా.

రంగారావటు వెళ్లగానే ప్రవేశించింది రత్నకుమారి.

'ఎవరన్నయ్యా అతను'? అంది తెలీనట్లు.

'మా డియరెస్టు ఫ్రెండులే రంగారావని హైద్రాబాద్‌లోనే B.Sc చదువుతున్నాడు. నాకు అతనికి హైస్కూలు రోజుల దగ్గరనించీ మంచి స్నేహం. భలే తెలివయినవాడు, ఎంతో మంచివాడు,

సరికొత్త సరాగం

'ఆఁ, కనిపిస్తూనే వుంది' అంది వ్యంగ్యంగా రత్న అతని మాటలకి అడ్డువస్తూ.

'భలేదానివిలే నీకేం తెల్సు అతని సంగతి. ఆఁ అన్నట్లు మావాడు మంచి రచయిత కూడా' అన్నాడు జగ్గూ.

'ఆహాఁ. కాని నే నెక్కడా చదవలేదే ఆ రచయితగారి రచనలు' అంది రత్న.

'చదవలేదా. గ్రేట్ ఇన్‌సల్ట్. ఈ రోజుల్లో "రవీంద్ర" కథలు చదవనివాళ్లు ఉన్నారంటే యిహ వాళ్ళనిగురించి చెప్పలేం' అన్నాడు జగ్గూ.

'మరి యీయన పేరు రంగారావు కదూ' అంది నివ్వెరపోతూ రత్న.

'అవునూ. "రవీంద్ర" అతని పెన్ నేమ్' అన్నాడు.

ఆ మాటలు రత్నకుమారికి ఎలెక్ట్రిక్ షాక్‌లా తగిలాయి. తన అభిమానరచయితని, తన హృదయం చూరగొన్న వ్యక్తినా తాను నిన్నాళ్లు ఛీదరించుకొంది అని బాధపడసాగింది రత్న.

'ఏమిట్రా కొంప మునిగిపోయినట్లు పరిగెత్తుకొస్తున్నావ్' అన్నాడు ఆయాసపడుతూ వచ్చిన ప్రసాద్‌ని చూసి జగ్గూ.

'కొంప మునగటమేం భాయీ, నీతో మాటలాడుతూ వుంటాను. మమ్మల్ని కూడా స్నానంచేసి రమ్మన్న రంగా, మేము బట్టలు మార్చుకుంటున్నప్పుడు సీరియస్‌గా వచ్చి, నాకొక చిట్టి చేతిలో పెట్టి అది నీ పెళ్లిలో చదివించమని చెప్పి, తన పెట్టె తీసుకొని మేం ఎంత చెప్తున్నా వినకుండా వూరికెళ్లిపోయాడు' అన్నాడు ఆయాసపడుతూ ప్రసాద్.

'ఊరికా, నిజమేనా?' అన్నాడు ఆశ్చర్యంగా జగ్గూ.

'అవును. నిజమే. నమ్మకం లేకపోతే వైకొచ్చి చూడు' అన్నాడు ప్రసాద్.

ప్రక్కనేవుండి యీ మాటలు వింటున్న రత్న యేడవసాగింది. ఇది చూసి జగ్గూ అయోమయంలో పడిపోయాడు. 'ఇదమిట్టే మా స్నేహితుడు వైశేను వ్వేడుస్తావు? వాడేమో ఏం కొంప మునిగిందనో చెప్పకుండా వెళ్ళాడు. నాకేమీ అర్థం కావడం లేదు' అన్నాడు జగ్గూ.

అంతవరకూ రత్నని గమనించని ప్రసాద్ 'ఓహో మీరా. ఇక్కడున్నారేమిటి?' అన్నాడు.

'ఇది నీ కెట్లా తెలుసురా. మా చెల్లెలు' అన్నాడు జగ్గూ.

'మీ చెల్లెలా?'

'అవును.'

'మా క్లాస్ మేట్ లే.' అని 'ఇప్పుడే వస్తా నంటూ' నిష్క్రమించాడు ప్రసాద్.

'రత్నా, నువ్వెందు కేడుస్తున్నావు చెప్పు. అబ్బ చెప్పమంటే నీక్కాదూ. అలా కారణం చెప్పకుండా ఏడుస్తే మాకేం తెలుస్తుంది చెప్పు. తొందరగా చెప్పాలి మరి. మళ్ళీ పెళ్లివారొచ్చే వేళవుతున్నది' అన్నాడు చెల్లెల్ని లాలనగా జగ్గూ.

'చెబుతానుగాని, నాకొక సహాయం చేసి పెడ్తానని వాగ్దానమివ్వాలి' అంది రత్న ఏడుపు దిగమ్రింగాలని ప్రయత్నిస్తూ.

'అలాగే. నాకు చేతనయినంతవరకూ తప్పక చేస్తాను.'

'ఆయన వెళ్లిపోవడానికి కారణం నేనే అన్నయ్యా'

'నువ్వా'

'అవునునిజంగా నేనే' అంటూ రత్న తనకీ రంగారావుకిమధ్య జరిగిన తతంగమంతా పూసగ్రుచ్చినట్లుచెప్పి 'నేను మనసారా ప్రేమించినాయన యీయనే అని తెలుసుకోలేక యీయన్ని నానామాటలు అని అవమానపర్చాను. నాకు తెలుసు ఆయనకి నా మీద బాగా కోపమొచ్చివుంటుంది. ఆయన నన్ను క్షమించరన్నయ్యా క్షమించరు. అన్నయ్యా నిన్ను వేడుకుంటున్నాను. నా పొరపాటు తెలియపర్చి, ఆయనకి నేనుచేసిన అవమానానికి కాళ్ళమీదపడి క్షమాపణ చెప్పుకుంటానని చెప్పి, ఎట్లాగయినా ఆయతో నా వివాహం జరిగేటట్టు చూడు. లేదా నేను చచ్చిపోతాను' అంది ఏడుస్తూ రత్న.

'ఛీ, యిటువంటి సమయంలో అవేం మాటలమ్మా. జరిగిందేదో జరిగిపోయింది. పొరపాటు అనేది ఎవరికయినావస్తుంది. నేను తప్పక నీకోర్కె తీరుస్తాను. వాడు నా మాట కాదనడు. నాకా నమ్మక ముంది. అసలు వాడు చిన్నప్పటినుంచి ఎట్లాగయినా మీయిద్దరికీ వివాహం జరిపించి వాడితో స్నేహాన్ని బంధుత్వంగా మార్చుకోవాలని వున్నది. అది నేటికి నెరవేరింది.' అన్నాడు చెల్లెల్ని ఓదారుస్తూ జగ్గూ. దాంతో రత్నకుమారి దుఃఖం ఉపశమించింది.

'అరె యిప్పుడే ట్రయినుందే. వెళ్ళాడబ్బా వాడు' అన్నాడు గడియారం చూస్తూ జగ్గూ.

'ఏమో మరి' అంది రత్న.

'బహుశా వాడు స్టేషనులో వుండవుంటాడు. వుండు నేను పోయి వాడ్ని పిల్చుకవస్తాను' అన్నాడు జగ్గూ.

'ఇప్పుడా' అంది రత్న.

'అవును' అంటూ కాళ్ళకి పారాణితోనే బయటకెళ్ళాడు జగ్గూ.

ఇక జరగబోయేదంతా మీకు తెలిసినదే. ఒక శుభముహూర్తాన రంగారావుకీ రత్నకుమారికీ వైభవంగా వివాహం జరిగిపోయింది.

శోభనంనాటి రాత్రి.

బాల్కనీలోనించి లోపలకొచ్చాడు రంగారావు. అంతక్రితమే అక్కడకువచ్చిన రత్న అతనక్కడ లేకపోవడంతో కుర్చీలో కూర్చుంది. రంగారావు తన్నేమంటాడో అని రత్నకుమారికి భయంగా వుంది.

రంగారావు మెల్లగా కుర్చీవెనక చేరి ఆమె పూలజడలోని కమ్మటి వాసనల్ని పీలుస్తూ మైమరచి 'రత్నా' అన్నాడు లాలనగా. ఉలిక్కిపడి సిగ్గుతో లేచి నుంచుంది రత్న.

'అంత భయపడతావేం రత్నా. నేనేమయినా కొత్తవాణ్ణా.' అంటూ ఆమె భుజాలుపట్టుకు కుర్చీలో కూచోబెడుతూ తనుకూడా ఆమె ప్రక్కనే కూర్చున్నాడు రంగారావు. రత్న సిగ్గుతో తలవాయ వంచుకు కూర్చున్నది.

'రత్నా యింకా సిగ్గేనా. అందుకనే మునుపెద్దలు 'స్త్రీకి సిగ్గే సింగారమన్నారు.' వలెగాని రత్నా ఇప్పుడు నువ్వెంత అందంగా వున్నావో తెల్సా. అబ్బ నేను వర్ణించలేను. కాని ఒకటిమాత్రం నిజం. నీముందర అజంతాశిల్పాలు కూడా సిగ్గుపడాల్సిందే...' అని యింకా ఏమేమో అనబోతూవుండగా

'చాల్లెండి మీ వర్ణనలు' అంది చిరుకోపం నటిస్తూ రత్న.

'అంతేకదా బ్రతికిపోయాను. కొంపతీసి కొంప వగలగొట్టానంటావేమో అని భయపడి పోయాను' అన్నాడు తేలిక్కగా రంగారావు.

ఆ మాటతో రత్నకుమారికి గతం అంతా జ్ఞప్తికివచ్చి కళ్లంబడి నీళ్లు వచ్చాయి.

'ఛ, అదేమిటి రత్నా' అన్నాడు రంగారావు ఆమెగడ్డాన్ని పట్టుకొని.

అతను: క్షమించాలి. మా కోడి మీ పెరటిలోకి వెళ్ళి వంగ నారు అంతా తొక్కి నాశన చేసింది.

ప్రక్కయింటి యాజమాని: ఫగవాలేదు లెండి. మా కుక్క మీ కోడిని తినేసింది.

అతడు: అలాగా! యింతకు ముందే మీ కుక్క మా బండి క్రిందపడి చచ్చింది లెండి.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

నుడికట్టు- 7

దము స్తకమును పరిశీలించి దండి; పద్యంలోని భాగం స్తుంది.

ై.

సతుకము.

క తరగకపోతే కోపం తెలు స్తుంది !

కాస్వరకం తూలిక.

...రులోని ఒక తీర్థవిశేషం.

...లోని చివర అక్షరంతీ స్తే ...లు వాయువిశేషం మీ కం టికి నీళ్లు తెప్పిస్తుంది !

కోతిలోని వర్షం.

అలకాపురిలోని మొలక పెత కండి.


3. మునగనిది కుద్దుంది!

19. తిరగేసి రోజూ నములుతూ ఉం టారు.

23. 15 అడ్డాన్ని శికములో కలిపితే చకోరం కనుపిస్తుంది.

26. జరిగిపోయినదాన్ని తెలిపేవిద్య.

27. 22 నిలువు ప్రతివ్యక్తీ ఇది అయి తీరాలి, తల క్రిందులుగా నైనా సరే !



నిలువు

1. పాచి కళ్ళ స్తే దొర్లించి జూద మాడి చూడండి.
2. ముక్కు !
3. "పర" కానిది ?
4. పేదరికములో దెబ్బతీస్తుంది.
5. ఎమైనా గట్టిదే !
7. వినము.
8. తల క్రిందులైన వృక్షవిశేషం.
10. శిఖ.
11. మూతిక.
13. సంగీతంలో కూడా ఈనుడికట్టు లో ఈ మాట ఉన్నచోటే ఉన్న స్వరం.
14. దుబారా కానిది?
15. కత్తి.
17. నక్షత్రం.
18. నిలువుతే నియమంగా నిలపండి, తీపి నీకే తెలుస్తుంది !
19. పెనములోని మొలక.
20. జంతువులకు ఇది లేదంటారు.

* 22. స్త్రీ.

23. పలుకు.
24. కోరినదానిలో అడవి !
25. వలయములోని నృత్యవిశేషం.

వెంటనే రత్న విడుస్తూ అతని పాదాల వాదపడి 'నన్ను క్షమించండి. పొరపాటున మిమ్ములను అవమానం చేశాను' అంది.

రత్నా నీకేమీ చెప్పడం. నేనేదో తమాషాకంటె నువ్వెంత బాధపడావని తెలిస్తే అలామాట అనేవాణ్ని కాదు. రత్నా అయినా యిందులో నీ తప్పేముంది చెప్పు. మన పెళ్లింతా చాలా తమాషాగ ...రిగిపోయింది. నన్ను ప్రేమిస్తున్న ...మ్మయి వెంబడి నేను తిరుగుస్నానని నాకు ...కపోవడం, నీవు ప్రేమిస్తున్నవాడు ...రుగావున్నవాడే నని నీవు తెల్సుకో ...వడం అంతా చాలా గమ్మత్తుగావుంది ' అన్నాడు రంగారావు.

ఎమయినా మీరు క్షమించానంటే నాకు తృప్తిలేదు ' అంది రత్న.

సరే అలాగే అనుకో, ఊఁ ఇహనయినా మరి. నారాణివి కదూ ' అన్నాడు రావు చిన్న పిల్లల్ని బుజ్జగిస్తున్నట్లుగా బుగ్గలు పట్టుకొని.

'అబ్బ పొండి ' అంది సిగ్గుతో అతని ఒళ్లో వాలిపోతూ రత్న.

'బాగానేవుంది నీ మర్యాద. ఇంత రాత్రిలో ఎక్కడికిపొమ్మంటావు. అందులో పక్కన నిన్నొదిలి పెట్టి ' అన్నాడు రంగారావు నవ్వుతూ.

'అక్కడికి ' అంది రత్న నవ్వుతూ మంచం వేపు చూపించి. ★

గళ్ళ నుడికట్టు-5

ఆధారాల పోటీ ఫలితం

శ్రీ విశాఖర్ల రామమోహనరావు, హైదరాబాదు, పంపిన ఆధారాలు ఉత్తమమైనవిగా నిర్ణయించి మా ఆధారాల పోటీలో గెలుపొందినందుకు ఆయనను అభినందిస్తున్నాము. జూన్ 8 వ తేది సంచికలో ప్రచురించినట్లుగా శ్రీ రామమోహనరావుకు రు. 5 లు బహుమతి పంపుతున్నాము.

శ్రీ రామమోహనరావు పంపిన ఆధారాలు ఇవి:

12. అడ్డము—అర్ధకోసం పరుశోక్క నివరాలకి గూకురాయి (దీనికి మేము ఇచ్చిన ఆధారం—చెకుముకి రాయిలో అర్థ కివ్వవచ్చు). జవాబు-కిరాయి.

13. నిలువు—పనరాశులో పశేష మైతే పోయినది చిత్తగిస్తారా? (దీనికి మేము ఇచ్చిన ఆధారము—తమరు చిత్తగిస్తున్నారా?) జవాబు—వరాకు.

ఈ పోటీలో పాల్గొని మాయీ ప్రయత్నంతో సహకరించిన పలువురు పాఠకులకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాము.


—సంపాదకుడు

ఆధారాల పోటీ

ఈ నుడికట్టులో 6 అడ్డం మాటకు, 22 నిలువు మాటకు మేము ఇచ్చిన ఆధారాలకన్న మంచివని మీకు తోచినవి పంపండి. అన్నిటిలో ఉత్తమమైనవి పంపిన వ్యక్తికి రు. 5 లు బహుమతి ఇస్తాము. ఆధారాలు మాకు చేరవలసిన ఆఖరితేది జూన 25, 1960.

కవరుమీద 'నుడికట్టు ఆధారాల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి. తుది నిర్ణయం సంపాదకులదే. ఆ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

6-వ నుడికట్టుకు జవాబులు



చదరంగం

శైలేంద్రనాథ్ దత్తా చాతుర్యం



క్రిస్మసు కాలం మద్రాసులో జాతీయ చదరంగం ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగినవి. దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 60 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ పోటీలు స్విస్ పద్ధతిపై 11 రౌండ్లలో జరిగినవి.

జాతీయ ఛాంపియన్ మాన్యూల్ ఆరన్ విశేషమైన ప్రతిభ ప్రదర్శించి 10½ పాయింట్లు సంపాదించి ఛాంపియన్‌షిప్ గెలిచారు. హైదరాబాదు ఆటగాళ్ళు మురద్ అలీ, మహమ్మద్ హుసేన్ చెరి 8½ పాయింట్లు సాధించి వరుసగా రెండవ, మూడవస్థానాలు ఆక్రమించారు. ఆంధ్ర ఆటగాళ్ళలో అగ్రగణ్యులు అయిన వెంకటాల సుబ్రహ్మణ్యం నాలుగవస్థానం ఆక్రమించారు.

బెంగాల్ ప్రతినిధి శైలేంద్రనాథ్ దత్తా, ఆంధ్ర మాజీ ఛాంపియన్ డి. వి. రంగారావులఆట ఈ ఛాంపియన్‌షిప్ పోటీలు అన్నిటిలో ఉత్తమమైనదిగా నిర్ణయించి గెలుపొందిన దత్తాకు ప్రత్యేక బహుమతి ఇచ్చారు.

దత్తా (తెలుపు); రంగారావు (నలుపు).

క్రింది రక్షణ పద్ధతి

1. బ-రా 4; బ-రా 3
2. గు-రాశ 3; బ-మం 4
3. బ×బ (క); బ×బ
4. బ-మం 4; శ-రాగు 5
5. శ-రా 2; శ-మం 3
6. బ-మంశ 4; బ×బ(ఖ)
7. శ×బ; మం-రా 2 చె
8. శ-రా 3; మంగు-మం 2 (గ)
9 బ-రాఏ 3; శ-ఏ 4.
10. 0-0 (రాజువైపుకోట); 0-0-0 (మంత్రివైపుకోట) (ఘ)
11 ఏ-రా 1; గు-రాశ 3
12 గు-మంశ 3; గు-మంగు 3
13 శ-గు 3 (చ); మం-మం 2
14 మం ఏ-శ 1; రా ఏ-రా 1
15 బ-మం ఏ 4; రా-గు 1
16 బ-ఏ 5; గు-శ [illegible]
17 శ-ఏ 4; బ-[illegible]
18 బ-[illegible] 5 (ఛ); శ-శ 1
19 మం-గు 3; శ×గు
20 శ×బ (జ); శ-ఏ 7 చె (ఝ)
21 రా×శ; మం-శ 2 చె
22 రా-గు 1; ఏ-రా 1
23 బ×శ; రా-ఏ 1
24 శ-గు 5; గు-ఏ 4 (ట)
25 గు-ఏ 4; మం-మం 3
26 ఏ-శ 6; మం-మం 2
27 ఏ×గు చె; మం×ఏ
28 గు-గు 6 చె; ఓటమి అంగీకరించారు.

(క) క్రిందిరక్షణపద్ధతికి అలవాటు పడినట్లు గోచరిస్తుంది. కనుకనే బంటుతో బంటు చంపటానికి పూనుకొన్నారు. దానివల్ల నల్ల బలానికికూడా సమానమైన అవకాశం లభిస్తుంది.

(ఖ) బంటుతో బంటు చంపిన తరువాత శకటుతో గుర్రం తీసివేస్తే మంత్రి బంటుకు బలం ఉండదు.

(గ) మం-గుర్రంశకటు 3లో వేస్తే ఎదిరి పక్షంమీద దాడికి అనుకూలంగా ఉంటుంది. తెల్లబలంలో మంత్రి బంటు బలహీనత ఆధారం చేసుకొని ముందుకు సాగవచ్చు.

(ఘ) మామూలుగా తెల్లబలంరాజువైపు కోటకట్టితే నల్లబలం మంత్రివైపు కోటకట్టవలసి ఉంటుంది. రాజువైపు తెల్లబలం దాడి ప్రతిఘటించడానికి అయినా, తెలుపు రాజు మీద దాడి ప్రారంభించడానికిఅయినా అదే అనుకూలం. ప్రస్తుత సందర్భంలో మంత్రి వైపు కోట కట్టగానే తెల్ల బలం మంత్రి వైపునుంచి విరుచుకొని పడడానికి వెంటనే అవకాశం కల్పించినట్లు అయినది. కనుక ఇది పొరపాటు. ఇదే నల్ల బలం ఓటమికి కారణమైనది.

(చ) నలుపు రాజుమీద దాడికి, మంత్రి వైపు బంట్లు ముందుకు నడిపించడానికి కూడా శ-మం 3 సహాయకరంగా ఉండేది.

(ఛ) తెల్ల బలానికి విజయం చేకూర్చిన ఎత్తు ఇది. ఇక నలుపు ఓడినట్లే.

(జ) మంత్రి పోవడమేకాక ఆటకట్టే ప్రమాదం ఏర్పడినది.

(ఝ) రక్షణకు ఉపకరించే బలాన్ని చంపుకొనడమే.

(ట) నిరర్థకం.

—వి. విశ్వనాథశాస్త్రి


వి. విశ్వనాథ[illegible]

చదురంగం ఆటలో ప్రాముఖ్య[illegible] దించిన యువకులలో ఒకరు. తెనాలి తాలూకా [illegible] జన్మించారు. [illegible] బి. ఏ. పూర్తిచేసిన తరువాత [illegible] విశ్వ విద్యాలయంలో [illegible]శాస్త్రం [illegible]సించారు. చిన్నతనంలో [illegible] ప్రకారం ఆడేవారు. [illegible] హైదరాబాదు [illegible] బాపిరాజు సహాయంతో [illegible] దించుకొన్నారు. 1958 [illegible] శాల (హైదరాబాదు) [illegible] 1959-60 లో హైదరాబాదు [illegible] ఛాంపియన్‌షిప్ గెలిచారు. [illegible]ందటి ఢిల్లీలో జరిగిన జాతీయ చదరంగ[illegible]యన్‌షిప్ పోటీలలో [illegible] హైదరాబాదు ప్రతినిధులలో ఎన్నికైనారు.

ఇటీవల జరిగిన [illegible] లో పాల్గొన్నవారిలో శ్రీ విశ్వనాథ[illegible]

శైలేంద్రనాథ్ దత్తా, [illegible] ఆటను శ్రీ శాస్త్రి వ్యాఖ్య[illegible]కలో ప్రచురిస్తున్నాము. [illegible] కొందరు ప్రముఖుల ఆటలను [illegible] పాఠకులకు అందజేయగలము.

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna [illegible] The Andhra Patrika Press 6 & 7. Thambu Chetty Street, Madras-1. Editor [illegible]



రోజంతా తాజాగా ఉండుటకు

పాండ్స్

డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

వాడండి!

రోజూ స్నానానంతరము
తేలికైన పరిమళముగల
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్
ఒళ్లంతా జల్లుకోండి. అది
చెమటను పీలుస్తుంది మరియు
మిమ్మల్ని రోజంతా హాయిగా,
తాజాగా ఉండేలా ఉంచుతుంది!

ప్రపంచమంతటా సౌందర్యవతులు
దీనినే ఎన్నుకొంటారు

(చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఏ. లో సంస్థాపితము)

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.